# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 296 | గురువారం 23 -10 -2025 | పేజీలు : 12 | వెల-3


## గవర్నర్‌కు స్వాగతం



నగర పర్యటనకు వచ్చిన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. బుధవారం రాత్రి 9.15 గంటలకు విజయవాడ నుంచి విశాఖ చేరుకున్న గవర్నర్‌కు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, డీసీపీ మేరీ ప్రశాంతి, తదితరులు స్వాగతం పలికారు.

## శబరి గిరుల్లో చారిత్రక ఘట్టం..

- శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- ఈ పుణ్యక్షేత్రానికి వెళ్లిన తొలి మహిళా దేశాది నేతగా రికార్డు
- సాంప్రదాయబద్ధంగా ఇరుముడి ధరించి 18 పవిత్ర మెట్లు ఎక్కిన వైనం
- వీవీ గిరి తర్వాత శబరిమల వెళ్లిన రెండో భారత రాష్ట్రపతిగా గుర్తింపు
- భక్తిని చాటుకున్నారంటూ రాష్ట్రపతి పర్యటనపై బీజేపీ ఎంపీ బండి సంజయ్ ప్రశంస

2లో



త్వరలోనే రాజయ్యపేటకు జగన్ వస్తారు: బొత్స సత్యనారాయణ



2లో



# ముసురు పట్టి.. ముంచెత్తి..!

- వర్షపు నీటితో వాగును తలపిస్తున్న ఒంగోలులోని కర్నూల్ రోడ్డు
- జిల్లాపై వాయుగుండం ప్రభావం
- 42 గంటల్లో 53.0 మి.మీ వర్షపాతం
- తూర్పు, దక్షిణ ప్రాంతాలలో భారీ వర్షం
- పొంగిన వాగులు, వంకలు, దెబ్బతిన్న రోడ్లు
- ఒంగోలులో శివారు కాలనీలు జలమయం
- పశ్చిమాన పంటలకు ప్రతికూలం
- ఉరకెత్తుతున్న పత్తి, మిర్చి మొక్కలు
- అధికారులతో మాట్లాడిన మంత్రి డాక్టర్ స్వామి
- సింగరాయకొండలోా పర్యటించిన కలెక్టర్
- నేడు, రేపు కూడా వర్షాలు కురిసే అవకాశం

# రాజధానికి ఇక హైస్పీడ్

- అమరావతి మీదుగా హైస్పీడ్ ఎలివేటెడ్ రైల్ కారిడార్
- హైదరాబాద్-చెన్నై హైస్పీడ్‌కు ప్రతిపాదనలు సిద్ధం
- గంటకు 350 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోనున్న రైళ్లు
- సీఆర్‌డీఏ పరిధిలో మొత్తం 147.45 కిలోమీటర్ల మేర అలైన్‌మెంట్
- 442.35 ఎకరాల భూములు అవసరమని ప్రతిపాదన



రాజధాని అమరావతి మీదుగా గంటకు 350 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోయే హైస్పీడ్ ఎలివేటెడ్ రైల్ కారిడార్ వెళ్లనుంది. దక్షిణ మధ్య రైల్వే తాజాగా ప్రతిపాదించిన హైదరాబాద్–చెన్నై హైస్పీడ్ ఎలివేటెడ్ కారిడార్ అమరావతి మీదుగా సాగుతుంది. ఈ కారిడార్‌కు సంబంధించి రైట్స్ సంస్థ తాజాగా దక్షిణ మధ్య రైల్వేకు ప్రతిపాదనలు అందజేసింది. హైదరాబాద్–చెన్నై కారిడార్‌తో పాటు హైదరాబాద్–బెంగళూరు హైస్పీడ్ రైల్ కారిడార్‌కు కూడా ప్రతిపాదించింది. ఇందులో హైదరాబాద్–చెన్నై హైస్పీడ్ ఎలివేటెడ్ రైల్ కారిడార్ మాత్రం అమరావతి మీదుగా వెళ్తుంది. ఈ ప్రాజెక్టుకు రూ.3.04 లక్షల కోట్ల అంచనా వ్యయం అవుతుందని రైట్స్ సంస్థ నిర్దేశించింది. మన రాష్ట్రంలో అమరావతి, గుంటూరు, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, తిరుపతిలో రెండుచోట్ల చొప్పున మొత్తం 9 స్టేషన్లు ప్రతిపాదించారు. రాష్ట్రంలో ఏడు జిల్లాల మీదుగా ఈ రైలు వెళ్తుంది. రాజధాని అమరావతి పరిధిలో పల్నాడు, గుంటూరు జిల్లాల మీదుగా ఎలివేటెడ్ కారిడార్ వెళ్తుంది. రాష్ట్రంలో ఈ ప్రాజెక్టు 504 కిలోమీటర్ల పరిధి ఉండగా, అమరావతిలో మొత్తం 147.45 కిలోమీటర్ల పరిధిలో హైస్పీడ్ ఎలివేటెడ్ రైల్ కారిడార్ సాగుతుంది. పల్నాడు జిల్లా మీదుగా 81 కిలోమీటర్లు, గుంటూరు జిల్లా మీదుగా 66.45 కిలోమీటర్లు సాగుతుంది. ఈ ప్రాజెక్టుకు మొత్తం 1,873.7 హెక్టార్ల భూములను రైట్స్ సంస్థ ప్రతిపాదించగా, రాజధానిలో 442.35 ఎకరాలు సేకరించాల్సి ఉంటుంది.


## జూబ్లీహిల్స్ బైపోల్ నామినేషన్ల స్క్రూటినీలో హైడ్రామా..



హైదరాబాద్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ బైపోల్ నామినేషన్ల ఘట్టమే రసకందాయంగా మారింది. మొత్తం 211 మంది అభ్యర్థులు ఈ ఉపఎన్నికకు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే, ప్రధాన అభ్యర్థులైన బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత.. కాంగ్రెస్ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ నామినేషన్‌పై అభ్యంతరాలు లేవనెత్తడంతో వాతావరణం మరింత వేడెక్కింది. రిటర్నింగ్ అధికారి రెండు పార్టీల అభ్యర్థుల నామినేషన్లను ధృవీకరించడంతో ఈ వివాదం కొలిక్కివచ్చింది.



## తప్పులతడక



- ఓఆర్‌ఆర్ ప్రతిపాదిత మ్యాప్
- ఓఆర్‌ఆర్ 3ఏ ప్రతిపాదనల్లో తప్పులు
- రెండు జిల్లాలకు వెనక్కి పంపిన ఎన్‌హెచ్ అధికారులు
- అలైన్‌మెంట్‌కు అనుగుణంగా సరిచేయాలని సూచన
- తప్పులు సరిచేసే పనిలో రెవెన్యూ యంత్రాంగాలు
- పీపీపీ అప్రైజల్ కమిటీకి వెళ్లిన ఆర్థిక ప్రతిపాదనలు

అమరావతి అవుటర్ రింగ్‌రోడ్డు వెళ్లే పరిధిలోని ఐదు జిల్లాల్లో ఒక్క పల్నాడు జిల్లా నుంచే పూర్తిస్థాయిలో 3ఏ ప్రతిపాదనలు అందాయి. ఈ ప్రతిపాదనల్లో భాగంగా సేకరించాల్సిన భూములకు సంబంధించిన పూర్తి వివరాలను రెవెన్యూ శాఖ పొందుపరచాలి. భూమి ఉన్న ప్రాంతం, సరిహద్దులు, వైశాల్యం, భూ యజమానులు, కౌలుదారులు, వారి పేర్లు, భూమి ప్రస్తుత వినియోగం.. వంటి వివరాలతో పాటు ప్రాజెక్టుకు అవసరమైన అనేక వివరాలు ఉంటాయి. ఇది ఒకరకంగా చట్టపరంగా భూ సేకరణ ప్రారంభించే ప్రక్రియ. ఈ వివరాల్లో ఎక్కడ తప్పులు చోటుచేసుకున్నా భూసేకరణ విషయంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుంది. రెవెన్యూ శాఖ నుంచి వచ్చే 3ఏ ప్రతిపాదనలను ఆమోదించాక సెక్షన్ 3డీ ప్రకారం పబ్లిక్ నోటీసు జారీచేసి అభ్యంతరాలు, సలహాలు, సూచనలను స్వీకరిస్తారు.

ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణంపై రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు



2లో

## అమరావతికి భారీ విరాళం

- అమరావతి అభివృద్ధికి దుబాయ్ సంస్థ శోభా రియాల్టీ భారీ విరాళం
- ప్రపంచ స్థాయి లైబ్రరీ నిర్మాణం కోసం రూ.100 కోట్లు కేటాయింపు
- సీఎం చంద్రబాబు దుబాయ్ పర్యటనలో కీలక ప్రకటన
- రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని శోభా గ్రూప్‌కు ముఖ్యమంత్రి ఆహ్వానం
- అమరావతిని అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దుతామని చంద్రబాబు వెల్లడి




2లో

## స్పోర్ట్స్ హబ్ దిశగా ఏపీ

- బ్రిస్బేన్‌లో పాపులస్ సంస్థ ప్రతినిధులతో మంత్రి నారా లోకేశ్ భేటీ
- ఏపీని స్పోర్ట్స్ హబ్‌గా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్న లోకేశ్
- ప్రపంచ ప్రఖ్యాత స్టేడియాల నిర్మాణంలో పాపులస్ సంస్థకు ప్రత్యేక గుర్తింపు
- అత్యాధునిక క్రీడా సౌకర్యాల కల్పనకు సహకరించాలని విజ్ఞప్తి
- పర్యావరణహిత, కమ్యూనిటీ క్రీడా సముదాయాల డిజైన్లు అందించాలని కోరిక
- పర్యాటకం, స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేలా ప్రణాళికలు

2లో



# ముసురుపట్టి.. ముంచెత్తి..!

జిల్లాపై వాయుగుండం ప్రభావం తీవ్రంగానే ఉంది. ప్రత్యేకించి తూర్పు, దక్షిణ ప్రాంతంలో ముసురుపట్టి వర్షం పడుతోంది. దీంతో కొన్నిచోట్ల వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. పలు గ్రామాల్లో రోడ్లు దెబ్బతిన్నాయి. ఒంగోలు నగరంలో భారీ వర్షం కురవడంతో శివారు కాలనీలు జలమయమయ్యాయి. రోడ్లు తటాకాలను తలపించాయి. మరోవైపు పశ్చిమ ప్రాంతంలో పంటలకు ప్రతికూల పరిస్థితి నెలకొంది. ఇప్పటికే పత్తి, మిర్చి దెబ్బతింటున్నాయని, ఇంకా వర్షం ఎక్కువైతే ఇతర పంటలకు కూడా నష్టం వాటిల్లుతుందని రైతులు వాపోతున్నారు. వాతావరణ శాఖ హెచ్చరికలతో అధికారులు అప్రమత్తమయ్యారు. తీరప్రాంతంలో పర్యటించి మత్స్యకారుల బోట్లు, వలలను ఒడ్డుకు చేర్చుకోవాలని సూచించారు. జిల్లాలో ఈశాన్య రుతుపవనాల కారణంగా పది రోజులుగా జల్లులు పడుతున్నాయి. ఈక్రమంలో ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో సోమవారం రాత్రి నుంచి ఒక మోస్తరు వర్షం ప్రారంభమై మంగళవారం రాత్రి, తిరిగి బుధవారం పగటి పూట కూడా విస్తారంగా జల్లులు పడ్డాయి. తెరపి లేకుండా ప్రతి గంటకు ఏదో ఒకస్థాయిలో జల్లులు పడుతూనే ఉండటం ప్రజానీకానికి తీవ్ర ఇబ్బంది కలిగించింది. అలా సోమవారం రాత్రి నుంచి బుధవారం సాయంత్రం నాలుగు గంటల వరకు 42 గంటల వ్యవధిలో జిల్లాలో 53.0 మి.మీ సగటు వర్షపాతం నమోదైంది. అందులో మంగళ వారం ఉదయం 8.30 నుంచి బుధవారం ఉదయం 8.30 వరకు 24 గంటల్లోనే 26.9 మి.మీ కురిసింది. బుధవారం పగటి పూట ఉదయం 8 నుంచి సాయంత్రం నాలుగు గంటల మధ్య దాదాపు 17.7 మి.మీ పడింది.

**పొంగిన వాగులు** అల్పపీడన ప్రభావంతో 42గంటల్లో 53.0 మి.మీ వర్షం పడ టంతో అన్ని ప్రాంతాల్లోనూ నీటి ప్రవాహాలు పెరిగాయి. ఈ వ్యవ ధిలో గరిష'ంగా కొత్తపట్నం మండలంలో 124.0, ఒంగోలు అర్బ న్‌లో 107.8, ఒంగోలు రూరల్‌లో 107.3, సింగరాయకొండలో 106.0, సీఎస్‌పురంలో 95.3, వెలిగండ్లలో 92.0, పామూరులో 86.4 మి.మీ వర్షపాతం నమోదైంది. పశ్చిమప్రాంతంలోని కొన్ని మండలాలు మినహా అత్యధిక ప్రాంతాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. ప్రత్యేకించి జిల్లా తూర్పు, దక్షిణ ప్రాంతాల్లోని ఒంగోలు, కొండపి, సంతనూతలపాడు, కనిగిరి నియోజకవర్గాల్లో విస్తారంగా పడ్డాయి. దీంతో వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి. నాగులుప్పలపాడు మండలం కొత్తకోట వాగు, ఒంగోలు-మంగమూరు మధ్య నల్లవాగు, పామూరు మండలంలోని దుప్పలి వాగులు పొంగి ఆ మార్గాల్లో రాకపోకలు నిలిచాయి. పలు ఇతరచోట్ల ఇలాంటి పరిస్థితి నెలకొంది. ఒంగోలులో తెరపి లేకుండా వర్షం కురుస్తుండటంతో ప్రజలు అవస్థ పడ్డారు. నగరంలోని ప్ర?ధాన వీధుల్లో చెరువులను తలపించేలా నీరు పారగా శివారు కాలనీలు జలమయమయ్యాయి. పలు గ్రామాల్లోనూ లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరడం, ముసురు వానతో రోడ్లు ఛిద్రమై గ్రామీణ ప్రజలు అవస్థలు పడ్డారు.

**రైతుల్లో ఆందోళన** ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలోని పశ్చిమప్రాంతంలో విస్తారంగా పంటలు సాగు చేశారు. ప్రధానంగా పత్తి, మిర్చి, వరి, కంది, మొక్కజొన్న, సజ్జ వంటి పంటలు వేయగా వాటిలో వరి మినహా అన్నీ పంట దశకు వచ్చాయి. వాటికి తాజా వర్షం ప్రతికూలంగా మారింది. సుమారు 33వేల ఎకరాలకుపైగా విస్తీర?ంలో మిర్చి జిల్లాలో సాగు కాగా అందులో దాదాపు 90 శాతం పశ్చిమప్రాంతంలోనే వేశారు. ప్రస్తుత వర్షాలకు చాలాచోట్ల పొలాల్లో నీరు చేరి మొక్కలు ఉరకెత్తిపోయే పరిస్థితి కనిపిస్తోంది. పత్తి పంట సుమారు 45వేల ఎకరాల్లో సాగు చేయగా అది కూడా అత్యధికంగా ఆ ప్రాంతంలోనే ఉంది. ప్రస్తుతం పత్తి పంట కాయ, తీతల దశలో ఉండగా వర్షాలతో కాయలు కుళ్లిపోయే అవకాశం ఉంది. పత్తి తడిచి పనికిరాకుండా పోయి రైతులు నష్టపోయే ప్రమాదం ఏర్పడింది. సజ్జ పంట కోత దశకు రాగా వర్షాలతో తేమ అధికమై కంకులు బూజుపట్టి చేతికి అందకుండా పోతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. కంది కూడా ఏపుగా పెరిగే సమయం కాగా తాజా వర్షాలతో మరింతగా మొక్కలు పెరిగి కాపు రాకుండా పోతుందని చెప్తున్నారు. ప్రస్తుత వాతావరణంతో అన్నిరకాల పంటల్లోనూ తెగుళ్లు, కలుపు అధికం కానున్నాయి. పశ్చిమప్రాంతంలో వ్యవసాయశాఖ అధికారులు పొలాల్లో తిరిగి పంటలను పరిశీలించి రైతులకు జాగ్రత్త చర్యలపై సూచనలు ఇస్తున్నారు.

**జిల్లా యంత్రాంగం అప్రమత్తం** ఇప్పటికే జిల్లాలో విస్తారంగా వర్షాలు పడుతుండటమే కాక బంగాళాఖాతంలో అల్పపీడనం వాయుగుండంగా మారి తీవ్రప్రభావం చూపుతుందన్న సంకేతాలతో జిల్లా యంత్రాంగం మరింత అప్రమత్తమయ్యారు. జిల్లా మంత్రి డాక్టర్ స్వామి తూర్పునాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలోనే ఉండి కలెక్టర్, వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ ఇతర శాఖల అధికారులతో పరిస్థితిని సమీక్షిస్తూ తగు సూచనలు చేశారు. గత రాత్రి అందరూ అధికారులను అప్రమత్తం చేసిన కలెక్టర్ రాజాబాబు బుధవారం సింగరాయకొండ మండలంలో పర్యటించారు. ఒంగోలులో మేయర్ గంగాడ సుజాత, నగర కమిషనర్ వెంకటేశ్వరరావు, అర్బన్ తహసీల్దార్ మధుసూదన్‌లు శివారు కాలనీల్లో పర్యటించి ఉపశమన చర్యలు చేపట్టారు. హైదరాబాద్‌లో ఉన్న ఎమ్మెల్యే జనార్దన్ జూమ్ మీటింగ్ నిర్వహించి కార్పొరేషన్ అధికారులు, కార్పొరేటర్లు, స్థానిక నాయకులతో మాట్లాడి అప్రమత్తం చేశారు.

**శిబిరాల ఏర్పాటుపై ద ృష్టి** వర్షం అధికమైతే లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేలా శిబిరాలు ఏర్పాటుపై కూడా అధికారులు ద ృష్టి సారించారు. అధికారుల సూచనలతో తీరప్రాంత గ్రామాలకు చెందిన మత్స్యకారులు వేటకు వెళ్లకుండా ముందు జాగ్రత్తగా వలలు, పడవలను ఒడ్డుకు చేర్చుకున్నారు. జేసీ గోపాలక ృష? ఒంగోలు రూరల్ మండలం ముదిగొండి వాగు ఉధ ృతిని పరిశీలించారు. జిల్లాలో వాయుగుండం ప్రభావంతో గురు, శుక్రవారాల్లో కూడా వర్షాలు కురిసే అవకాశం కనిపిస్తోంది. ఇదిలాఉండగా బుధవారం పగటిపూట వర్షం ఎక్కువగా పడటంతో ఒంగోలు నగరంతోపాటు తీరప్రాంతం అలాగే ఒంగోలు పరిసర ప్రాంతాల్లో పాఠశాలలకు మధ్యాహ్నం నుంచి సెలవు ప్రకటించారు.

# జూబ్లీహిల్స్ బైపోల్ నామినేషన్ల స్క్రూటినీలో హైడ్రామా..

టీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఖాళీ అయిన ఈ సీట్ కోసం ఎన్నిక నవంబర్ 11న జరగనుంది. ఐటీ, ఫైనాన్షియల్ హబ్‌గా పేరుగాంచిన ఈ నియోజకవర్గం, 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ హ్యాట్రిక్ విజయం సాధించారు. మాజీ క్రికెట్ కెప్టెన్ మహమ్మద్ అజ్హరుద్దీన్‌ను (కాంగ్రెస్) 16,337 ఓట్ల తేడాతో ఓడించారు. జూన్ 8న గోపీనాథ్ గుండెపోటుతో మరణించడంతో ఈ సీట్ ఖాళీ అయింది. బీఆర్ఎస్, సానుభూతి ఫ్యాక్టర్‌ను అనుకూలంగా మార్చుకోవాలని గోపీనాథ్ భార్య మాగంటి సునీతను బరిలోకి దిగారు. యువనేత వి.నవీన్ యాదవ్‌ను కాంగ్రెస్ తమ అభ్యర్థిగా ప్రకటించింది. బీజేపీ నుంచి, ఆ పార్టీ మాజీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి తిరిగి బరిలో ఉన్నారు. ఈ బైపోల్‌కు అక్టోబర్ 15 నుంచి 21 వరకు నామినేషన్ల దాఖలుకు అవకాశం ఇచ్చారు. ఈ క్రమంలో షేక్ పేట్ ఎంఆర్ఓ కార్యాలయంలో జరిగిన నామినేషన్ పరిశీలనలో హైడ్రామా నెలకొంది. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత తన తరఫు న్యాయవాది ద్వారా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ నామినేషన్ (ఫామ్ 2%దీ%)పై అభ్యంతరాలు లేవనెత్తారు. ఫామ్ 26 (అఫిడవిట్)లో మొదటి మూడు పేజీల కాలమ్‌లలో (వివరాలు నింపడం, ఆస్తి-ఆదాయ వివరాలు) తప్పులు ఉన్నాయని, నిర్దేశిత కాలమ్‌లు ఖాళీగా ఉన్నాయని వాదించారు. ఇదే కారణంతో పలు స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించారనీ ఆమె రిటర్నింగ్ అధికారి ద ృష్టికి తెచ్చారు. రిటర్నింగ్ అధికారి పి.సాయిరాం ఈ అభ్యంతరాలను పరిశీలించారు. మొదట్లో నవీన్ యాదవ్‌ను కార్యాలయంలోనే ఆపి, విచారణ చేశారు. నామినేషన్ అంగీకరించకుండా 'మళ్లీ పిలుస్తాం' అని పక్కన పెట్టారు. అయితే, వివరాలను తనిఖీ చేసిన తర్వాత, నవీన్ యాదవ్ మూడు సెట్ల నామినేషన్లు, అఫిడవిట్లు సరైనవని ధ ృవీకరించారు. అలాగే, సునీత నాలుగు సెట్ల నామినేషన్లు కూడా ఆమోదయోగ్యమని ప్రకటించారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తీవ్రంగా స్పందించారు. 'నా మూడు సెట్ల నామినేషన్లు ఆమోదించారు. బీఆర్ఎస్ అభ్యర్థి పనికిమాలిన అబ్జెక్షన్లు చేశారు. అఫిడవిట్లు సరైనవని ఆర్‌వో తెలిపారు. మేము ఎవరి అఫిడవిట్‌పై అభ్యంతరాలు లేవనెత్తలేదు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తోంది. మేము ఎవరి పర్సనల్ విషయాలపై కామెంట్స్ చేయలేదు, చేయను. నా ద ృష్టి నియోజకవర్గ అభివ ృద్ధి మీదే. యువత, మహిళల అభివ ృద్ధికి పనిచేస్తాను' అంటూ నవీన్ స్పష్టం చేశారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నామినేషన్ విత్‌డ్రా కోసం అక్టోబర్ 24 వరకు అవకాశం ఉంది. నవంబర్ 11న పోలింగ్, 14న కౌంటింగ్ జరగనుంది. ఈ ఉపఎన్నిక కోసం 400 పోలింగ్ బూత్‌లకు అదనపు సిబ్బందిని కేటాయించారు.

# తప్పులతడక

ఆ తర్వాత సెక్షన్ 3జీ ప్రకారం నష్టపరిహారం నిర?యించే వంటి దశలు ఉంటాయి. అంతిమంగా భూ సేకరణకు సంబంధించిన గజిట్ నోటిఫికేషన్‌ను వెలువరిస్తారు. ఈ దశలన్నింటికీ కీలకమైన 3ఏ ప్రతిపాదనల్లో తప్పులత డకలు ఉండకూడదు. ఎన్టీఆర్, క ృషా?జిల్లాల నుంచి వచ్చిన 3ఏ భూ ప్రతిపాదనల్లో తప్పులు ఉన్న విషయాన్ని గుర్తించిన ఎన్‌హెచ్ అమరావతి డివిజన్ అధికారులు వాటిని వెనక్కి పంపారు.

**తప్పులు ఎలా తెలిశాయంటే..** తప్పులను ఎన్‌హెచ్ అధికారులు ఎలా గుర్తించారంటే.. అలైన్‌మెంట్‌ను నిర్దేశించిన క్రమంలోనే డేటాను ఆన్‌లైన్ ఆధారంగా తెలుసుకున్నారు. నిర్దిష్టమైన సర్వే నెంబర్లుగా అలైన్‌మెంట్‌ను పెగ్‌మార్కింగ్ చేశారు. దీనిని బట్టి చూస్తే ఎన్‌హెచ్ డేటాకు, రెవెన్యూ యంత్రాంగాలు పంపిన 3ఏ ప్రతిపాదనలకు సంబంధించి తేడాలు వచ్చాయి. అలైన్‌మెంట్ ప్రాతిపదికన తమ దగ్గర ఉన్న డేటాతో సరిపోలకపోవటంతోనే వాటిని సరిచేయాల్సిందిగా ఎన్‌హెచ్, రెవెన్యూ యంత్రాంగాలకు వెనక్కి పంపారు. ఇలాంటి 3ఏ ప్రతిపాదనలను తక్షణం ఆమోదిస్తే కోర్టు కేసులను ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. దీంతో ప్రస్తుతం రెండు జిల్లాల యంత్రాంగాలు ఈ తప్పులను గుర్తించే పనిలో పడ్డాయి.

**ఆర్థిక ప్రతిపాదనలు పీపీపీఏసీకి..** అమరావతి అవుటర్ రింగ్‌రోడ్డుకు సంబంధించి రూ.24 వేల కోట్ల అంచనాతో కూడిన ఆర్థిక ప్రతిపాదనలు ఎన్‌హెచ్ జాతీయ ఉన్నతాధికారుల నుంచి కేంద్ర ఉపరితల రవాణా మంత్రిత్వశాఖ (మోర్తు)కు చేరాయి. మోర్తు ఆమోదం కూడా లభించింది. ప్రస్తుతం ఆ ప్రతిపాదనలు ప్రైవేట్ అండ్ పబ్లిక్ పార్టనర్‌షిప్ అప్రైజల్ కమిటీ (పీపీపీఏసీ)కి వెళ్లాయి. అక్కడి నుంచి ఆమోదం వచ్చాక కేంద్ర క్యాబినెట్‌కు వెళ్తాయి. అక్కడ కూడా ఆమోదముద్ర వేశాక అధికారిక గజిట్ నోటిఫికేషన్ వెలువడుతుంది. ఈ ప్రక్రియ పూర్తి కావటానికి ఐదారు నెలలకు పైగా పట్టే అవకాశం ఉంది.

**40 శాతం నిధులు ఇవ్వనున్న కేంద్రం** అమరావతి అవుటర్ రింగ్‌రోడ్డును హైబ్రిడ్ యాన్యుటీ విధానంలో తలపెడుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం 40 శాతం నిధులు ఇస్తుంది. ప్రాజెక్టు పూర్తిచేయాల్సిన మూడేళ్లలో కాంట్రాక్టు సంస్థకు ఆ నిధులు అందిస్తుంది. రూ.24 వేల కోట్ల అంచనా వ్యయంలో రూ.5 వేల కోట్లు భూ సేకరణకు అవసరం. భూ సేకరణ వ్యయంలో రూ.1,000 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం భరించాలి. మిగిలిన రూ.4 వేల కోట్లను కేంద్ర ప్రభుత్వమే ఇస్తుంది. మిగిలిన రూ.19 వేల కోట్లలో 40 శాతం నిధులను కేంద్ర ప్రభుత్వం మూడేళ్లలో దశలవారీగా కాంట్రాక్టు సంస్థకు చెల్లిస్తుంది. మిగిలిన 60 శాతం నిధులను ఆ తర్వాత 15 ఏళ్లలో చెల్లిస్తుంది. టోల్‌గేట్ల నిర్వహణ వంటివి కాంట్రాక్టు సంస్థతో సంబంధం లేకుండా ఎన్‌హెచ్ అధికారులే స్వయంగా చేపడతారు.

## ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణంపై రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

### భవన నిర్మాణ పనుల పురోగతిపై ముఖ్యమంత్రి సమీక్ష

### రెండేళ్లలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

### నిర్మాణ పనులు వేగవంతం చేయడం కోసం సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని సూచన



ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రి కొత్త భవనాన్ని రెండేళ్లలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భవన నిర్మాణ పనుల పురోగతిపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. నూతన ఆసుపత్రి అవసరాలకు తగినట్లు ఆధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లుగా గదుల నిర్మాణం, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. స్థానికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. నిర్మాణ పనులు వేగవంతం చేయడానికి వైద్యారోగ్య శాఖ, పోలీసు, జీహెచ్ఎంసీ, ఆర్ అండ్ బీ, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని, క్షేత్రస్థాయిలో పదిరోజులకు ఒకసారి పర్యటించాలని సూచించారు.

## ట్రంప్ ప్రతిపాదనలు.. పుతిన్ అంగీకరిస్తారో లేదోనన్న జెలెన్‌స్కీ

ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రతిపాదనలు సమంజసమైనవని, రాజీకి ఇది ఒక మంచి ప్రయత్నమని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, దీనికి రష్యా అధ్యక్షుడు పుతిన్ అంగీకరిస్తారా లేదా అనే సందేహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని తాను ట్రంప్‌కు తెలియజేసినట్లు తెలిపారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం ముగింపునకు ట్రంప్ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో యుద్ధాన్ని ఆపేందుకు ఆయన ఇటీవల కొన్ని ప్రతిపాదనలు చేశారు. సైనికులు ఎక్కడ ఉన్నారో అక్కడే యుద్ధాన్ని నిలిపివేసి చర్చలు జరపాలని ట్రంప్ సూచించారు. దీనిపై జెలెన్‌స్కీ స్పందిస్తూ ట్రంప్ ప్రతిపాదనలను సమర్థించారు. ఇటీవల ట్రంప్, పుతిన్ ఫోన్‌లో మాట్లాడుకున్నారని సమాచారం. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌లోని కీలకమైన దొన్నెట్స్క్ ప్రాంతాన్ని తమకు అప్పగించాలని పుతిన్ పట్టుబట్టినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. అదే సమయంలో తమ సేనల ఆధీనంలో ఉన్న జపోరిజియా, ఖేర్సాన్‌లను ఉక్రెయిన్‌కు అప్పగించేందుకు పుతిన్ అంగీకరించారని తెలుస్తోంది. ప్రతిగా, ఉక్రెయిన్ దొన్నేట్స్క్ ప్రాంతాన్ని సంపూర?ంగా తమకు అప్పగించాలని ఆయన కోరినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఇరు దేశాల నేతలకు ట్రంప్ పలు ప్రతిపాదనలు చేశారు.



## అమరావతికి భారీ విరాళం.. ప్రపంచస్థాయి గ్రంథాలయానికి శోభా గ్రూప్ రూ.100 కోట్లు

ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి భారీ ఊతం లభించింది. దుబాయ్‌కు చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ దిగ్గజం శోభా రియాల్టీ గ్రూప్, అమరావతిలో ప్రపంచ స్థాయి గ్రంథాలయం (లైబ్రరీ) నిర్మాణానికి రూ.100 కోట్ల భారీ విరాళాన్ని ప్రకటించింది. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో సీఎం చంద్రబాబు చేపట్టిన దుబాయ్ పర్యటనలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. దుబాయ్‌లో శోభా రియాల్టీ గ్రూప్ ఛైర్మన్ రవి మేనన్‌తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రవి మేనన్ మాట్లాడుతూ.. అమరావతిలో గ్లోబల్ ప్రమాణాలతో ఒక స్టేట్ లైబ్రరీని ఏర్పాటు చేసేందుకు తమ సంస్థ తరఫున ఈ విరాళాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. శోభా గ్రూప్ తీసుకున్న ఈ నిర?యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. అమరావతిని ప్రపంచంలోని ఉత్తమ నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దాలన్న తన ఆశయానికి ఈ విరాళం ఎంతగానో దోహదపడుతుందని ఆయన అన్నారు. ఈ సందరరేగా ఏపీలో పెట్టుబడులకు గల అపార అవకాశాలను చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో జరుగుతున్న నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించేందుకు ఏపీకి రావాలని రవి మేనన్‌ను ఆయన ఆహ్వానించారు. అమరావతిని ప్రపంచ స్థాయి మౌలిక వసతులతో అభివ ృద్ధి చేస్తున్నామని, గ్రీన్ ఎనర్జీ హబ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. అమరావతిలోని క్వాంటమ్ వ్యాలీ, విశాఖపట్నంలోని గూగుల్ డేటా సెంటర్ వంటి ప్రాజెక్టులు ఇప్పటికే పురోగతిలో ఉన్నాయని ముఖ్యమంత్రి వివరించారు. అమరావతి, విశాఖపట్నం, తిరుపతి వంటి నగరాల్లో రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులకు అదుతేమైన అవకాశాలు ఉన్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. ఇండస్ట్రియల్ కారిడార్లు, పోర్టు ఆధారిత అభివ ృద్ధి జోన్లలో టౌన్‌షిప్‌లు, లగ్జరీ హోటళ్లు, ఐటీ పార్కులు, మాల్స్, కన్వెన్షన్ సెంటర్లు, ప్రీమియం హౌసింగ్ ప్రాజెక్టులు చేపట్టవచ్చని సూచించారు. శోభా గ్రూప్ తమ ఆదాయంలో 50 శాతం సామాజిక సేవా కార్యక్రమాలకు కేటాయించడాన్ని చంద్రబాబు ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం పీ4 నమూనాతో "జీరో పావర్టీ మిషన్" అమలు చేస్తున్నట్లు తెలిపారు. తమ సంస్థ దుబాయ్, ఒమన్, బహ్రెయిన్, ఖతార్, బ్రూనై దేశాలతో పాటు భారతదేశంలోని 14 రాష్ట్రాల్లోని 27 నగరాల్లో ప్రాజెక్టులు నిర్వహిస్తోందని రవి మేనన్ ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు హాజరుకావాలని శోభా రియాల్టీ యాజమాన్యాన్ని చంద్రబాబు ప్రత్యేకంగా ఆహ్వానించారు.

# స్పోర్ట్స్ హబ్ దిశగా ఏపీ..

ఆంధ్రప్రదేశ్‌ను క్రీడా హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్‌లో ప్రపంచ ప్రఖ్యాత ఆర్కిటెక్చర్ సంస్థ 'పాపులస్' ప్రతినిధులతో సమావేశమయ్యారు. ప్రపంచంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన క్రీడా మైదానాలకు రూపకల్పన చేసిన ఈ సంస్థ సహకారంతో ఏపీలో అంతర్జాతీయ స్థాయి క్రీడా మౌలిక సదుపాయాలను అభివ ృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. పాపులస్ సంస్థ సీనియర్ ప్రిన్సిపల్ ఆర్కిటెక్ట్ షాన్ గల్లఘర్, ఆసియా పసిఫిక్ బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ ఎలిజిబెత్ డిసిల్వాలతో మంత్రి లోకేశ్ చర్చలు జరిపారు. 40 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న పాపులస్ సంస్థ.. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ (సర్దార్ పటేల్) స్టేడియం, లండన్ ఒలింపిక్ స్టేడియం, న్యూయార్క్‌లోని యాంకీ స్టేడియం వంటి 3,500కు పైగా ప్రాజెక్టులను డిజైన్ చేసింది. ప్రస్తుతం భారత్‌లో ఎల్ అండ్ టీ సంస్థతో కలిసి పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై పనిచేస్తోంది. ఈ సందరరేగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా ఏపీలో క్రీడారంగాన్ని బలోపేతం చేసేందుకు సహకరించాలని కోరారు. "రాష్ట్రంలో అత్యాధునిక స్పోర్ట్స్ స్టేడియంలు, శిక్షణా కేంద్రాల నిర్మాణానికి మీ డిజైన్ సహకారం అందించండి. పర్యావరణ హితమైన, ఇంధన సామర్థ్యం గల క్రీడా, వినోద వేదికల నిర్మాణంలో ప్రభుత్వంతో కలిసి పనిచేయాలి" అని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించేందుకు కమ్యూనిటీ క్రీడా సముదాయాలు, పర్యాటకాన్ని, స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేలా ఇంటిగ్రేటెడ్ ఈవెంట్ స్పేస్‌ల రూపకల్పనలో కూడా భాగస్వాములు కావాలని ఆయన ఆహ్వానించారు.

# శబరి గిరుల్లో చారిత్రక ఘట్టం..

శబరిమల అయ్యప్ప స్వామి ఆలయం ఒక చారిత్రక ఘట్టానికి వేదికైంది. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం స్వామివారిని దర్శించుకున్నారు. తద్వారా, ఈ ప్రఖ్యాత పుణ్యక్షేత్రాన్ని సందర్శించిన తొలి మహిళా దేశాధినేతగా ఆమె చరిత్ర స ృష్టించారు. గతంలో 1970లలో మాజీ రాష్ట్రపతి వీవీ గిరి శబరిమలను సందర్శించగా, ఆ తర్వాత అయ్యప్పను దర్శించుకున్న రెండో భారత రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము నిలిచారు. కేరళలో నాలుగు రోజుల పర్యటనలో భాగంగా ఆమె శబరిమలకు చేరుకున్నారు. బుధవారం ఉదయం 11 గంటలకు పంబా బేస్ క్యాంపు వద్దకు వచ్చిన ఆమె, మొదట పంపా నదిలో పాదాలను శుభ్రం చేసుకుని, సమీపంలోని గణపతి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం నల్ల చీర ధరించి సంప్రదాయబద్ధంగా 'కెట్టునిర' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆమె 'ఇరుముడికెట్టు'ను సిద్ధం చేశారు. రాష్ట్రపతితో పాటు ఆమె అల్లుడు గణేష్ చంద్ర హెూంబ్రామ్, ఇతర సిబ్బంది కూడా ఇరుముడిని సిద్ధం చేసుకున్నారు. పంబ నుంచి ప్రత్యేక వాహనంలో సన్నిధానానికి చేరుకున్న రాష్ట్రపతికి ఆలయ తంత్రి కందరారు మహేష్ మోహనారు 'పూర?కుంభ' స్వాగతం పలికారు. రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి వీఎన్ వాసవన్ కూడా ఆమెకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అనంతరం ద్రౌపది ముర్ము పవిత్రమైన ఇరుముడిని తలపై పెట్టుకుని, 18 మెట్లను ఎక్కి అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. ఆమె ఇరుముడిని ప్రధాన అర్చకులు తీసుకుని పూజలు నిర్వహించారు. ఆ తర్వాత మాలికాపురం ఆలయాన్ని కూడా ఆమె సందర్శించారు. రాష్ట్రపతి పర్యటనపై బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమార్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. "ఆమె వయసు 67. ఆమె ఏ నిబంధనలను ఉల్లంఘించలేదు, ఏ విశ్వాసాన్ని గాయపరచలేదు %--% కేవలం గౌరవించారు. ఇరుముడితో అయ్యప్పను దర్శించుకున్న తొలి రాష్ట్రపతిగా నిలిచారు" అని ఆయన పేర్కొన్నారు. "భక్తి అనేది నిశ్శబ్దంగానే నిలబడుతుందని ఈ పర్యటన గుర్తుచేసింది. కోట్లాది అయ్యప్ప భక్తులను ఏకం చేసే విశ్వాసానికి ఈ క్షణం అద్దం పడుతోంది" అని ఆయన తన పోస్టులో రాశారు. మహిళల ప్రవేశంపై 2018లో సుప్రీంకోర్టు చారిత్రక తీర్పు వెలువరించిన నేపథ్యంలో ఒక మహిళా దేశాధినేత ఆలయాన్ని సందర్శించడం ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా, రాష్ట్రపతి పర్యటన సందరరేగా సాధారణ భక్తుల ప్రవేశాన్ని తాత్కాలికంగా నిలిపివేసినట్లు ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు అధికారులు తెలిపారు.

## త్వరలోనే రాజయ్యపేటకు జగన్ వస్తారు: బొత్స సత్యనారాయణ

**బల్క్ డ్రగ్ పార్క్ వద్దంటూ రాజయ్యపేట మత్స్యకారుల ఆందోళన**

**తాము అధికారంలోకి వచ్చిన వెంటనే బల్క్ డ్రగ్ పార్క్ రద్దు చేస్తామని బొత్స హామీ**

**హెూంమంత్రి అనిత రాజకీయాల నుంచి తప్పుకోవాలని వ్యాఖ్య**

బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు ప్రతిపాదనతో అట్టుడుకుతున్న అనకాపల్లి జిల్లా రాజయ్యపేటలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ పార్కును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక మత్స్యకారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తుండగా, వారికి సంఘీభావం తెలిపేందుకు వైసీపీ నేతలు గ్రామంలో పర్యటించారు. ఈ సందరరేగా తమ గోడును విన్నవించిన మత్స్యకార మహిళలు.. ఎమ్మెల్సీ, శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఎదుట తమ ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారుల సమస్యలను విన్న బొత్స సత్యనారాయణ వారికి భరోసా ఇచ్చారు. త్వరలోనే మాజీ ముఖ్యమంత్రి జగన్ రాజయ్యపేటకు వస్తారని, పార్టీ మొత్తం మత్స్యకారులకు అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. "బల్క్ డ్రగ్ పార్క్‌ను వ్యతిరేకిస్తున్న ప్రజలు సంఘ విద్రోహ శక్తులా? ఈ నిర్బంధం ఎందుకు?" అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే బల్క్ డ్రగ్ పార్క్‌ను రద్దు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. హెూంమంత్రి అనితకు పాలన చేతకాకపోతే రాజకీయాల నుంచి తప్పుకోవాలని తీవ్రస్థాయిలో విమర్శించారు. గ్రామస్తుల అభిప్రాయాలను జగన్ ద ృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు. మాజీ మంత్రులు కురసాల కన్నబాబు, గుడివాడ అమర్నాథ్ కూడా ప్రభుత్వంపై, హెూంమంత్రి అనితపై విమర్శలు గుప్పించారు. ఎన్నికల ముందు బల్క్ డ్రగ్ పార్క్ వల్ల క్యాన్సర్లు వస్తాయని చెప్పి, అధికారంలోకి వచ్చాక మాట మార్చారని కన్నబాబు ఆరోపించారు. అనితను గెలిపించినందుకు ప్రజలు పశ్చాత్తాపపడుతున్నారని అన్నారు. తమపై ఎన్ని కేసులు పెట్టినా, 2029లో అధికారంలోకి రాగానే వాటన్నింటినీ ఎత్తివేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మాజీ మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ.. వైసీపీ మొదటి నుంచి బల్క్ డ్రగ్ పార్క్‌కు వ్యతిరేకమని గుర్తుచేశారు. "గ్రామంలోకి రావాలంటే పోలీసులు ఆధార్ కార్డులు అడుగుతున్నారు. మరికొన్ని రోజులు పోతే పాస్‌పోర్టులు కూడా అడుగుతారేమో. వందల ఏళ్లుగా ఇక్కడే బతుకుతున్న ప్రజలు ఈ దేశ పౌరులు కారా?" అని ఆయన ప్రశ్నించారు.

# నిజమైన భక్తికి నిదర్శనం: పోలి స్వర్గం వైకుంఠ ప్రయాణం

పూర్వం క ృష్ణాపురంలోని ఒక గ్రామంలో ఒక ఉమ్మడి కుటుంబం ఉండేది. ఆ ఇంట్లో అత్తగారు, ఆమె నలుగురు కోడళ్ళు కలిసి జీవించేవారు. పెద్ద కోడళ్ళు ముగ్గురూ అత్తగారికి నచ్చినట్లుగా మెప్పు పొందడానికి, ఆడంబరంగా పండుగలు, వ్రతాలు ఆచరించేవారు. కానీ, ఆఖరి కోడలు పేరు పోలి. ఆమె నిష్కపటమైన మనస్సు, భగవంతుని పట్ల అపారమైన భక్తి, శ్రద్ధ గలది. అత్తగారికి, ఆమె ముగ్గురు పెద్ద కోడళ్ళకు పోలి అంటే ఇష్టం ఉండేది కాదు. ఆమె భక్తిని వారు అహంకారంతో చూసేవారు. కార్తీక మాసం రాగానే, ఈ మాసం యొక్క గొప్పతనం గురించి అందరికీ తెలిసిందే. అత్తగారు తన ముగ్గురు పెద్ద కోడళ్ళను వెంటబెట్టుకుని, ఉదయాన్నే నదీ స్నానానికి, దీపారాధనకు వెళ్లేది. పోలిని మాత్రం ఇంట్లో ఉంచి, "నీవు ఇంటి పనులన్నీ పూర్తి చేసి, మధ్యాహ్నం భోజనం సిద్ధం చేయి. నీకు దీపాలు పెట్టే పని లేదు" అని ఆదేశించేది. దీంతో, పోలి మనసు బాధపడినా, ఆమె కార్తీక వ్రతాన్ని ఆచరించాలన్న కోరికను వదులుకోలేదు. ఇంటి పనులన్నీ త్వరగా పూర్తి చేసి, ఎవరికీ తెలియకుండా ఒక చిన్న ప్రమిదను (మట్టి దీపం) తీసుకుని, అందులో పత్తి దారంతో చేసిన ఒత్తులకు బదులుగా, జిల్లేడు దూదిని వత్తిగా చేసి, తక్కువ నూనెతో దీపం వెలిగించేది. ఆ దీపాన్ని ఎవరి కంటా పడకుండా మూత పెట్టి, చాటుగా నది ఒడ్డుకు వెళ్ళి, ఆ దీపాన్ని నదిలో వదిలి, భక్తితో శివకేశవులను ప్రార్థించేది. ఇలా ఆమె నెల రోజులు నిశ్చలమైన భక్తితో తన దీపారాధనను కొనసాగించింది. పోలి యొక్క రహస్య దీపారాధన విషయం ఏదో ఒక రోజు అత్తగారికి తెలిసింది. ఆమెకు కోపం వచ్చి, పోలి యొక్క దీపాన్ని ఆర్పాలని నిర?యించుకుంది. ఒక రోజు, పోలి దీపం పెట్టడానికి వెళు ్తండగా, అత్తగారు ఆ దీపాన్ని గట్టిగా ఊది ఆర్పడానికి ప్రయత్నించింది. కానీ, అది మరింత వెలుగుతూనే ఉంది. మరో రోజు, అత్తగారు ఆ దీపాన్ని బురదలో పడేసింది. కానీ, ఆ బురద స్థానంలో తెల్లని తామర పువ్వు మొలిచి, దీపం దానిపై తేలుతూ వెలిగిందట. మరోసారి, దీపాన్ని ఆర్పడానికి నీళ్లు పోయబోతే, ఆ నీరు పాలను కలిపిన నెయ్యిలా మారి, దీపం మరింత తేజస్సుతో వెలిగిందట. ఇలా ఎన్ని అడ్డంకులు ఎదురైనా, పోలి భక్తిలో ఏ లోపమూ లేదు. ఆమె శుద్ధమైన మనస్సుతో దీపం వెలిగించినందుకు, ఆ దీపం దైవశక్తితో రక్షించబడింది.



**వైకుంఠ ప్రయాణం:** కార్తీక మాసం చివరి రోజున, కార్తీక అమావాస్య మరుసటి రోజు వచ్చే పోలి పాడ్యమి నాడు, పోలి యొక్క నిజమైన భక్తికి మెచ్చిన దైవం ఆమెను అనుగ్రహించడానికి వచ్చారు. ఆకాశం నుంచి ఒక దివ్య విమానం భూమిపైకి దిగింది. దేవదూతలు వచ్చి, పోలిని ఆమె బొందితో సహా (శరీరంతో సహా) స్వర్గానికి (వైకుంఠానికి) తీసుకువెళ్లారు. అదే సమయంలో, అహంకారంతో కేవలం ఆడంబరంగా వ్రతాలు, దీపాలు పెట్టిన అత్తగారు మరియు తోడికోడళ్ళు, పోలి స్వర్గానికి వెళ్లడం చూసి ఆశ్చర్యపోయారు. వారు కూడా ఆ విమానాన్ని పట్టుకుని స్వర్గానికి వెళ్లాలని ప్రయత్నించగా, దేవతలు వారిని నిరాకరించారు. "మీరు చేసిన దీపారాధనలో అహంకారం ఉంది, నిష్కపటమైన భక్తి లేదు. ఇది మీ మామూలు స్వర్గానికి వెళ్లే మార్గం కాదు," అని చెప్పి, వారిని కుక్కలు లాగుతున్న మామూలు వాహనం మీద వేసి, వారి మామూలు లోకాలకు పంపారట. ఈ కథ యొక్క అంతరార్థం: భగవంతుని ఆరాధించడానికి ధనం, ఆడంబరం ముఖ్యం కాదుబీ శుద్ధమైన మనస్సుతో, నిజమైన శ్రద్ధతో చేసే భక్తే ముఖ్యం అని తెలుపుతుంది. అహంకారంతో కూడిన పూజలు ఎందుకూ కొరగావని, కేవలం భక్తి ఉంటేనే జన్మరాహిత్యం లభిస్తుందని ఈ కథ సందేశాన్నిస్తుంది.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 'కోటి సంతకాల' ఉద్యమం ఉధృతం





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేయాలనే రాష్ట్ర కూటమి ప్రభుత్వ నిర?యాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'రచ్చబండ %--% కోటి సంతకాల సేకరణ' కార్యక్రమం పాణ్యం నియోజకవర్గంలో ఊపందుకుంది. కల్లూరు అర్బన్, 31వ వార్డులో నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామ్ భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని, ఇంటింటికీ వెళ్లి ప్రజల నుంచి సంతకాలు సేకరించారు.ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్‌పరం చేయడం సరికాదు: కాటసాని ఈ సందరరేగా కాటసాని రామ్ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'విజనరీ' పేరుతో ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్‌పరం చేస్తున్నారని ఆరోపించారు. పేదలకు మెరుగైన వైద్యం, వైద్య విద్య అందించాలనే లక్ష్యంతో వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రూ. 8 వేల కోట్లతో 17 కొత్త ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. "వైసీపీ హయాంలో కోవిడ్ తర్వాత ఏడు కళాశాలలు పూర్తవగా, ఐదు అందుబాటులోకి వచ్చాయి. అయితే, కూటమి ప్రభుత్వం వచ్చాక మెడికల్ కళాశాలలను 'పీపీపీ' (%ూూూ%) పేరుతో ప్రైవేటీకరణ చేస్తోంది. ఇది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల పేదలకు వైద్య విద్యను దూరం చేయడమే. తన బంధువులు, పార్టీ వాళ్లకు లక్షల కోట్ల ఆదాయం వచ్చేలా కళాశాలలను కట్టబెట్టడానికి చంద్రబాబు కుట్ర చేస్తున్నారని" ఆయన మండిపడ్డారు. ఈ ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాలు సేకరించి, వైఎస్‌ఆర్‌సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో గవర్నర్‌కు అందజేస్తామని కాటసాని తెలిపారు. ఈ ప్రజా ఉద్యమంలో రాజకీయాలకు అతీతంగా ప్రజలు, మేధావులు, విద్యార్థులు పాల్గొని, ప్రభుత్వం మెడలు వంచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్పొరేటర్లు, అనుబంధ విభాగాల సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కపటి గ్రామం రహదారికి సిసి రోడ్డు వేయాలి
## సిపిఎం డిమాండ్



**ఆదోని రూరల్ పల్లె వెలుగు అక్టోబర్ 22** ఆదోని మండలం కపటి గ్రామంలో ప్రధాన రహదారి గుంతల పడి మోకాల్లోతు నీళ్లు నిలిచిపోయాయని, ప్రభుత్వం వెంటనే ఇక్కడ సిసి రోడ్డు నిర్మాణం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే లింగన్న మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎం ఉచ్చిరప్ప డిమాండ్ చేశారు. బుధవారం గ్రామంలో గుంతలు పడ్డ రోడ్డును గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. ఈ రహదారిలో తారాపురం మరియు పెద్దకడబూరు గ్రామాలకు రాకపోకలు జరుగుతున్నాయని చాలామంది వాహనదారులు గుంతల్లో పడి గాయాలపాలు అయినటువంటి పరిస్థితి ఉందని కావున వెంటనే కూటమి ప్రభుత్వం ప్రధాన రహదారికి సిసి రోడ్డు వేయాలని వారి డిమాండ్ చేశారు.

## రాపూరు పోలీస్ వారి ముఖ్య హెచ్చరిక



**రాపూరు అక్టోబర్ 22పల్లె వెలుగు జిల్లా బ్యూరో** నెల్లూరు జిల్లా రాపూరు మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం పరిధిలో ఉన్న వాటర్ ఫాల్స్ ప్రదేశానికి వెళ్లేందుకు ఎవరికి ఎటువంటి అనుమతులు లేవు వర్షం కారణంగా వాటర్ ఫాల్స్ లో నీరు ఎక్కువ గా ప్రవహించడం వలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉండడం వలన రాపూరు మండల పోలీస్ శాఖ అధికారులు వాటర్ ఫాల్స్ ప్రదేశం దగ్గరికి వెళ్లేందుకు అవకాశం లేకుండా తగు ఏర్పాట్లు చేయడం జరిగింది ఈ విషయం రాపూరు మండల ప్రజలు ప్రతి ఒక్కరు గమనించి అదేవిధంగా రాపూరు మండలంలోని చెరువులు వాగులు మొదలగు ప్రమాదకరమైన ప్రదేశాలకు ప్రజలు దూరంగా ఉండాలని పోలీసు వారు విజ్ఞప్తి చేసినారు

## రాయలసీమ జిల్లాలలో మొక్కజొన్న పంటకు కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి
### -ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బొజ్జా దశరథరామిరెడ్డి.



**పల్లెవెలుగు నంద్యాల జిల్లా బ్యూరో** రాయలసీమ జిల్లాల్లో మొక్కజొన్న పంటకు కనీస మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజారపు అచ్చనాయుడు కి రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు, తీవ్ర ఇబ్బందులపై అచ్చనాయుడు కి మెయిల్ ద్వారా బొజ్జా లేఖను పంపారు. ఈ సందరరేగా నంద్యాల సమితి కార్యాలయంలో బొజ్జా ప్రకటనను విడుదల చేస్తూ ఈ ఖరీఫ్ సీజన్‌లో రాయలసీమ ప్రాంతంలోని అనేక మండలాల్లో రైతులు విస్తారంగా మొక్కజొన్నను సాగు చేశారు.అయితే, ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పంట దిగుబడి సగానికి తగ్గిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయిన విషయాన్ని లేఖలో పేర్కొన్నారు.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్నకు క్వింటాలుకు రూ. 2400 కనీస మద్దతు ధర ప్రకటించినప్పటికీ, మార్కెట్‌లో రైతులకు కేవలం రూ. 1500 నుండి రూ. 1800 కంటే ఎక్కువ ధర లభించడం లేదని బొజ్జా దశరథరామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి పంట పండించిన రైతులు ఈ పరిస్థితుల్లో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, ఇది వారి ఆర్థిక స్థితిని మరింత దెబ్బతీస్తుందని ఆయన లేఖలో పేర్కొన్నారు.రైతాంగం చేసిన క ృషికి న్యాయం జరుగాలంటే ప్రభుత్వం తక్షణమే ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ప్రతి మండల స్థాయిలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, కనీస మద్దతు ధరకు మొక్కజొన్నలను సేకరించే చర్యలను ప్రభుత్వం వెంటనే చేపట్టాలి అని డిమాండ్ చేశారు.

## స్వచ్ఛత హి సేవ'లో భాగంగా ఎఫ్‌సీఐ సిబ్బంది శ్రమదానం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ తలపెట్టిన 'స్వఛతే హి సేవ' కార్యక్రమంలో భాగంగా, భారత ఆహార సంస్థ (%ఖీజ×%) అధికారులు, ఉద్యోగులు కర్నూలులోని సీతారాం నగర్ పార్క్‌లో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. "ఏక్ దిన్ ఏక్ ఘంటా ఏక్ సాథ్ శ్రమదాన్" (ఒక రోజు ఒక గంట ఒకేసారి శ్రమదానం) అనే నినాదంతో ఈ ప్రత్యేక పరిశుభ్రతా డ్రైవ్ నిర్వహించారు. ఎఫ్‌సీఐ సిబ్బంది పార్క్ మొత్తం తిరిగి, చెత్తను సేకరించారు. సేకరించిన వ్యర్థాలను తడి చెత్త, పొడి చెత్తగా వేరుచేసి పార్క్‌ను పూర్తిగా శుభ్రపరిచారు. సామాజిక బాధ్యతలో భాగంగా ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందరరేగా సిబ్బంది పిలుపునిచ్చారు. ఈ శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎఫ్‌సీఐ ఉద్యోగులు, పారిశుద్ధ్య ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.

## నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం




**పల్లెవెలుగు జిల్లా బ్యూరో** మధ్యాహ్నానికి నైరుతి, పశ్చిమమధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశంఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి,దక్షిణకోస్తా తీరాల వైపు కదులుతూ తదుపరి 24 గంటల్లో మరింత బలపడే అవకాశం దీని ప్రభావంతో నేడు ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో కొన్నిచోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలుమిగతా జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలుదక్షిణకోస్తా తీరం వెంబడి గంటకు 35-55 కిమీ వేగంతో ఈదురుగాలులు చెట్ల క్రింద, భారీ హోర్డింగ్స్ వద్ద ఉండరాదు లోతట్టు ప్రాంతప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి పొంగిపొర్లే వాగులు,రోడ్లు దాటే ప్రయత్నం చేయరాదు ది ప్రఖర్ జైన్, ఎండీ, ఏపి విపత్తుల నిర్వహణ సంస్థ.

## నిన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించిన సహాయాన్ని...



**నెల్లూరు జిల్లా. అక్టోబర్ 22(పల్లెవెలుగు జిల్లా బ్యూరో** నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం లోని దారకానిపాడు ఘటనలో మ ృతుడు లక్ష్మీనాయుడు భార్య సుజాతకు... ఈరోజు ఉదయం నెల్లూరు కలెక్టరేట్ లో అందజేస్తున్న కలెక్టర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే నాగేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## పోలీసుల ఆధీనంలో వర్క్, ఫ్రమ్ హోమ్ మోసగాళ్లు

**దొర్నిపాడు అక్టోబర్ 22 పల్లె వెలుగు న్యూస్** వర్క్ ఫ్రం హోం పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేసి వారి వద్ద నుండి కోట్ల రూపాయలను దండుకున్న హెల్త్ అండ్ హెల్త్ ఫైనాన్షియల్ సొల్యూషన్ మోసగాళ్లు రాజరెడ్డి ఆయన మామ బాచి రెడ్డివీరారెడ్డి మహేశ్వర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డిలు పోలీసులు అధీనంలో ఉన్నట్లు సమాచారం, గత రెండు రోజులుగా ఆళ్లగడ్డ పోలీస్ స్టేషన్లో వీరారెడ్డి మహేష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డిలు ఉండగా రాజారెడ్డిని మంగళవారం అనంతపురం పోలీసులు పులివెందుల కదిరి మధ్యలో అదుపులోనికి తీసుకొని విచారణ చేస్తున్నట్లుసమాచారం ,ఆర్లగడ్డ డిఎస్పి ప్రమోద్ మోసపోయిన బాధితులకు న్యాయం చేసేందుకు క ృషి చేస్తున్నాడు, డి.ఎస్.పి బాధితులకు న్యాయం చేస్తాడనే ధీమాతో ఉన్నారు, దొర్నిపాడు మండలంలో సుమారు రెండు వేలకు పైగానే బాధితులు వీరారెడ్డి చేతిలో మోసపోయినట్లు సమాచారం బాధితులు మాట్లాడుతూ వీరారెడ్డి ఆయనకు సంబంధించిన కుటుంబీకుల ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని, ప్రజా ప్రతినిధులను కోరుచున్నారు, న్యాయం జరగకపోతే చావే శరణ్యం అంటున్నారు,

## నెల్లూరు జిల్లా రూరల్ ములుముడి గ్రామం దగ్గర కాలుజు పై బ్రిడ్జి ని వెంటనే నిర్మించాలి



**నెల్లూరు అక్టోబర్ 22 పల్లెవెలుగు జిల్లా బ్యూరో** నెల్లూరు రూరల్ మండలం ముల్లుమూడి గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు ములుమూడి చెరువు కల్జు పారుతూ ద్విచక్ర వాహనదారులకు ప్రయాణికులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు సర్వేపల్లి నెల్లూరు రూరల్ మండలలను కలుపుతూ ప్రధాన రహదారి కావడంతో గ్రామాల నుంచి ఉపాధికై నెల్లూరు కెళ్లే కార్మికులు ఎక్కువగా ద్విచక్ర వాహనదారులు ఆటో సోదరులు ఆ నీటిలో తోపుడికి పడి ప్రమాదాలకు గురవుతున్నారు అధికారుల ద ృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినప్పటికీ ఈ కాలుజు పై బ్రిడ్జి నిర్మాణం వెంటనే నిర్మించాలని నిరసన కార్యక్రమాలు ధర్నాలు అనేక మార్లు సిపిఎం ఆధ్వర్యంలో జరిపడం జరిగినది కానీ అధికారుల్లో ఎటువంటి స్పందన లేదు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఈ యొక్క ములుముడి కల్జు పై బ్రిడ్జిని వెంటనే ఏర్పాటు చేయాలని నెల్లూరు రూరల్ మండలం సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది



## జిల్లా యువజనోత్సవాల్లో యువతకు స్ఫూర్తినిచ్చిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, జిల్లా యువజన సంక్షేమ శాఖ (సెట్కూర్), కర్నూలు జిల్లా వారి ఆధ్వర్యంలో స్థానిక రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా యువజనోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి హాజరై ప్రసంగించారు. యువత లక్ష్యాలను ఏర్పరచుకుని, కష్టపడితేనే విజయం సాధించగలరని ఈ సందరరేగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. చదువుతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకతను ఆమె వివరించారు. ఈ యువజనోత్సవాలు యువతలోని ప్రతిభను వెలికి తీయడానికి మంచి వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్, డిఈఓ సామ్యూల్ పాల్, రవీంద్రా మహిళా ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ మోహన్, ప్రిన్సిపాల్ మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# నష్టపోయిన మొక్కజొన్న రైతులకు పరిహారం ఇవ్వాలి..





## రైతుల కష్టనష్టాలు పట్టించుకోని పాలకులు. మండలాల్లో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి.. క్వింటా రూ. 2.400 ప్రకారం పంటను ప్రభుత్వమే కొనాలి.

**మహానంది, పల్లె వెలుగు** వర్షాల వల్ల నష్టపోయిన మొక్కజొన్న రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి. రామచంద్రుడు పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం బసాపురం గ్రామంలో రైతుల తెలుగు గంగా కట్టమీద ఆరబోసిన మొక్కజొన్న పంటను, పొలాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ...120 ఎకరాల్లో మొక్కజొన్న పంట వేసి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఒక్కొక్క ఎకరాకు రూ.30,000 వేలు పెట్టుబడి పెట్టి సాగు చేస్తే,వర్షాల వల్ల 30 కింటాలు రావాల్సిన దిగుబడి 15 కింటాలు లోపు మాత్రమే వచ్చిందన్నారు. కోసిన మొక్కజొన్న పంటను తెలుగు గంగా కట్టవెంట మూడు కిలోమీటర్ల వరకు ఆరబెట్టుకుంటే అధిక వర్షం వల్ల, పంట రంగు మారుతుందని, మొలకలు వస్తున్నాయన్నారు. టార్పాలీన్ పట్టాలు కప్పడం, తీయడంలో పంటంతా తడిసి నష్టపోతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవడానికి ముందుకు రావాలని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయించాలని,మద్దతు ధర అమలు చేయాలని రైతులు తమ గోడు విన్నవించుకున్నారన్నారు. మండలంలో బసవపురం గ్రామంతో పాటు జిల్లాలో వ్యాప్తంగా శ్రీశైలం, ఆళ్లగడ్డ, నందికొట్కూరు, బనగానపల్లె నియోజవర్గాల్లో అత్యధికంగా రూ. 1, లక్ష57, వేలఎకరాలు సాగుచేసిన రైతులందరూ అధిక వర్షం వల్ల మద్దతు ధరలు, జాడ లేని పంట కొనుగోలు కేంద్రాలు వల్ల తీవ్రంగా రైతాంగం నష్టపోతున్నారన్నారు. ఓట్లేసి గెలిపించుకున్న పాపానికి తాము ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్న కనీసం పలకరింపు కైనా ప్రజాప్రతినిధులు రావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లాలోని ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి ముఖ్యమంత్రి ద ృష్టికి నంద్యాల మొక్కజొన్న రైతుల సమస్యలను తీసుకువెళ్లి అధిక వర్షాల వల్ల పంట నష్టపోయిన ప్రతి రైతు కుటుంబానికి ఎకరాకు రూ. 40,000 వేలు నష్టపరిహారం ఇప్పించాలని, తక్షణమే ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయించాలని కోరారు. కేంద్ర, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధర క్వింటా రూ.2,400 తక్షణం అమలు చేసి ప్రతి రైతు వద్ద ఉన్న మొత్తం పంటను మద్దతు ద్వారా ప్రకారం కొనుగోలు చేసి, మధ్య దళారుల దోపిడీ నుండి ఆదుకోవాలని కోరారు. రైతాంగం ఇబ్బందులను ద ృష్టిలో ఉంచుకొని దళారులు క్వింటాలు కేవలం రూ.1,600 రూ.1,700 లకు కొనుగోలు చేస్తూ, తూకాల్లో ఒక్కొక్క బస్తా పై ఐదు కేజీల వరకు తరుగుగా తీసుకుంటూ దోపిడీ చేస్తున్న పాలకులు మాత్రం పట్టినట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి, మొక్కజొన్న రైతుల కష్టాలు నష్టాలు తెలుసుకోని వారికి మేమున్నాము అని ధైర్యం కల్పించాలన్నారు. పంటలను మద్దతు ధరకు అమ్మించి వారిని ఆదుకోండి అని కోరారు. గురువారం ఉదయం 10 గంటలకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పంట కొనుగోలు కేంద్రాలు, మద్దతు ధరలు, నష్టపరిహారం సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు ధర్నాలో రాజకీయాలకతీతంగా రైతులందరూ పాల్గొని తమ ఆవేదనను ప్రభుత్వం ద ృష్టికి తీసుకువచ్చేందుకు కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు హుస్సేన్ భాష, జ్యోతుల మునియన్న, అక్బర్, సుభాన్, రైతు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం..

## విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి.



**మహానంది, పల్లె వెలుగు** ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం అని మండల విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో ఆర్ డీ ఎస్ ఎస్ త్రీఫేస్ విద్యుత్ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు, విద్యుత్ శాఖ ఎస్ఈ సుధాకర్ ఆధ్వర్యంలో త్రీఫేస్ విద్యుత్ లైన్ పనులకు భూమి పూజ నిర్వహించడం జరిగిందన్నారు. విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందిస్తామన్నారు. నాణ్యమైన విద్యుత్ కోసం ఈ లైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, శ్రీశైలం దేవస్థానం మాజీ ధర్మకర్త రవి స్వామి, లైన్మెన్ సుబ్రహ్మణ్యం, విద్యుత్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# వైసిపి పార్టీకి గట్టి షాక్





## పంతం నెగ్గించుకున్న కూటమి ప్రభుత్వం. కూటమి ఎంపీపీగా బడాయి దానమ్మ కొనసాగింపు. చక్రం తిప్పిన మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు. హై టెన్షన్ మధ్యలో జరిగిన అవిశ్వాసం.

**ఆదోని అర్బన్ పల్లె వెలుగు అక్టోబర్ 22** ఆదోని లో ఎంపీపీ దానమ్మపై వైసీపీ నాయకులు అవిశ్వాస తీర్మానం పెట్టడంతో ఈరోజు సరైన కోరం ప్రకారం సభ్యులు తక్కువ ఉండడంతో ఎంపీపీ దానమ్మ పంతం నెగ్గించుకున్నారు పంచాయతీరాజ్ చట్టం ప్రకారం మొత్తం 29 మంది ఉండడంతో అందులో ఇద్దరూ చనిపోవడం, ఒకరు రాజీనామా చేయడం జరిగింది. దాని ప్రకారం మెజార్టీ 19 మంది సభ్యులు ఉండాలి కానీ వైసీపీ సభ్యులు 16 మంది మాత్రమే ఉన్నారు. అందువల్ల అవిశ్వాసం తీర్మానంలో వైసిపి నెగ్గలేదు బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అవిశ్వాస తీర్మానం హై టెన్షన్ మధ్య జరిగింది దీనికి భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అవిశ్వాసం ఎంపీపీ దానమ్మ వైపు నెగ్గడంతో కూడిన నాయకులు పెద్ద ఎత్తున ఆనందోత్సవాలు జరుపుకున్నారు. పెద్ద ఎత్తున కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కొంకా ఉమాపతి నాయుడు, రామకృష్ణ?, బుద్దారెడ్డి, విట్ల రమేష్, గుడిసె కృష్ణమ్మ, బడాయి పంపపతి, బసాపురం వెంకటేష్, తిమ్మప్ప లక్ష్మీనారాయణ మరియు జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు



ఎంపీపీ దానమ్మ



# రెవెన్యూ సేవలు సకాలంలో అందించాలి.

## జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా.





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** సచివాలయాల ద్వారా ప్రభుత్వ సేవల కోసం ఆశతో ప్రజలు దరఖాస్తులు సమర్పిస్తారని, రెవెన్యూ సేవల విషయంలో ఆలస్యాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీలోని 18వ సచివాలయంలో రెవెన్యూ సంబంధిత సేవలలో ఆలస్యాలు ప్రజల్లో అసంత ృప్తికి దారితీస్తున్న నేపథ్యంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తనిఖీ సందర్భంగా, సచివాలయంలో 2025 జనవరి నుండి సెప్టెంబర్ 30 వరకు ప్రజల నుండి అందిన 332 దరఖాస్తులను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. వాటిలో ఎక్కువశాతం దరఖాస్తులు వివిధ మండలాల్లో ఉన్న భూములకు సంబంధించినవని, సచివాలయ పరిధిలోని ప్రజల భూసంబంధిత అంశాలు ఇతర మండలాలకు చెందినవని ఆమె గుర్తించారు. తనిఖీలో ఒకే ఒక మ్యూటేషన్ దరఖాస్తు మాత్రమే ఎన్జీవోస్ కాలనీ పరిధిలోనిదని, మిగతా 331 దరఖాస్తులు ఇతర మండలాల పరిధిలో ఉన్న భూములపై నమోదై ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ దరఖాస్తులను పరిష్కరించే ప్రక్రియను వేగవంతం చేసేలా సంబంధిత మండల రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సచివాలయ స్థాయిలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచకుండా తక్షణమే మండల రెవెన్యూ కార్యాలయాలకు పంపించి, సమయపరిమితిలో పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తనిఖీ సమయంలో రెవెన్యూ విభాగ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంటను మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి.



## మొక్కజొన్న, సోయాబీన్, సజ్జ పంటలకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి. కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన వైస్సార్సీపీ రైతు విభాగం నాయకులు .

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** మొక్కజొన్న పంట కేంద్రం ప్రకటించిన కనీస మద్దతు ధర కన్నా రూ. 600 తక్కువగా ఉన్నందున మొక్కజొన్న పంటను మార్క్ ఫెడ్ కొనుగోలు చేయాలని, మొక్కజొన్న సోయాబీన్ సజ్జ పంటలకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని వైస్సార్సీపీ రైతు విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వంగాల భరత్ కుమార్ రెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి లు అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ రాజకుమారి ని కలిసి వైస్సార్సీపీ రైతు విభాగం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వంగాల భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో సాగు చేసిన ప్రధాన పంటలు మొక్కజొన్న, సోయాబీన్, సజ్జ పంటలు కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి) కంటే తక్కువ ధర వుందన్నారు. రాష్ట్రం మొత్తం లో మొక్క జొన్న 4 లక్షల ఎకరాలు సాగు జరిగితే నంద్యాల జిల్లాలోనే 1.59 లక్షల ఎకరాలలో సాగు జరిగిందన్నారు. మొక్కజొన్న పంట గత నెల రోజులుగా కోతలు జరుగుతున్నాయని, పంటకు ధర మాత్రం రూ.1800 మాత్రమే లభిస్తుందన్నారు. 2025 – 26 కు కేంద్రం ప్రకటించిన మొక్క జొన్న పంటకు కనీస మద్దతు ధర ప్రకారం 2400 రూపాయలని,కానీ క్వింటాల్ కు 600/- రూ ధరతక్కువగా మార్కెట్ ఉందన్నారు. కావున మొక్క జొన్న పంటను మార్క్ ఫెడ్ కొనుగోలు చేయాలని తాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. సోయాబీన్ కూడా కనీస మద్దతు ధర రూ. 5328/- ఉంటే కేవలం రూ.3900/- మాత్రమే మార్కెట్ లో కొనుగోలు జరుగుతుందన్నారు. ఆకాల వర్షాలకు రైతులు పంటలను పొలాలలోనే చాల వరకు నష్ట పోయారని వచ్చిన అరకొర పంట కూడా ధరపడిపోతే రైతాంగం చాలా వరకు నష్టపోతారన్నారు. సజ్జ పంట గత 50 రోజుల నుండి మార్కెట్ కు వస్తోందని సజ్జ ఎం ఎస్ పి 2775/- రూ ఉంటే కేవలం రూ.1900నుండి రూ.2000 కొనుగోలు జరుగుతుందన్నారు. సజ్జ పంట కూడా కనీస మద్దతు ధర కల్పించాలని గతంలో మీ ద ృష్టికి తీసుకొచ్చామన్నారు. కావున వెంటనే మొక్కజొన్న, సోయాబీన్, సజ్జ పంటలకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గాండ్ల శివరాముడు,రూపేంద్ర కుమార్ రెడ్డి,కురువ దస్తగిరి, వెంకట నారాయణ,రంగడు. కురువ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఆహార సమతుల్యతపై 'పోషణ్ మాహ్' కార్యక్రమం

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రతి ఒక్కరిలో ఆహార సమతుల్యత గురించి అవగాహన కల్పించడంలో భాగంగా, కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన 'పోషణ్ మాహ్ 2025' (పోషక మాసం) కార్యక్రమం భారత ఆహార సంస్థ (%ఫీశీశ జశీతీజూశీతీ ఱశీ శీట ×అఱఱు – ఖీజ×%), కర్నూలు డివిజనల్ ఆఫీస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి భారత ఆహార సంస్థ (ఆంధ్రప్రదేశ్ కార్యాలయం) జనరల్ మేనేజర్ విజయ్ కుమార్ యాదవ్ హాజరయ్యారు. పోషణ్ మాహ్ లో భాగంగా నిర్వహించిన స్థానిక ఆహార ఉత్సవంలో "ఊబకాయం (%ఎవంత%) మరియు దాని దుష్ప్రభావాలు" అనే అంశంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ ఉత్సవంలో, కార్యాలయ సిబ్బంది తమ స్వహస్తాలతో వండి తీసుకొచ్చిన సాంప్రదాయ వంటకాలను ప్రదర్శించారు. జనరల్ మేనేజర్ విజయ్ కుమార్ యాదవ్ ఈ వంటకాలను రుచి చూశారు. వంటల తయారీ విధానం, వాటి పోషక విలువలు గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యకరమైన, సంప్రదాయ ఆహారాలను ప్రోత్సహించినందుకు ఆయన కార్యాలయ సిబ్బందిని అభినందించారు. ఈ తరహా కార్యక్రమాల ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించవచ్చని ఆయన పేర్కొన్నారు.



# “మీ డబ్బు - మీ హక్కు” పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. :-** “మీ డబ్బు – మీ హక్కు” అనే నినాదంతో భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా మూడు నెలలపాటు ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో “మీ డబ్బు %--% మీ హక్కు” అనే గోడ పత్రికను విడుదల చేశారు. యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ పి. నరసింహారావు, ఎల్డీఎం రవీంద్ర కుమార్, యూనియన్ బ్యాంక్ నూనెపల్లే బ్రాంచ్ మేనేజర్ మల్లికార్జున, డిఇఓ, కేజీబీవీ ప్రిన్సిపల్ తదితరులు ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా పౌరులు తమ పేర్లపై ఉన్న క్లెయిమ్ చేయని లేదా మరచిపోయిన ఆర్థిక ఆస్తులను తిరిగి పొందే అవకాశం కల్పించబడు తోందన్నారు. ప్రజలు బ్యాంకుల్లో డిపాజిట్లు చేయ డం, షేర్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా పాలసీలు మరియు ఇతర ఆర్థిక సాధనాలలో పెట్టుబడులు పెట్టడం ద్వారా తమ కుటుంబ భవిష్యత్తును సురక్షితం చేసుకుంటున్నారని, అయితే కొన్ని సందరాల్లో ఈ ఆస్తులు పరిపక్వతకు వచ్చిన తర్వాత లబ్ధిదారులకు చేరకపోవడానికి ఖాతాదారుల మరణం, చిరునామా మార్పు, లేదా నామినీ వివరాల లోపం వంటి కారణాలు ఉన్నాయని చెప్పారు. ఆర్థిక సంస్థలు సాధ్యమైనంత వరకు లబ్ధిదారులు లేదా వారి చట్టపరమైన వారసులను సంప్రదించి ప్రయోజనాలు అందించడానికి క ృషి చేస్తున్నప్పటికీ, కొన్ని సందరాల్లో అది సాధ్యం కావడం లేదని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కారణంగా పెద్ద మొత్తంలో నిధులు బ్యాంకులు, బీమా సంస్థలు మరియు ఇతర ఆర్థిక సంస్థల్లో క్లెయిమ్ చేయని రూపంలో నిల్వగా మిగిలిపోతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో, భారత ప్రభుత్వం సమన్వయంతో ఐదు ప్రధాన ఆర్థిక సంస్థలు ు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా, ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా, పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ, మరియు ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ కలిసి మూడు నెలల ప్రచారాన్ని ప్రారంభించాయని కలెక్టర్ తెలిపారు.

ఈ ప్రచారం ద్వారా పౌరులు తమ పేర్లపై ఉన్న క్లెయిమ్ చేయని నిధులను గుర్తించి, సరైన పత్రాలతో సులభంగా క్లెయిమ్ చేసుకోవడానికి వీలు కల్పించబడుతుందని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం కూడా ఈ ప్రక్రియలో భాగంగా ఏర్పాటు చేయబడిందని వివరించారు. “తమ ఆర్థిక హక్కులను వినియోగించుకోండి. క్లెయిమ్ చేయని నిధులను ఇప్పుడే క్లెయిమ్ చేసుకొని, మరచిపోయిన ఆర్థిక ఆస్తులను కొత్త అవకాశాలుగా మార్చుకోండి.” అని కలెక్టర్ సూచించారు. అనంతరం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు మహిళల అభివ ృద్ధి కోసం నంద్యాల జిల్లాలోని 27 కస్తూర్బా గాంధీ బాలికా పాఠశాలలకు ఒక్కొక్క పాఠశాలకు ఒకటి చొప్పున మొత్తం 27 కంప్యూటర్లు అందజేశారు.

# నంద్యాల జిల్లా స్థాయి ఓపెన్ చదరంగ పోటీలు.

**నవంబర్ రెండవ తేదీ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో.**

**నంద్యాల జిల్లా చెస్ సంఘం,నంద్యాల లయన్స్ క్లబ్ సంయుక్త నిర్వహణలో.**

**నంద్యాల లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు**

**ఆత్మకూరు సుదర్శనం శెట్టి సౌజన్యంతో నగదు బహుమతులు.**



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో, నంద్యాల లయన్స్ క్లబ్, ఎన్.ఆర్.జి.చెస్ అకాడమీ సంయుక్త నిర్వహణలో నవంబర్ రెండవ తేదీ ఆదివారం స్థానిక టేక్కే లో ఉన్న ఈ.ఎస్.సి .ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో జింకా డ్రాయింగ్ హాల్ నందు నంద్యాల జిల్లా స్థాయి చదరంగం పోటీలు ఓపెన్ క్యాటగిరిలో నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు నంద్యాల లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు, పారిశ్రామికవేత్త ఆత్మకూరు సుదర్శనం శెట్టి సౌజన్యంతో వివిధ వయస్సు కేటగిరీలలో పన్నెండు వేల రూపాయల నగదు బహుమతులతో పాటు జ్ఞాపికలను అందజేయడం జరుగుతుందని అన్నారు . జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ జి. రవి క ృష?,టోర్నమెంట్ డైరెక్టర్, పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపల్. శైలేంద్ర కుమార్,ఎన్ ఆర్ జి చెస్ అకాడమీ గౌరవ అధ్యక్షులు రాజేష్, నంద్యాల జిల్లా సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి, టోర్నమెంట్ పర్యవేక్షకులు వెంకట్రావు లు తెలిపారు. ఈనెల 30వ తేదీ లోపు ఆసక్తి గల క్రీడాకారులు ఎంట్రీలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఇతర వివరాలు నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి ఫోన్ నెంబర్ 9010451585 లో తెలుసుకోవచ్చు అన్నారు.

# పోరుమామిళ్ల సర్కిల్ పరిధిలోని కలసపాడు, పోరుమామిళ్ల, కాసినాయన మండల ప్రజల అందరికీ నమస్కారం



**పోరుమామిళ్ల అక్టోబర్ 22 (పల్లె వెలుగు )** కలసపాడు, పోరుమామిళ్ల, కాశినాయన మండల పరిధిలోని ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి చేయడం ఏమనగా గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పాత ఇళ్ళు, మట్టి మిద్దెలు కూలడానికి/పడిపోవడానికి అవకాశమున్నందున మరియు అందువల్ల ఏమైనా జరగడానికి అవకాశం ఉన్నందున అలాంటి ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు దయచేసి అక్కడ ఖాళీ చేసి మీకు దగ్గరలోని సురక్షితమైన ప్రదేశంలో/ఇళ్లలో ఉండాలని విజ్ఞప్తి. అలాగే ఇళ్ల దగ్గర కానీ, పొలాల దగ్గర కానీ తడి చేతులతో లేక తడి బట్టలతో కరెంటు ఆన్, ఆఫ్ చేయడం ప్రమాదకరం. అలాగే ఎక్కడైనా వంకలు, వాగులు దాటేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని విజ్ఞప్తి. ఏమైనా పోలీసు సహాయార్థం ఈ నెంబర్ కు ఫోన్ చేయాలి.9121100630 డి.శ్రీనివాసులు ఇన్స్పెక్టర్ పోరుమామిళ్ల సర్కిల్

# పేద ప్రజలకు అందుబాటులోకి ఆరోగ్యశ్రీ వైద్య సేవలను పునరుద్ధరించాలి .సిపిఎం డిమాండ్.

**నెట్వర్క్ హాస్పిటల్ లకు పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలి . సిపిఎం. పేద ప్రజలకు అందించాల్సిన వైద్యంపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవు సిపిఎం నాయకుల హెచ్చరిక.**




**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** రాష్ట్రవ్యాప్తంగా అక్టోబర్ 10 నుండి ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ వైద్య సేవలు నిలిచిపోవడం వలన పేద ప్రజలు ఆసుపత్రులకు వెళ్లి ఆర్థిక ఇబ్బందులతో తిరిగి వెనక్కి వెళ్లాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ వైద్య సేవలను ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురావాలని, సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా నరసింహా కే మహమ్మద్ గౌస్ లు అన్నారు .ఈ సందరరేగా సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా నరసింహులు, కే మహమ్మద్ గౌస్ లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అక్టోబర్ 10 నుండి నెట్వర్క్ ఆసుపత్రుల్లో ఆరోగ్య శ్రీ సేవలు నిలిచిపోవడం జరిగిందని తెలిపారు . ఎందుకంటే ప్రభుత్వం నెట్వర్క్ ఆసుపత్రులకు దాదాపుగా 2500 కోట్లకు పైగా పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేయడం, నంద్యాల జిల్లాలో దాదాపుగా 150 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉండడం వల్ల ఆర్థోపెడిక్, గుండె జబ్బులకు సంబంధించిన ప్రజలు ఆసుపత్రులకు వెళ్లి ఆరోగ్యశ్రీ నిలుపుదల కావడంతో డబ్బులు కట్టలేక, ఉన్న ఇబ్బందులతో ఏమి చేయలేక ఇంటికి వెళ్లి అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం పెండింగ్లో ఉన్న బకాయిలను ఆసుపత్రులకు వెంటనే చెల్లించి ప్రజలందరికీ ఆరోగ్యశ్రీ ని అందుబాటులోకి తీసుకువచ్చేలా క ృషి చేయాలని డాక్టర్లంతా నెట్వర్క్ ఆసుపత్రులలో పేద ప్రజల కోసం అత్యధిక పరికరాలతో ప్రజలకు సేవ చేస్తున్నామని మా పెండింగ్ 80 లక్షల నుండి 20 కోట్ల వరకు ఉన్న బకాయిలను చెల్లించాలని కోరితే కేవలం మూడు లక్షల రూపాయలను చెల్లించడం జరిగిందని, ఇది మాకు ఏమాత్రం సరిపోదని ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ వైద్య సేవలు నిలిపివేస్తున్నామని వైద్యులంతా ప్రభుత్వానికి తెలిపిన ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించడం అంటే ప్రజలకు వైద్యం అందించే బాధ్యత నుండి ప్రభుత్వం తప్పకుండా ఈ నిర్లక్ష్యానికి పేద ప్రజలు బలి కావాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేయడం ద్వారా పేద విద్యార్థులకు అందని ద్రాక్షగా వైద్య కళాశాలలో సీట్లు ఉన్నాయని, కూటమి నాయకులు చెబుతున్నదొకటి ఆచరణలో ప్రైవేటు, పెట్టుబడిదారులు లాభాల కోసమే అర్జిస్తారు తప్ప పేద ప్రజల కోసం సేవ చేసేందుకు ముందుకు రారని ఇది తెలిసినా కూడా ప్రజలను ఇంకా తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడుతుండడం సిగ్గుచేటని అన్నారు. వైద్య కళాశాలలో పూర్తవ్వాలంటే కేవలం 5000 కోట్లు కేటాయిస్తే సరిపోతుందని, ఆరోగ్యశ్రీ వైద్య సేవలు కొనసాగించాలంటే 2500 కోట్లు నెట్వర్క్ ఆసుపత్రులకు చెల్లిస్తే సరిపోతుందని, కానీ ఇవేమీ పట్టించుకోకుండా విశాఖపట్నంలో ఏర్పాటు చేసే డేటా సెంటర్కు 22వేల కోట్లకు పైగా రుణాలు అందజేసేందుకు మాఫీ చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధపడింది అంటే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మిత్రుడైన అదాని సేవలో రాష్ట్ర ప్రభుత్వం తరిస్తుంది తప్ప పేద ప్రజల కోసం కూటమి ప్రభుత్వం లేదని, కనీసం విద్యా వైద్యాన్ని అందించలేని ప్రభుత్వం రాష్ట్రంలో ఉందంటే పేద ప్రజలు ఇలాంటి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు సిగ్గు పడుతున్నారని, ప్రజలందరూ ఎప్పుడు ఎన్నికలు వస్తాయా ప్రభుత్వానికి ఏ రకంగా బుద్ధి చెప్పాలినా అని వెయిట్ చేస్తున్నారని తెలిపారు . ఇప్పటికైనా ప్రభుత్వం విద్యా, వైద్య సేవలను ప్రజలకు మరింత విస్తరించేలా ప్రభుత్వం విధానాలను చేపట్టాలని, లేకుంటే ప్రభుత్వానికి రాబోయే కాలంలో పుట్టగతులు లేకుండా ప్రజలే చేసేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

# సోమిరెడ్డి చొరవతో తప్పిన ముప్పు

## భారీవర్షాలతో నక్కలకాలువలో పెరిగిన ప్రవాహం



**నెల్లూరు జిల్లా వెంకటాచలం. అక్టోబర్ 22( పల్లెవెలుగు జిల్లా బ్యూరో )** వెంకటాచలం మండలం అట్రంవారికండ్రిగ వద్ద కాలువలో భారీగా పేరుకుపోయిన గుర్రపుడెక్క వెంటనే గుర్రపుడెక్కను తొలగించకపోతే పొలాలు ముంపునకు గురవుతాయని రైతుల ఆందోళన సమాచారం అందుకున్న వెంటనే అధికారులతో పాటు నాయకులను అప్రమత్తం చేసిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సోమిరెడ్డి ఆదేశాలతో ప్రొక్లెయిన్ తో అట్రంవారికండ్రిగ వద్దకు చేరుకున్న అధికారులు, చవటపాళెం పీఏసీఎస్ చైర్మన్ రావూరి రాధాకృష?మనాయుడు, సర్వేపల్లి రిజర్వాయర్ చైర్మన్ చల్లా నాగార్జునరెడ్డి తదితరులు ప్రొక్లెయిన్ తో గుర్రపుడెక్కను తొలగించడంతో రైతులకు తప్పిన వరద ముప్పుసమస్యను తెలియజేసిన వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే సోమిరెడ్డికి ధన్యవాదములు తెలియజేసిన రైతులు పనులను పర్యవేక్షించిన సన్నారెడ్డి బాలక ృష? రెడ్డి, పేర్నాటి విజయసేనా రెడ్డి, పాపారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దువ్వూరు చంద్ర మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అహోబిలంలో వి . ఏ.ఎల్..ఆగ్రోటెక్ సంస్థ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు.....




**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 22 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలం లోని అహోబిలం గ్రామంలో బుధవారం వి ఏ ఎల్ ఆగ్రోటెక్ సంస్థ ఆధ్వర్యంలో భూసార సంరక్షణ, పంట మార్పిడి విధానాలపై ప్రత్యేక రైతు సదస్సును నిర్వహించారు. వినూత్న మార్కెట్ డెవలప్మెంట్ ఆఫీసర్ చిన్న ఓబయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రైతులు భూసార పరిరక్షణ కోసం పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని సూచించారు. ఒకే పంట కాకుండా మార్చి, మార్చి పంటలు వేయడం ద్వారా భూసార సంరక్షణ, అధిక దిగుబడులు పొందవచ్చని సూచించారు. పంటల సాగులో రసాయనిక ఎరువులు మోతాదుకు మించి వాడటం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రసాయనక ఎరువులు వాడడం వలన క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి పంట దిగుబడులు తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణ కోసం రైతులకు సేంద్రియ ఎరువులనే వినియోగించాలని రైతులకు సూచనలు చేస్తున్నాయన్నారు. అన్ని రకాల పంటలలో అత్యధిక దిగుబడుల కోసం తమ కంపెనీ ద్వారా అన్ని రకాల ఉత్పత్తులను రైతులకు అందుబాటులో ఉంచుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వి.ఏ.ఎల్. ఆగ్రోటెక్ కంపెనీ సీనియర్ ఏ ఎస్ ఎం పట్నం మోహన్ కుమార్, సేల్స్ ఆఫీసర్ రాజేష్, అభివ ృద్ధి అధికారి చిన్న ఓబయ్య, ఎం.డి ఈ. ఓబయ్య, క్షేత్ర అధికారులు శంకర్ నాయక్ , వెంగన్న గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మరణించిన ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి రూ.2.5 లక్షల ఆర్థిక సాయం అందచేసిన జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్

ఇటీవల అనారోగ్యం తో మరణించిన ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ టి.చెన్నరాయుడు (ఏ ఆర్ హెచ్ సి 521) కుటుంబానికి జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ రూ.2.5 లక్షల ఆర్థిక సాయాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం అందచేశారు. పోలీస్ సంక్షేమంలో భాగంగా పోలీసు వితరణ నిధి నుండి ఈ మొత్తాన్ని అందచేశారు. ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ టి.చెన్నరాయుడు సతీమణి టి.సుగుణమ్మకు జిల్లా ఎస్.పి ఆర్థిక సాయం అందచేశారు. ఈ సందరరేగా జిల్లా ఎస్.పి దివంగత ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ కుటుంబ యోగక్షేమాలు విచారించారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు ఎస్.పి(పరిపాలన) కె.ప్రకాష్ బాబు ఎ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య , ఎ.ఆర్ డి.ఎస్.పి నాగేశ్వర రావు, ఏ.ఓ కె.వెంకటరమణ, డి.పి.ఓ సూపరింటెండెంట్ శ్రీనివాస్ నాయక్, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్ పాల్గొన్నారు.

# 69 వ జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ కు ఎంపికైన ఆళ్లగడ్డ క్రీడాకారుడు...



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 22 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో 7 వ తరగతి చదువుతున్న సాత్రి జయరాజు అనే క్రీడాకారుడు గుంటూరు జిల్లా రేపల్లెలో జరిగిన తైక్వాండో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి పోటీలలో బంగారు పతకం సాధించి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈనెల 28 నుండి నాగాలాండ్ లోని కోహిమాలో జరగనున్న 69 వ స్కూల్ గేమ్స్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారుడు జయరాజును బుధవారం ఆళ్లగడ్డ తహశీల్దార్ జ్యోతి రత్నకుమారి అభినందించారు. మౌళి తైక్వాండో అకాడమీ నిర్వాహకులు, తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాస్టర్ ఎల్ టి చంద్రమౌళి ఆధ్వర్యంలో శిక్షణ పొందిన జయరాజు ఆళ్లగడ్డ కే గర్వకారణంగా నిలిచారని తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి తెలిపారు. ఈ సందరరేగా క్రీడాకారున్ని ఆమె ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్ కూడా జాతీయ క్రీడాకారుడు జయరాజును, శిక్షకులు మాస్టర్ ఎల్ టి చంద్రమౌళిని ప్రత్యేకంగా అభినందించారు.

# కంపచెట్ల మధ్య ట్రాన్స్ఫార్మర్

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 22:** బండి ఆత్మకూరు లోని 25 కెవి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కంపచెట్ల మధ్య మునిగిపోయింది. బండి ఆత్మకూరు లోని చౌడేశ్వరి దేవాలయం సమీపంలో ఈ 25 ట్రాన్స్ఫారం ను నెలకొల్పారు. ఈ ట్రాన్స్ఫార్మర్ నిర్వహణ గురించి రైతులు కూడా పట్టించుకోకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది ప్రజలు బింబెలెత్తిపోతున్నారు. కంపచెట్ల మధ్య మునిగిపోయి ఉన్న ఈ ప్రాంతాన్ని పరిశుభ్రం చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని గ్రామ ప్రజలు విద్యుత్ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు



# రేపు పాఠశాలలకు, జూనియర్ కళాశాలకు సెలవు :

## జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

**నెల్లూరు, అక్టోబర్ 22 : పల్లెవెలుగు జిల్లా బ్యూరో** నెల్లూరు జిల్లా లో వర్షాలు ( తుఫాన్ )కారణంగా జిల్లాలో విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఈ నెల 23న (గురువారం)అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలు, అంగన్వాడీ పాఠశాలలకు సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, జూనియర్ కళాశాలకు సెలవు ప్రకటించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఉత్తర్వులను అన్ని రకాల పాఠశాలలు, జూనియర్ కళాశాలల యాజమాన్యాలు విధిగా అమలుచేయాలని కలెక్టర్ ఆదేశించారు.



# ఇండస్ట్రియల్ సెక్టార్‌ను అభివృద్ధి చేయండి.

### నూతన పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం ఇవ్వండి. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** జిల్లాలో ఉపాధి అవకాశాలు సృష్టించే పారిశ్రామిక రంగాన్ని మరింతగా అభివృద్ధి పరచి, నూతన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (%ణఱర్‌తీఱష్ ×అఎబర్‌తీఱవం ఖఅఎ జుఞజూశీ్తీ ౯ాతీశీఎశ్‌ఱశీఅ జశీఎఎఱ్‌వవ%) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ ఎస్. మహబూబ్ బాషా, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్ర కుమార్, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి శ్రీకాంత్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్ రెడ్డి, అలాగే వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారిశ్రామిక రంగ అభివృద్ధి ద్వారానే నిరుద్యోగ యువతకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించవచ్చన్నారు. అందుకే నూతన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పూర్తి స్థాయి సహకారం అందించాలని, వారు పరిశ్రమలు స్థాపించడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను తక్షణమే పరిష్కరించి, అన్ని అనుమతులను వేగవంతంగా మంజూరు చేయాలని సూచించారు. ఇండస్ట్రియల్ ప్రమోషన్ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశ్రమల స్థాపకులతో నేరుగా సమావేశమై, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కార మార్గాలు చూపాలని ఆదేశించారు. పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించకపోతే జిల్లాలో వృద్ధి రేటు తగ్గే ప్రమాదం ఉందని అందుకే ప్రతి అధికారి సక్రమ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సింగిల్ డెస్క్ విధానం ద్వారా అందిన దరఖాస్తులపై సమయానికి అనుమతులు ఇవ్వాలని ఆమె సూచించారు. గత త్రైమాసిక కాలంలో మొత్తం 1,353 పరిశ్రమల దరఖాస్తులు అందగా, వాటిలో 1,278 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేయబడ్డాయి, ఇంకా 75 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని కలెక్టర్ వెల్లడించారు. పరిశీలనలో ఉన్న వాటిపై పర్యావరణ పరిరక్షణ, ఫ్యాక్టరీస్ తదితర శాఖలు నిరీ?త గడువులోపు చర్యలు పూర్తి చేయాలని ఆమె స్పష్టం చేశారు. అలాగే చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహం కోసం పెట్టుబడి రాయితీ, పావలా వడ్డీ, విద్యుత్ చార్జీల సబ్సిడీ, సేల్స్ ట్యాక్స్ రాయితీలు వంటి పథకాల కింద జిల్లాలో ఉత్పాదక మరియు సేవా రంగాలకు చెందిన 25 యూనిట్లకు రూ. 210.37 లక్షల విలువైన రాయితీ ప్రయోజనాలను కమిటీ ఆమోదించింది. జిల్లాలో పారిశ్రామిక వాతావరణాన్ని మరింత బలోపేతం చేసి, కొత్త పరిశ్రమలను ఆకర్షించేందుకు అన్ని శాఖలు సమన్వయంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు.




## భారీ వర్షాలు పడుతున్న సందర్భంగా సోమశిల ముంపు గ్రామాలు ప్రజలు అప్రమతంగా ఉన్నండి

### ఒంటిమిట్ట ఎస్ఐ ప్రణయ్ కుమార్ రెడ్డి



**ఒంటిమిట్ట అక్టోబర్ 22 పల్లె వెలుగు ప్రతినిధి:** కడప జిల్లాలో ఇప్పుడు భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా మరియు ఇంకా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో, ముఖ్యంగా ఒంటిమిట్ట మండలంలో సోమశిల ముంపు గ్రామాలైన పెన్న పేరూరు, వెంకటాయపల్లి, ఇబ్రహీంపేట, గంగ పేరూరు, నరసన్న గారి పల్లి మరియు పెన్నా నది పరిసర ప్రాంతాలైన గొల్లపల్లి ,దర్జీపల్లి గ్రామాలలో వాగులు, వంకలు, లోతట్టు ప్రాంతాల జిల్లాలో భారీ ప్రవాహాలు వచ్చే అవకాశం ఉందని, దయచేసి ప్రజలు నదులు, వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని, సెల్ఫీలు లేదా వేరే అవసరాల కోసం వాటి వద్దకు వెళ్లడం ప్రాణాంతకం" అని గట్టిగా హెచ్చరించారు. కూలిపోయే ప్రమాదంలో ఉన్న పాత ఇళ్లలో నివసిస్తున్న వారు ఆలస్యం చేయకుండా, సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. అత్యవసరం అయితే తప్ప, వర్షం ఉధృతంగా ఉన్నప్పుడు ప్రయాణాలు చేయవద్దని, సురక్షితంగా ఇళ్లలోనే ఉండాలని కోరారు. ఏదైనా ఆపద తలెత్తితే లేదా ఎక్కడైనా ప్రమాదం చూసినా, మా పోలీస్ బృందాలు మీకు అండగా ఉంటాయని, వెంటనే స్తానిక పోలీస్ స్టేషన్ కు లేదా డయల్ 100/112 కు కాల్ చేయలన్నారు. ప్రజలకు సేవలు అందించడానికి పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉందని అని భరోసా ఇచ్చారు. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు నిబంధనలు పాటిస్తూ, పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తూ, మండల ప్రజలందరూ సురక్షితంగా ఉండాలని ఆకాంక్షించారు.

## కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా నంద్యాల పట్టణంలోని శ్రీ కేదారేశ్వరి దేవి సమేత ప్రధమనందీశ్వర స్వామి దేవస్థానం నందు అన్న ప్రసాద వితరణ.







### నూతన కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి ఫరూక్ దేవస్థానం అభివృద్ధికి సహకరిస్తానని వెల్లడి.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** నంద్యాల పట్టణంలో కార్తీక మాసం ప్రారంభాన్ని పురస్కరించుకుని శ్రీ కేదారేశ్వరి సమేత శ్రీ ప్రథమ నందిశ్వరు స్వామి దేవస్థానం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ శుభ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎండి. ఫరూక్ హాజరై కార్యక్రమాలను ప్రారంభించారు. కార్తీక మాసం శివారాధనకు అత్యంత పవిత్రమైన మాసం కావడంతో, ఉదయం నుండే ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్తీక మాసంలో భక్తులు నియమ నిష్టలతో శివుడిని ఆరాధించడం వల్ల సకల శుభాలు కలుగుతాయని ఆకాంక్షించారు. మంత్రి ఎన్ఎండి ఫరూక్ చేతుల మీదుగా అభివృద్ధి పనుల ప్రారంభం: ఆలయ అభివృద్ధి మరియు భక్తుల సౌకర్యార్థం చేపట్టిన పలు కార్యక్రమాలను ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రారంభించారు.

**అన్నప్రసాద వితరణ కేంద్రం ప్రారంభం :** కార్తీక మాసం నెల రోజుల పాటు నిరాటంకంగా నిర్వహించే అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని మంత్రి ఎన్ఎండి ఫరూక్ లాంఛనంగా ప్రారంభించారు. ప్రతిరోజూ మధ్యాహ్నం 12:30 నుండి 2:00 గంటల వరకు భక్తులకు అన్నప్రసాదం అందించనున్నట్టు ఆలయ కమిటీ తెలియజేసింది.

**వాటర్ ట్యాంక్ మరియు తాగునీటి సౌకర్యం :** భక్తుల తాగునీటి అవసరాల కోసం నిర్మించిన నూతన వాటర్ ట్యాంక్ మరియు తాగునీటి సరఫరా వ్యవస్థను ఆయన ప్రారంభించారు.

**వసతి గృహాల ప్రారంభం :** దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు ఆలయ ప్రాంగణంలో బస చేయడానికి వీలుగా నిర్మించనున్న 5 వసతి గృహాలను మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ మత సామరస్యాన్ని, భక్తి భావాన్ని పెంపొందించడంలో దేవస్థానాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా వసతి గృహాల నిర్మాణానికి, నిరంతర అన్నదాన కార్యక్రమానికి భక్తులు మరియు దాతలు ముందుకు వచ్చి తమవంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, చలం బాబు , పూజారి ప్రవీణ్, అన్నదాన సమితిసభ్యులు కృషా?రెడ్డి, యుగంధర్ రెడ్డి, నాగరాజు, శివారెడ్డి, రామకృషా?రెడ్డి, రామశివాడ్డి , శ్రీనివాస్ రెడ్డి, శైలు, ఆచారి, మద్దిలేటి, నాగరాజు, రమణ, నర్సింహులు, సుధాకర్, లక్ష్మీనారాయణ రెడ్డి, నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, కొమ్ము హరి, చింతకుంట్ల విశ్వం మరియు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మరియు పెద్ద సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





### గుర్తు తెలియని వాహనం ఢీకొని మహిళ మృతి. కొడుకుకి తీవ్ర గాయాలు...



**నెల్లూరు,అక్టోబర్ 22పల్లెవెలుగు జిల్లా బ్యూరో** నెల్లూరు జిల్లా లోని మనుబోలు మండలం కాగితాల పూర్ క్రాస్ రోడ్డు వద్ద జాతీయ రహదారిపై బుధవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మండలంలోని వడ్లపాలెం గ్రామానికి చెందిన సుప్రజ అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. కొడుకుకు తీవ్రగాయాలు తగిలాయి. స్థానికుల కథనం మేరకు గొట్లపాలెం నుండి కాగితాల పూర్ కు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుందన్నారు. జాతీయ రహదారి క్రాస్ చేస్తుండగా గుర్తు తెలియని వాహనం ద్విచక్ర వాహనంను ఢీకొనడంతో మహిళ మృతి చెందింది. కుమారుడికి రాకేష్ కు తీవ్ర గాయాలు కావడంతో అంబులెన్స్ లో తరలించారు. సుప్రజ మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించరు. అనంతరం ప్రమాదానికి గల కారణాలను స్థానికులను ఎస్ ఐ శివ రాకేష్ అడిగి తెలుసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు .

## కర్నూలు పట్టణం, ఏ క్యాంపులోని శ్రీ మణికంఠ అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదానం

### పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** పవిత్రమైన కార్తీక మాసం ప్రారంభోత్సవం సందర్భంగా కర్నూలు పట్టణం, ఏ క్యాంపు ప్రాంతంలో ఉన్న శ్రీ మణికంఠ అయ్యప్ప స్వామి ఆలయం వద్ద అయ్యప్ప స్వాముల కోసం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాణ్యం శాసనసభ్యురాలు (ఎమ్మెల్యే) గౌరు చరిత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అన్నదానాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, కార్తీక మాసం యొక్క ప్రాముఖ్యతను వివరించి, ఈ పవిత్ర మాసంలో అయ్యప్ప స్వాములకు సేవ చేసుకునే భాగ్యం లభించడం ఆనందంగా ఉందని తెలిపారు. అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, అయ్యప్ప సేవా సమితి సభ్యులు, భక్తులు మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అయ్యప్ప స్వాములు ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి వారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయం పరిసరాలు భక్తుల రద్దీతో, స్వామి శరణం ఘోషతో మారుమోగాయి.



# ప్రతి విద్యార్థి తప్పక అపార్ ఐడి కలిగి ఉండాలి.



### పెండింగ్‌లో ఉన్న అపార్ ఐడి ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయండి. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల అపార్ ఐడి (%ూాబ్‌శీఎ్‌వఎ ౯ావతీఝఅవత్ ూాఝఎవవఎఱఎ ూాఎఎశీబత్ =వస్త్రఅర్‌తీఎ%) నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి సంబంధిత విద్యా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అపార్ ఐడి పురోగతిపై క్లస్టర్ హెచ్ఎంలు, ఎంఈఓలు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్‌తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ, "అంగన్వాడీ స్థాయి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న ప్రతి విద్యార్థి తప్పనిసరిగా అపార్ ఐడి కలిగి ఉండాలన్నారు. ఆధార్ కార్డు ప్రతి పౌరుడికి అవసరమైనట్లు, విద్యార్థులకు అపార్ ఐడి కూడా అంతే ముఖ్యమైనదని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 85 శాతం విద్యార్థులకు అపార్ ఐడి జనరేషన్ పూర్తయిందని, మిగిలిన 15 శాతం విద్యార్థుల ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. అపార్ ఐడి ద్వారా విద్యార్థులకు స్కాలర్షిప్స్, ప్రభుత్వ ప్రయోజనాలు, వివిధ విద్యా పథకాలు సులభంగా అందుతాయన్నారు. కొంతమంది విద్యార్థుల ఆధార్ కార్డుల్లో పేర్లు లేదా వివరాల్లో పొరపాట్లు ఉండటం వల్ల అపార్ ఐడి జనరేషన్ ఆలస్యమవుతోందని గుర్తించిన కలెక్టర్, "ఆధార్ కార్డులో ఉన్న తప్పులను తక్షణమే సరిచేసి ప్రతి విద్యార్థికి అపార్ ఐడి లభించేలా చర్యలు తీసుకోవాలి," అని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా విద్యా అధికారి జనార్ధన్ రెడ్డి, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# వైద్య రంగంలో.. తీవ్ర సంక్షోభం..!

**భారత పార్లమెంటరీ అంగీకారం**
**మోసపూరిత ఆపరేషన్లతో ధనార్జన**
**చనిపోయిన బాలునికి నెల రోజులు**
**పాటు వెంటిలేటరుపై చికిత్స**
**అక్రమంగా లక్షల రూపాయలు వసూలు**
**ప్రముఖ ఛానల్స్ నివేదికలో వెల్లడి**

ఒంటిమిట్ట అక్టోబర్ 22 పల్లెవెలుగు ప్రతినిధి: అత్యంత తీవ్రమైన విషయం భారతదేశ ఆరోగ్యరంగం పతన అంచున ఉంది.. సంక్షోభం నెలకొంది. దీనిని భారత పార్లమెంటరీ కమిటీ కూడా అంగీకరించింది. జీ న్యూస్ ఛానల్ తాజా నివేదిక ప్రకారం భారతదేశంలో జరుగుతున్న సర్జరీల్లో సుమారు 44% ఆపరేషన్లు నకిలీ, మోసపూరిత లేదా అవసరం లేని వాటిగా తేలాయి. అంటే దేశంలో జరుగుతున్న దాదాపు సగం ఆపరేషన్లు ఇటు రోగులను, అటు ప్రభుత్వాన్ని మోసం చేసి డబ్బు సంపాదించడానికే చేస్తున్నారని తన నివేదికలో వెల్లడించింది.

**నివేదిక ప్రకారం:** 55% గుండె ఆపరేషన్లు,
48% గరాశయం తొలగించే శస్త్రచికిత్సలు (హైస్టేరెక్టమీ),
47% క్యాన్సర్ సర్జరీలు,
48% మోకాలి మార్పిడి ఆపరేషన్లు, 45% సిజేరియన్ (సీ– సెక్షన్) డెలివరీలు, భుజం, వెన్నెముక వంటి శస్త్రచికిత్సలలో సగం వరకు అవసరం లేనివి లేదా నకిలీగా జరుగుతున్నాయని తేలింది. మహారాష్ట్రలోని ప్రముఖ ఆసుపత్రుల్లో జరిగిన సర్వేలో, పెద్ద ఆసుపత్రుల్లో సీనియర్ వైద్యులకు నెలకు ఒక కోటి రూపాయల వరకు జీతాలు ఇస్తున్నారని తేలింది.దానికి కారణం ఎవరు.. ఎక్కువ టెస్టులు, చికిత్సలు, అడ్మిషన్లు, ఆపరేషన్లు చేయిస్తారో (అవసరం ఉన్నా లేకపోయినా), వారికే ఎక్కువ జీతం లేదా బోనస్ ఇస్తారు.

**(మూలం: బీఎంజే గ్లోబల్ హెల్త్)** టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం.. మరణించిన రోగులను కూడా బతికినట్టుగా చూపించి చికిత్స చేసిన ఘటనలు బయటపడ్డాయి. ఒక ఘటనలో, ఒక ప్రసిద్ధ ఆసుపత్రి 14 ఏళ్ల బాలుడిని ఇప్పటికే చనిపోయినా బతికినట్టుగా చూపించి ఒక నెల పాటు వెంటిలేటర్ మీద ఉంచి, కుటుంబం నుండి లక్షల రూపాయలు వసూలు చేసింది. తరువాత అతడిని చనిపోయినట్టుగా ప్రకటించారు. దర్యాప్తులో ఆసుపత్రి దోషిగా తేలి కుటుంబానికి ?5 లక్షలు పరిహారం ఇచ్చారు. కానీ కుటుంబం ఎదుర్కొన్న మానసిక బాధకు ఎవరు బాధ్యులు? కొన్ని సందరాల్లో మరణించిన రోగిపై కూడా తక్షణ శస్త్రచికిత్స జరుగుతోందని నటించి డబ్బు వసూలు చేసి, తర్వాత "ఆపరేషన్ సమయంలో చనిపోయారు" అని చెబుతారు. భారతదేశంలో సుమారు 68% మందికి ఆరోగ్య బీమా ఉన్నప్పటికీ, అవసరమైనప్పుడు క్లెయిమ్ తిరస్కరించబడుతుంది కాదుకూడదంటే కొంత మాత్రమే చెల్లిస్తారు. మిగతా భారాన్ని కుటుంబమే భరించాల్సి వస్తుంది. సుమారు 3,000 ప్రసిద్ధ ఆసుపత్రులు బీమా సంస్థల ద్వారా నకిలీ క్లెయిమ్‌ల కారణంగా బ్లాక్‌లిస్టు అయ్యాయి. కోవిడ్ కాలంలో అనేక ఆసుపత్రులు నకిలీ కోవిడ్ కేసులు చూపించి బీమా కంపెనీలను మోసం చేశాయి 2019లో ఇండియన్ ఎక్స్‌ప్రెస్ వెలుగులోకి తెచ్చిన ఘటనలో, కాన్పూరుకు చెందిన సంగీత కశ్యప్‌కు ఉద్యోగం పేరుతో ఢిల్లీ ఫోర్టిస్ ఆసుపత్రికి తీసుకెళ్లి, "హెల్త్ చెక్‌అప్" పేరుతో చేర్చారు. ఆమె "డోనర్" అనే పదం విన్న వెంటనే అప్రమత్తమై తప్పించుకుంది. తర్వాత పెద్ద అంతర్జాతీయ అవయవాల స్మగ్లింగ్ రాకెట్ బయటపడింది, అందులో డాక్టర్లు, సిబ్బంది, పోలీసులు కూడా ఉన్నారు. హాస్పిటల్ రిఫరల్ మోసం కొంతమంది వైద్యులు తప్పుడు రోగనిర్ధారణ చేసి రోగిని పెద్ద ఆసుపత్రికి పంపిస్తారు. అపోలో, ఫోర్టిస్, ఏపెక్స్ వంటి ఆసుపత్రుల్లో రిఫరల్ ప్రోగ్రామ్‌లు నడుస్తున్నాయి. ముంబై కోకిలాబెన్ ఆసుపత్రి 40 మంది రోగులను పంపితే ?1 లక్ష, 50 మందికి ?1.5 లక్షలు, 75 మందికి ?2.5 లక్షలు ఇచ్చే బంపర్ ఆఫర్ పెట్టింది. రోగి పరిస్థితి ఎలా ఉన్నా, డాక్టర్‌కు రిఫరల్ ఫీజు నేరుగా బ్యాంక్‌లో జమ అవుతుంది. డయాగ్నోసిస్ ల్యాబ్ మోసాలు అంతుబట్టలేనివి. బెంగళూరులో జరిగిన ఆదాయపు పన్ను దాడిలో, ఒక ప్రసిద్ధ ల్యాబ్ వద్ద ?100 కోట్లు నగదు మరియు 3.5 కిలోల బంగారం లభించాయి. ఇవి డాక్టర్లకు లంచంగా ఇవ్వడానికి ఉంచినవే. డాక్టర్లు అవసరం లేని టెస్టులు రాయడం ద్వారా 40%--%50% కమిషన్ తీసుకుంటారు. భారతదేశంలో 2 లక్షలకుపైగా ల్యాబ్‌లు ఉన్నప్పటికీ, కేవలం 1,000 మాత్రమే ధ్రువీకృతమైనవి.



**ఫార్మా కంపెనీల మోసాలు..** 20%--%25 పెద్ద ఔషధ కంపెనీలు ప్రతి సంవత్సరం డాక్టర్లపై ?1,000 కోట్లు ఖర్చు చేస్తాయి.కోవిడ్ సమయంలో డోలో టాబ్లెట్ తయారు చేసే కంపెనీ మోసం బయటపడింది. తమ మందులు రాయించేందుకు డాక్టర్లకు నగదు, విదేశీ పర్యటనలు, ఫైవ్‌స్టార్ హోటల్ వసతి ఇస్తారు. ప్రతి డాక్టర్‌కి ?3 లక్షలు లేదా ఆస్ట్రేలియా/అమెరికా ట్రిప్ ఇస్తుంది. కొన్ని ఫార్మా కంపెనీలు శస్త్రచికిత్స పరికరాలు, మందులు తక్కువ ధరకు ఆసుపత్రులకు ఇస్తాయి. కానీ రోగుల నుండి 10 రెట్లు ఎక్కువ వసూలు చేస్తారు. ఇండియా టుడే విచారణ ప్రకారం, ఎంక్యూర్ కంపెనీ తయారు చేసిన క్యాన్సర్ ఔషధం టెమిక్యూర్ ఆసుపత్రికి ?1,950 లకు దొరుకుతుంది. కానీ రోగి వద్ద నుండి ?18,645 వసూలు చేస్తున్నారు. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ)2016 లో ప్రభుత్వ కమిటీ తెలిపింది. ఎంసీఐ కొత్త మెడికల్ కాలేజీలను అనుమతించడంలో మాత్రమే చురుకుగా ఉంది, కానీ డాక్టర్లు మరియు ఆసుపత్రులపై నియంత్రణ పూర్తిగా విఫలమైంది.

**ఎంసీఐ నిబంధనల ప్రకారం.** డాక్టర్ బ్రాండెడ్ మందులు కాకుండా జనరిక్ మందులు మాత్రమే రాయాలి. చికిత్స ప్రారంభానికి ముందు తన ఫీజు స్పష్టంగా చెప్పాలి. పరీక్షలు/చికిత్సకు ముందు రోగి అనుమతి తప్పనిసరి. ప్రతి రోగి యొక్క రికార్డును కనీసం 3 సంవత్సరాలు భద్రపరచాలి. అనైతిక లేదా అర్హతలేని డాక్టర్లను వెల్లడించడం వైద్యుల బాధ్యత. ప్రభుత్వ పథకాలలో కూడా భారీ అవినీతి జరుగుతోంది. మాజీ సైనికులు, ప్రభుత్వ ఉద్యోగులు చిన్న వ్యాధులతో చేర్చబడి, నకిలీ చికిత్స బిల్లులు చూపించి ప్రభుత్వ పథకాల ద్వారా లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. ఇందులో ఆసుపత్రి సిబ్బంది మరియు అవినీతిపరులైన అధికారులు భాగస్వాములవుతున్నారని వెల్లడించింది. వైద్య రంగంలో ఏర్పడ్డ సంక్షోభాన్ని రూపుమాపేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మోసపూరిత చర్యలకు చెక్ పెట్టే విధానాలను అమల్లోకి తీసుకొచ్చి రోగ బాధితులను ఆదుకోవాలని మేధావులు కోరుతున్నారు.

## సేవకులు డాక్టర్ సూర్య నారాయణ రెడ్డి కి అశ్రు నివాళులు అర్పించిన

### - వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి.





ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 22 దేవనకొండ మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామం విశ్రాంత ప్రొఫీసర్ డాక్టర్ పాటీల్ సూర్య నారాయణ రెడ్డి మరణ వార్త విన్న రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి, బుధవారం ఉదయం తెర్నేకల్ గ్రామానికి చేరుకొని సూర్యనారాయణ రెడ్డి పార్ధీవదేహానికి పూలమాలలు వేసి అశ్రునివాళ్లు అర్పించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ పాటీల్ సోమిరెడ్డి, పాటీల్ శేషమ్మ గార్ల పెద్ద కుమారుడు పాటిల్ సూర్యనారాయణ రెడ్డి,వైద్య రంగంలో ప్రొఫెసర్ గా ముంబాయి ఆసుపత్రి లో 30 సంవత్సరాలు ప్రొఫీసర్ గా పనిచేసి, ఉత్తమ వైద్యులుగా మన్ననలు అందుకొని పదివి విరమణ పొందారు. పదవి విరమణ పొందిన అనంతరం సొంత గ్రామమైన తెర్నేకల్లు గ్రామానికి వైద్య సేవలు అందించిన, దాత గా ఆయన దేవాలయగోపుర నిర్మాణ%శీ% కట్టి%శీ%చి ప్రజల మనుసులో మంచి సేవకుడిగా తెర్నేకల్ సురేందర్ రెడ్డి కొనియాడారు,ఈ కార్యక్రమంలో శేషాద్రి రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, సర్పంచ్ అరుణ్ కుమార్, మాజీ సర్పంచ్ రాజన్న, యం.పీ.టి.సి నామల శ్రీను, మాజీ యం.పీ.టి.సి కురువ ఈరన్న,వాల్మీకి రాఘవేంద్ర, మరియు గ్రామంలోని పెద్దలు పాల్గొన్నారు.

## త్రాగునీరు, డ్రైనేజీ సమస్య పరిష్కరించండి

### సిపిఎం పార్టీ మండల నాయకులు రామాంజనేయులు.



ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 22 ఆస్పరి మండలం గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలు పరిశీలించి స్థానిక సచివాలయం నందు పంచాయతి వెరిఫైయర్ అసిస్టెంట్ నాగరాజు స్థానిక సమస్య పరిష్కరించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు రామాంజనేయులు మాట్లాడుతూ గ్రామంలో మంచినీరు సమస్యను పరిశీలించాలని అదేవిధంగా డ్రైనేజీ లీకేజ్ పైపులను వెంటనే మార్చాలని వీధి సందడిలోన బ్లీచింగ్ పౌడర్ చల్లాలని డ్రైనేజీల్ని శుభ్రపరచాలని అదేవిధంగా ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఆందోళన కార్యక్రమం చేపడతాం ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు జీ రంగస్వామి డివైఎఫ్ఐ నాయకులు మండల కమిటీ సభ్యులు మధుసూదన్ రెడ్డి సిపిఎం పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# పీఎం ను వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఎమ్మెల్యే అడిగితే అవమానిస్తారా

**బివిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు**
**మారెళ్ల బోయ అంజి.**

ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 22 రాష్ట్రంలో బోయ వాల్మీకులు అన్ని రంగాలలో వెనకబడారని ఆలూరు ఎమ్మెల్యే ఈనెల 16వ తేదీన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ఎస్టీలను ఎస్టీ జాబితాలో చేర్చాలని వినతిపత్రం ఇస్తే ఆలూరు టిడిపి ఇన్చార్జి వైకుంఠ జ్యోతి అవమానిస్తారా అని బివిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మారెళ్ళ అంజి బోయ విమర్శించారు. బుధవారం పత్తికొండ పట్టణంలోనే బివిఎస్ కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించి వారు మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన ఉమ్మడి కర్నూలు జిల్లాలో జరిగిన సూపర్ జీఎస్టీ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వచ్చిన సందర్భంగా ఆలూరు ఎమ్మెల్యే వీరుపాక్షి బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చి రిజర్వేషన్ పునర్ధరణ చేయాలని వినత పత్రం ఇస్తే అది ఓర్చుకోలేని ఆలూరు టిడిపి ఇన్చార్జి వైకుంఠ జ్యోతి ఎమ్మెల్యే ను కించపరిచే విధంగా మాట్లాడుతూ మీకు హిందీ ఇంగ్లీషు విద్యాభ్యాసం లేనివాడివి మోడీ తో ఏ విధంగా మాట్లాడావని ఇష్టం వచ్చిన విధంగా మాట్లాడటం సమంజసం కాదని మండిపడ్డారు. వాల్మీకుల పక్షాన అంతో ఇంతో మాట్లాడుతున్న వాల్మీకి ఎమ్మెల్యేలను కించపరిస్తే సహించబోమని హెచ్చరించారు. కనీసం మీరు ఇన్చార్జి పదవిలో ఉండి మా వాల్మీకుల కోసం ఎప్పుడైనా ఆలోచించారా వాల్మీకులంటే ఎందుకు మీకు బాధ అని అన్నారు.ఆలూరు నియోజకవర్గంలో అత్యధికంగా వాల్మీకులను ఉండడం మార్చారా రాబోయే ఎన్నికలలో వాల్మీకులు సత్తా ఏంటో చాటి చెప్పి మీకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.ప్రజా ప్రతినిధిగా మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడటం మంచిదని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రాముడు. జిల్లా నాయకులు మహేందర్ నాయుడు, చక్రాల శ్రీను,వివి.నాయుడు,వీరన్న, చంద్ర, దేవయ్య,తదితరులు పాల్గొన్నారు.




## కోటి సంతకాల సేకరణ జయప్రదం చేయండి.

### వైసీపీ మండల అధ్యక్షుడు కొమ్మా మహేశ్వర్ రెడ్డి.



మహానంది, పల్లె వెలుగు రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైసీపీ మండల అధ్యక్షుడు కొమ్మా మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం తమ్మడపల్లె గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..పేదలకు, పేద విద్యార్థులకు ఉచిత వైద్యం, విద్య అవకాశాలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరించే ప్రయత్నాలను వైయస్ఆర్ సీపీ బలంగా వ్యతిరేకిస్తోందన్నారు.మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుతో, ప్రజల ఆరోగ్యం,విద్యను కాపాడే ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరించాలనే నిర?యానికి వ్యతిరేకంగా,ప్రతి వీధి స్థాయిలో అవగాహన కార్యక్రమంతో పాటు ఈ సంతకాల సేకరణ చేపట్టామని తెలిపారు. కూటమి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశైలంలో ఘనంగా ప్రారంభమైన కార్తీక మాసోత్సవాలు



## మల్లన్నకు కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

పల్లె వెలుగు శ్రీశైలం.... శ్రీశైలం మల్లన్న క్షేత్రంలో నేటి నుండి కార్తీక మసోత్సవాలు ఘనంగా ప్రారంభమైనయి నేటి నుండి నవంబర్ 21 వరకు కార్తీక మాసోత్సవాలు జరగనున్నాయి కార్తీక మసోత్సవాల ప్రారంభం కావడంతో వేకువజామనే భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి ఆలయం ఎదురుగల గంగాధర మండపం వద్ద అలానే క్షేత్రంలో పలు చోట్ల కార్తీక దీపాలు వెలిగించి కార్తీక నోములు నోచుకుంటున్నారు ఉదయం నుండే శ్రీస్వామి అమ్మవారి దర్శనం కోసం క్యూలైన్స్ క్యూ కంపార్టుమెంట్ లలో ఓం:నమశ్శివాయ పంచాక్షరి మంత్రాన్ని జపిస్తూ భక్తులు దర్శనార్థం బారులు తీరారు క్యూ కంపార్టుమెంట్ లలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఈవో శ్రీనివాసరావు ముందస్తు ఏర్పాట్లు చేశారు కార్తీకమాసం మొదటిరోజు కావడంతో స్వల్పంగా భక్తుల రద్దీ పెరిగింది దీనితో శ్రీస్వామి అమ్మవారి దర్శనానికి సుమారు 2 గంటల సమయం పడుతుంది అలానే క్యూలైన్స్ లో వేచి వుండే భక్తులకు అల్పాహారం,బిస్కెట్లు,పాలు, మంచినీరు అందిస్తున్నారు దేవస్థానం ఉద్యోగులకు కూడా కార్తీకమాసం ప్రత్యేక విధులు కూడా కేటాయించారు అయితే కార్తీకమాసంలో ప్రభుత్వ సెలవులు,కార్తీకపౌర? మి,శని,ఆది,సోమ,ఏకాదశి రోజులలో శ్రీస్వామివారి గరాలేయా,సామూహిక అభిషేకాలు రద్దు చేశామని శని,అది,సోమ ప్రభుత్వం సెలవులు,కార్తీక పౌర?మిలలో స్పర్శ దర్శనం రద్దు చేసి సాధారణ రోజులలో రోజుకు మూడు విడతలుగా స్పర్శ దర్శనాలు అందుబాటులో ఉంచామని ఈవో శ్రీనివాసరావు తెలిపారు........









పల్లె వెలుగు
గురువారం 23-10 -2025

# నిరక్షరాస్యులైన అభ్యసకులను అక్షరాస్యులుగా చేయడమే ఉల్లాస్ లక్ష్యం.






గడివేముల మండలం మహిళా సమైక్యలో ఉమ్మడి జిల్లాల అధికారుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం.. పల్లె వెలుగు దినపత్రిక గడివేముల నంద్యాల జిల్లా గడివేముల మండలం మహిళా సమైక్య నందు చదువు లేని వారికి అవగాహన కార్యక్రమం పై జిల్లా ఉన్నతాధికారుల సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమం పై అధికారులు మాట్లాడుతూ భారత ప్రభుత్వం ప్రారంభించిన ఒక కేంద్ర ప్రాయోజిత పథకం. ఇది జాతీయ విద్యా విధానం 2020కి అనుగుణంగా ఉంది మరియు ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా శాస్త్రం, ఆర్థిక మరియు డిజిటల్ అక్షరాస్యత, మరియు జీవన నైపుణ్యాలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

**పథకం యొక్క ముఖ్య లక్ష్యాలు:** ప్రాథమిక అక్షరాస్యత: 15 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వారికి చదవడం, రాయడం మరియు సంఖ్యా నైపుణ్యాలను అందించడం. జీవితకాల అభ్యాసం: అభ్యాసకులకు అవసరమైన జీవిత నైపుణ్యాలను అందించడం ద్వారా వారిని సమాజంలో ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడం. ల్ణ సాంకేతికత వినియోగం: దీక్షా పోర్టల్ మరియు ఉల్లాస్ మొబైల్ యాప్ వంటి సాధనాల ద్వారా ప్రాంతీయ భాషలలో విద్యను అందుబాటులోకి తీసుకురావడం. స్వఛ్ఛంద సేవ: స్వఛ్ఛంద ఉపాధ్యాయుల ద్వారా అభ్యాసకులను నమోదు చేయడం మరియు వారికి శిక్షణ ఇవ్వడం. **అమలు:** ఆర్థిక కాలం: ఈ పథకం 2022-2027 కాలానికి అమలు చేయబడుతుంది.

సర్వే మరియు నమోదు: అభ్యాసకులను మరియు స్వఛ్ఛంద ఉపాధ్యాయులను గుర్తించడానికి మరియు నమోదు చేయడానికి ఒక ఆన్‌లైన్ సర్వే యాప్‌ను ఉపయోగిస్తారు. **ధ్రువీకరణ:** అభ్యాసకులు మరియు స్వఛ్ఛంద ఉపాధ్యాయులకు ధ ృవపత్రాలను అందించడం ద్వారా వారిని ప్రోత్సహిస్తారుఅని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీడీ డ్వామా సూర్యనారాయణ ఉమ్మడి జిల్లా వయోజన విద్యా శాఖ డిడి చంద్రశేఖర్ రెడ్డి, నంద్యాల జిల్లా నోడల్ ఆఫీసర్ పి.వెంకట భాస్కర్ రెడ్డి, నంద్యాల జిల్లా పర్యవేక్షకులు శ్రీనివాస్,ప్రాజెక్టు గడివేముల మండలం సమైక్య పొదుపు లక్ష్మి ఎపిఎం జ్యోతి, క్లస్టర్ సీసీలు చెన్నయ్య, మహబూబి, అక్షర ఆంధ్ర వాలంటీర్లు అందరూ పాల్గొన్నారు.

# దొంగ ఓట్ల అధికారంలో బిజెపి మోడీ ప్రభుత్వం...





- ఓటు వద్దు బ్యాలెట్ పేపర్ ముద్దు - కాంగ్రెస్ పార్టీ.
- కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ...
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనంద్ రాజ్.

పెద్ద కడబూరు మండలం (పల్లె వెలుగు న్యూస్) అక్టోబర్ 22 :- మండల పరిధిలోని బస్టాండ్ ఆవరణంలో దొంగ ఓట్లతో గద్దెనెక్కిన బిజెపి పార్టీ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం గద్దె దిగేంత వరకు పోరాడుదాం అంటూ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నినాదాలు చేస్తూ స్థానిక బస్టాండ్ ఆవరణంలో నిరసన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అదినేత రాహుల్ గాంధీ మరియు ఏపీ సీసీ అధ్యక్షురాలు శ్రీమతి షర్మిల ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా పోరాడుదాం అంటూ చేపట్టే ప్రతి కార్యక్రమానికి విజయవంతం చేయాలని డిమాండ్ ప్రజలకు పిలుపనిచ్చారు.

ఈ సందరరేగా బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్ మురళీక ృష? దొర, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనంద్ రాజ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఓటు చోరీ గది చోడ్ అనే నినాదంతో దేశవ్యాప్తంగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కు ప్రజా మద్దతు ఉందని స్పష్టం చేశారు. అదేవిధంగా ఓటు చోరీ గది చోడ్ కార్యక్రమం విజయవంతం అయ్యేంతవరకు పోరాడుతూనే ఉంటామని వారు పేర్కొన్నారు. అలాగే అనంతరం వారు సంతకాల సేకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బార్సబ్ ఆంజనేయ ,

మైనార్టీ నాయకులు నసీర్, జైపాల్, యేసు రాజ్ , జానేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు...

# పోలీసు అమరవీరుల త్యాగాలను మరవద్దు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.





## జిల్లా ఎస్పీ ఆదేశాలతో అమరవీరుల ఇళ్లను సందర్శించిన పోలీసులు.

కర్నూలు పల్లె వెలుగు క్రైమ్ అక్టోబర్ పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు 1) హొలగుంద ఎస్సై దిలీప్ కుమార్ బుధవారం హెబ్బటం గ్రామంలో 2008 సంవత్సరంలో అమరుడైన బిఎస్ఎఫ్ జవాన్ బి రామాంజనేయులు గారికి నివాళులు అర్పించారు. 2) ఆర్ ఐ జావేద్ , ఆర్ఎస్ఐలు హుస్సేన్,మాదప్ప , సురేష్ రెడ్డి లు కర్నూలు లో కొండా రెడ్డి బురుజు దగ్గర ఉన్న పోలీస్ క్వార్టర్స్ లో అమరుడైన గన్ మెన్ రాముడు ఇంటిని, కర్నూల్ బీ క్యాంపు లో ఉన్న ఆర్ఎస్ఐ నరసింహులు ఇళ్లను సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారోత్సవాలలో ఈనెల 31 వరకు అమరుల గ్రామ సందర్శన, చర్చా వేదికలు, వక్త ృత్వపు పోటీలు, పోలీసు త్యాగాలు, పరాక్రమాల చిత్రాల ప్రదర్శన, ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, వైద్య శిబిరాలు, రక్తదానాలు, సెమినార్లు, సాంస్క ృతిక కార్యక్రమాలు, అక్టోబర్ 31 న సమైక్యతా దినం , యూనిట్ రన్, సాయంత్రం క్యాండిల్ ర్యాలీతో పోలీసు అమర వీరుల వారోత్సవాలు ముగియనున్నాయి. విధి నిర్వహణలో అసువులు బాసిన అమర వీరుల సేవలు, త్యాగాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యం అని , జిల్లా ప్రజలు, విద్యార్థులు ఈ వారోత్సవాలలో పాల్గొని, పోలీసు అమరుల సేవలను స్మరించుకోవాలని అందరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ కోరారు.

# కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా జన్మదిన వేడుకలు



## పిల్లలకు బహుమతులు అందజేసిన ,,,, ఎమ్మిగనూరు బిజెపి ఇన్చార్జి దేశాయ్ గురు రాజ్,,,,,,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 23 అమిత్ షా జన్మదినం సందర్భంగా ఎమ్మిగనూరులో అనాథ పిల్లలకు పండ్లు, పుస్తకాల పంపిణీ చేసిన దేశాయ్ నెట్వర్క్ అదినేత, ఆత్మ నిర్భర్ భారత్ సంకల్ప్ ఎమ్మిగనూరు మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్ గురు రాజ్ దేశాయ్ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అగ్రనేత, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా జన్మదిన వేడుకలను ఎమ్మిగనూరు పట్టణంలో స్థానిక బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా, పట్టణంలోని పూలే అంబేద్కర్ అనాథాశ్రమంలో ఉన్న పిల్లలకు పుస్తకాలు, పెన్నులు మరియు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన గురు రాజ్ దేశాయ్ మాట్లాడుతూ. అమిత్ షా 1964, అక్టోబర్ 22న జన్మించారని, ఆయన బీజేపీకి విశ్వసనీయ నాయకుడిగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆంతరంగికుడిగా పనిచేస్తున్నారని కొనియాడారు. పార్టీకి, ప్రజలకు సేవ చేస్తున్న కార్యకర్తలను గుర్తించి, వారికి ఉజ్వల భవిష్యత్తునిచ్చే ఒక మహత్తరమైన ఆయుధంలా అమిత్ షా ఉన్నారని ప్రశంసించారు. గతంలో ఆయన జాతీయ మాజీ అధ్యక్షులుగా కూడా పనిచేసి, ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశానికి కీలకమైన హోం శాఖ మంత్రిగా సేవలందిస్తున్న అమిత్ షా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, దేశానికి మరియు భారతీయ జనతా పార్టీకి మరిన్ని సేవలు అందించాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందరరేగా అనాథాశ్రమ విద్యార్థులకు అవసరమైన ఇతర సామగ్రిని కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఉప్పర చరన్, ఎమ్మిగనూరు మండలం ప్రధాన కార్యదర్శి కురువ బడే సాబ్, బిజెపి మహిళా మోర్చా నాయకురాలు పద్మావతి, 29వ వార్డు ఇంచార్జ్ గాజుల సురేంద్ర, ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షులు కల్లెల శివ, నందవరం మండలం ఆదిఆంధ్ర స్కూల్ చైర్మన్ శివ, మైనార్టీ నాయకులు సుభాన్ బాషా, సోషల్ మీడియా కన్వీనర్ దండు వీరేష్, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాలలో కనీస సౌకర్యాలు కల్పించండి

## గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి సిపిఎం నాయకులు.




ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 22 ఆస్పరి మండలం పుంటకలమర్రి. వలగోండ.సిపిఎం పార్టీ గ్రామ కమిటీలు ఆధ్వర్యంలో స్థానిక సమస్యను పరిష్కరించాలని. పంచాయతి కార్యదర్శి వెంకటేష్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతున్న వలగోండ సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి బి పురుషోత్తం మాట్లాడుతూ వలగోండ,పుంటకలమర్రి గ్రామాల్లో పరిశుభ్రత లేదు ఎక్కడ చూసినా మురుక్కునిరే ఉంది గ్రామాల్లో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి

**తాగునీటి సమస్య పరిష్కరించాలి** వలగోండ గ్రామంలో వంక దగ్గర బ్రిడ్జి ఏర్పాటు చేయాలి ఇప్పటికైనాప్రభుత్వ అధికారుల స్పందించి తక్షణమే గ్రామాల్లో స్థానిక సమస్యలు పరిష్కరించాలి అని వారన్నారు పాల్గొన్న సిపిఎం పార్టీ సభ్యులు పులికొండ. పుంటకలమర్రి గ్రామం డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు రామంజనేయులు క ృష? లక్ష్మన్న పాల్గొన్నారు.

# తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

## -జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల సూచన..



నెల్లూరు. పొదలకూరు. అక్టోబర్ 22పల్లెవెలుగు జిల్లా బ్యూరో నెల్లూరు జిల్లా లో కురుస్తున్న వర్షాలు (తుఫాన్ )కారణంగా జిల్లాలోని వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయని అధికారులతో పాటు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల సూచించారు. పొదలకూరు మండలంలోని నావూరుపల్లి పెద్దవాగు పొంగి నాలుగు గ్రామాలకు రాకపోకలు స్తంభించడంతో వాగు ఉద్ధ ృతిని బుధవారం సాయంత్రం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాలు తగ్గుముఖం పట్టి కాలువలు, వాగుల్లో నీటి ప్రవాహం తగ్గేవరకు రైతులు, ప్రజలు సాహశించి వాటిని దాటే ప్రయత్నం చేయరాదన్నారు. పెన్నా నది పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలు ముఖ్యంగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసులు, పొదలకూరు సిఐ ఏ శివరామక ృషా?రెడ్డి, ఎస్ఐ మహమ్మద్ హనీఫ్, పొదలకూరు పీఏసీఎస్ చైర్మన్ తలచీరు మస్తాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కార్తికం.. శివ స్వరూపం

## మండలంలోని శైవ క్షేత్రాలకు శోభ



పొదలకూరు, అక్టోబర్ 22 పల్లెవెలుగు జిల్లా బ్యూరో నెల్లూరు జిల్లా లో పోదలకూరు లో కార్తిక మాసం వచ్చిందంటే శివాలయాలు భక్తులతో కళకళాడుతుంటాయి. ఈ మాసాన్ని సాక్షాత్తూ పరమేశ్వరుడి స్వరూపంగా భావించి భక్తులు నెల రోజుల పాటు దీక్షతో పూజలు చేస్తారు. ఉపవాసాలు చేసి పార్వతీ పతిని అభిషేకాలతో కొలుస్తారు. ఆకాశ దీపాన్ని వెలగించి కుటుంబమంతటినీ చల్లగా చూడమని వేడుకుంటారు. నేటి నుంచి (బుధవారం )నుంచి కార్తిక మాసోత్సవం ప్రారంభమవడంతో పట్టణంలోని చోళులు కాలం నాటి శివాలయంతో పాటు, మండలంలోని దేగపూడి,పీజీ పట్నం, బిరదవోలు,చెన్నారెడ్డిపల్లి, విరువూరు, తాటిపర్తి, శైవ క్షేత్రాలు సుందరంగా ముస్తాబై భక్తులు పూజలందుకుంటాన్నారు.

# హెల్త్ మినిస్టర్ గారు జిల్లాలో ఆర్థిక ఆరోగ్య సేవలు మెరుగుపరచండి.....

## కిషోర్ గునుకుల- నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి, జనసేన పార్టీ

నెల్లూరు అక్టోబర్ 22 పల్లెవెలుగు జిల్లా బ్యూరో నెల్లూరు జిల్లా లో ఖరీఫ్ సీజన్లో దాదాపు 51 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించేందుకు పౌరసరఫరాల శాఖ నాదెండ్ల మనోహర్ గారు చర్యలు తీసుకుంటున్నారు ఖరీఫ్ సీజన్లో అనుకున్న దానికంటే ఎక్కువ దిగుబడి వచ్చింది రెండు రోజుల కిందుట ఈ విషయమై ప్రకటన ఇచ్చి ఉన్నారు. మన జిల్లా కే కాదు ప్రతి జిల్లా అన్నదాతలకి న్యాయం జరిగే విధంగా కూటమీ ప్రభుత్వం వ్యవహరిస్తుంది. వర్షాలు కురిసిన నేపథ్యంలో అనారోగ్యాల ప్రబలుతున్న సమయంలో చాలా వరకు పిహెచ్ఓలు సిబ్బంది కొరత అల్లాడుతున్నాయి.అనేక పీహెచ్ మందులు సరిగా రోగులకు అందక ఎక్స్పైరీ డేట్ మగ్గిపోయి ప్రజాధనం దుర్వినియోగపడుతుంది.ఎన్టీఆర్ ఆరోగ్య సేవ విషయంలో చాలా ప్రైవేటు హాస్పిటలకు బిల్లులు ఇంకా క్లియర్ చేయనందున వారికి ఆరోగ్య సేవలకు పేదలకు అందించలేని పరిస్థితి ఏర్పడింది .క్యాన్సర్ హాస్పటల్లో ఒకప్పుడు ఫ్రీగా మెడిసిన్ ఇచ్చేవారు వారి బిల్లులు సైతం క్లియర్ చేయక దాదాపుగా 35% ప్రజలు క్యాన్సర్ గురవుతున్న నేపథ్యంలో వారికి అందాల్సిన ఉచిత మందులు అందాలంటే ముందు ఉన్న బిల్లులు క్లియర్ చేయాల్సిన పరిస్థితి ఉంది. పెద్దపెద్ద యంత్రాలు అందుబాటులో ఉన్నప్పటికీ చిన్న చిన్న పరికరాలు తెప్పించేందుకు బడ్జెట్ లేక నెల్లూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో అనేక రకమైన పరీక్షలు పేదలకు దూరమవుతున్నాయి గమనించండి. ఇదే విషయాన్ని కలెక్టర్ గారికి విన్నవించి ఉన్నాము దయచేసి తగు చర్యలు తీసుకోగలరు...



పల్లె వెలుగు
గురువారం 23-10 -2025

# ప్రజలకు అందని ఆధార్ సేవలు..?



### - ఇబ్బందులు పడుతున్న మండల హెడ్ క్వార్టర్ గ్రామ ప్రజలు...
### - చాలా రోజులుగా నిలిచిపోయిన ఆధార్ సేవలు- పట్టించుకోని అధికారులు...

**పెద్దకడుబూరు మండలం ( పల్లె వెలుగు న్యూస్ ) అక్టోబర్ 22 :-** ప్రస్తుతం ప్రతీ చిన్నపనికి కూడా ఆధార్ అనసంధానం తప్పనిసరయింది. దీంతో పలువురు తమ ఆధార్ సేవల నిమిత్తం స్థానిక సచివాలయ కేంద్రాలకు వస్తూ ఉంటారు. అయితే చాలా రోజులుగా మండల హెడ్ క్వార్టర్ గ్రామమైన పెద్దకడుబూరులో ఆధార్ సేవలు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందిపడుతున్నారు. కొత్తగా ఆధార్ కార్డుల కోసం నమోదు చేసుకునేవారికీ, ఆధార్‌లో పలు మార్పులు చేసుకోవాలనే వారికి కష్టాలు మాత్రం తప్పడం లేదు. ఇక అత్యవసరం ఉన్న వారు ఇతర మండలాల పరిధిలో గల ఆధార్ కేంద్రాలకు వ్యయ ప్రయాసాలకోర్చి వెళ్లాల్సి వస్తున్నది. ఈ రోజుల్లో ప్రతీ పని ఆధార్ తో ముడిపడి ఉన్న విషయం విదేతమే. ఈ నేపథ్యంలో ఆధార్ కేంద్రాలలో సేవలందక వినియోగదారులకు సంబంధించిన పనులు వాయిదా పడుతున్నాయి. విద్యార్థులకు పరీక్షల సమయం, రైతులకు పంట రుణాలు, ప్రభుత్వం అందించు వివిధ సంక్షేమ పతకాల కొరకు, మరియు ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడం ఇలా అన్ని వర్గాల వారికి కూడా ఆధార్ సేవలకు కీలక సమయం కావడంతో ఆధార్ సేవలు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏదేమైనప్పటికి ఏదైనా ఆధార్ సేవలు అందించే సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్లు అందుబాటులో లేకపోతే... సమీప గ్రామంలో ఆధార్ సేవలు అందించే ఉద్యోగితో ప్రజలకు నిరంతరం ఆధార్ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఉన్నప్పటికీ, కలెక్టర్ ఆదేశాలను పక్కన పెట్టి మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామంలో ప్రజలకు కావాలసిన ఆధార్ సేవలను ఏమాత్రం అందించడం లేదని గ్రామ ప్రజలు వారి ఆవేదనను వ్యక్త పరిచారు. కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు, మార్పులు చేర్పుల కోసం ఆధార్ కార్డులు ఎంతో అవసరం ఉందని, మండలలో కేవలం రెండు మూడు గ్రామాలలో మాత్రమే సేవలు అందిస్తున్నారని, ఈ గ్రామాలలో ఆధార్ సేవల కోసం ప్రజలు వెళ్తే అక్కడి ఉద్యోగులు కూడా సెలవులలో ఉంటే దిక్కుతోచని స్థితిలో అక్కడి నుండి వెనుతిరిగి రావడం కూడా జరిగిందని మరికొంత మంది ప్రజలు వారి నిరాశను తెలిపారు. ఉన్నతాధికారులు వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూపి ప్రజలకు ఆధార్ సేవలందేలా చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామ ప్రజలు ఆశిస్తున్నారు. సచివాలయం ఉద్యోగుల బదిలీకి ముందు మండలంలో ఆధార్ సేవలు క్రమం తప్పకుండ అందేవని, అయితే కొన్ని నెలలుగా ఈ ఆధార్ సేవలు ప్రజలకు ఏమాత్రం అందడం లేదని స్థానిక




ప్రజలు వారి గోడును వ్యక్తం చేసారు... ఇప్పటికైనా ఆధార్ సేవలను ప్రతి గ్రామంలో కూడా ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని ఉన్నత అధికారులను గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేసారు...

**ఎంపీడీఓ ప్రభావతి దేవి వివరణ...** గ్రామ మండల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తప్పకుండ ఆధార్ సేవలందేలా తన వంతు ప్రయత్నం చేస్తానని స్థానిక ఎంపీడీఓ వివరించారు. ఆధార్ సేవల కోసమే ప్రత్యేకంగా ల్యాప్టాప్, మానిటర్, కమెరా, మల్టీ ఫింగర్ ప్రింట్ డివైస్, వైట్ స్క్రీ న్, ఫోకస్ లైట్, జీపీఎస్ డివైస్, ప్రొటెక్టర్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ప్రభుత్వం అందించిందని, కానీ ప్రస్తుతం కొన్ని పరికరాలు పనిచేయకుండా ఉన్నాయని, ప్రస్తుతం పెద్దకడుబూరు సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న డిజిటల్ అసిస్టెంట్ ప్రమోషన్ పై వేరే మండలానికి బదిలీ కావడం జరిగిందని అన్నారు. ప్రజలకు ఆధార్ సేవలు అందించుటకు ప్రత్యామ్నాయా చర్యలు తీసుకుంటామని, ప్రజలకు సేవాలందించేందుకు ప్రక్క గ్రామాలలో ఉన్నటువంటి డిజిటల్ అసిస్టెంట్ లతో ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేయిస్తామన్నారు...

## ఎస్ ఆర్ శంకరన్, ఐఏఎస్ జయంతి



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 23** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శిగా శంకరన్ దళిత, ఆదివాసీల సంక్షేమం, అభ్యున్నతి, అభివ ృద్ధికి బాటలు వేసేందుకు ఒక్క ఏడాదిలోనే 120కి పైగా జీవోలు జారీ చేశారు. 100కి పైగా ఉత్తర్వులు ఆయన సంతకంతోనే వెలువడ్డాయి. అందులో భాగంగానే హరిజన సంక్షేమ మంత్రిత్వ శాఖను సాంఘిక సంక్షేమ శాఖగా మార్చడానికి జీవో తెచ్చారు. ఆదివాసీల అభివ ృద్ధి కోసం ఐ.టి.డి.ఏ లను, సబ్ ప్లాన్లను ప్రవేశ పెట్టడంలోనూ ఆయనదే ముఖ్య పాత్ర. అణగార్చబడిన వర్గాల పిల్లల కోసం దాదాపు నలభై ఏళ్ల కిందట సాంఘిక సంక్షేమ పాఠశాలలను ఏర్పాటు చేయడానికి మార్గదర్శి. నాయకులు సుమాల రాజు సుమల అంతోని కలగట్ల రాజా రమేష్ కందనాతి సతీష్ కడివిల్ల ప్రసాద్ పాల్గొన్నారు

## మానుకోట జిల్లా ఎస్పీ సేవలు అభినందనీయం.

### నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్.
### హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో ఎస్పీకి ఘన సన్మానం.



**కేసముద్రం, అక్టోబర్ 22 పల్లె వెలుగు** మహబూబాబాద్ జిల్లాలో ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ సేవలు అభినందనీయమని జాతీయ మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీని మంగళపల్లి హుస్సేన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందరరేగా మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో సైనికులు ఎంత ముఖ్యమో, పోలీస్ వ్యవస్థ కూడా అంతే ముఖ్యమన్నారు. ఇటీవల జిల్లాలో రైతులకు యూరియా సమస్య ఉండొద్దనే ఉద్దేశంతో పోలీస్బి అధికారులను అప్రమత్తం చేసి ప్రజల ప్రాణాలు కాపాడడం, డ్రగ్స్ విషయంలో వారు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు గంధం లాలయ్య, మహబూబాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ పాక ధర్మేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ గండి మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా స్కూల్స్ తనిఖీ చేసిన తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ మెంబర్ సెక్రెటరీ

### జడ్జి చిలుక మారి పంచాక్షరి



**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి అక్టోబర్ 22** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్ళపల్లి మండలంలోని ఎం జె పి స్కూల్ అలాగే కస్తూర్బా స్కూల్ గ్రామపంచాయతీ భవనంలో విలేజ్ లీగల్ కేర్ సపోర్ట్ సెంటర్ను తనిఖీ చేయడం జరిగింది ఇందులో భాగంగా ఎం జె పి స్కూల్ ప్రిన్సిపాల్ అలాగే కస్తూర్బా స్కూల్ ప్రిన్సిపాల్ తో కలిసి వంటగదిలను డైనింగ్ హాల్స్ టాయిలెట్స్ టీచింగ్ పరిశీలించి అనంతరం పంచాక్షరి జడ్జిగారు మాట్లాడుతూ పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మంచి నాణ్యత మైన భోజనం అందించాలని మంచి చదువు బోధించాలని స్కూల్ ప్రిన్సిపాల్ లకు సూచించారు అలాగే విద్యార్థులతో మాట్లాడుతూ భవిష్యత్తులో మీరు ఏ లక్ష్యం కోసం చూస్తున్నారో ఆ లక్ష్యం అందే వరకు పిల్లలు ఉన్నతమైన చదువులు చదివి మీ లక్ష్యాన్ని చేరుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పి ఎల్ వి మంగళపల్లి శ్రీనివాస్ ఎస్ ఐ అశోక్ తదితరులు పాల్గొన్నారు



## కోటగుళ్ళ కార్తీక దీపోత్సవానికి నూనె క్యాన్ల వితరణ



**భూపాలపల్లి అక్టోబర్ 22 పల్లె వెలుగు ప్రతినిధి:** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో నవంబర్ 5న కార్తిక పౌర?మి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే దీపోత్సవానికి కార్తీక మాస ప్రారంభం తొలిరోజు బుధవారం గణపురం మండల కేంద్రానికి చెందిన మచ్చిక శంకరయ్య గౌడ్ కోమల దంపతులు వారి కుమారులైన అజయ్ కుమార్, అమల, కిరణ్ కుమార్, కావ్యశ్రీ రవికుమార్ అనిత అన్వేష్ శ్రీనిత లతో పాటు గణపురం వాస్తవ్యులు హైదరాబాద్ లో నివాసముంటున్న దూలం తిరుపతి గౌడ్ సంజన, వడ్లకొండ శ్రీకాంత్ గౌడ్, సాత్విక దంపతులు నూనె క్యాన్లను అందజేశారు. కార్తిక దీపోత్సవానికి నూనెను అందజేసిన దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపింది.



## అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఏవైఎస్ మండల అధ్యక్షుడు రాజేందర్ ఎంపిక

### స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్



**భూపాలపల్లి అక్టోబర్ 22 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లా గణపురం మండల కేంద్రానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు కు ఎంపికైనట్లు సూర్తీ సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవోస్ చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్ తెలిపారు. ఘన్ పూర్ మండల అంబేద్కర్ యువజన సంఘం లో మండల అధ్యక్షులుగా శనిగరపు రాజేందర్ గత 10 సంవత్సరాలుగా భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు సిద్ధాంతాలు ఆశలను కొనసాగిస్తూ మరియు కార్యక్రమాలను చేయడమే కాకుండా మ ృతుల కుటుంబాలకు సహాయ సహకారాలు అందించుతూ దళితులపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలు అవమానాలను మహిళలపై జరిగే హత్యలు, అత్యాచారాలపై ఖండిస్తూ వారికి అండగా నిలబడ్డారని అన్నారు వారు చేస్తున్న సేవలను గుర్తించి.ఈ అవార్డు అందించడం జరిగిందని రమేష్ చెప్పారు. అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఎంపికైన శనిగరపు రాజేందర్ కు నవంబర్ 5న సిటీ కల్చరల్ సెంటర్ ఆడిటోరియం ఆర్టీసీ క్రాస్ రోడ్ ముషీరాబాద్ హైదరాబాదు లో ఈ అవార్డు అందించడం జరుగుతుందని ఆకుల రమేష్ తెలిపారు. అంబేద్కర్ నేషనల్ అవార్డును ఎంపిక చేసిన వారికి సహకరించిన వారికి రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ ఆకస్మిక తనిఖీ



**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి అక్టోబర్ 22** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఆరోగ్యశాఖ అధికారి (%ణవీడఎూ%) డాక్టర్ మధుసూదన్ ఆకస్మిక తనిఖీ చేస్తూ ఆస్పత్రి హాజరు పట్టికను పరిశీలించినారు. ఆసుపత్రి ఉద్యోగులు సమయపాలన పాటించాలని తెలియజేసినారు. లేనిపక్షంలో శాఖపరమైన చర్యలు తీసుకోబడును అని తెలియజేసినారు. అదేవిధంగా ఆస్పత్రిలో లేబర్ రూమ్ ,ఆయుష్ రూమ్, యోగ రూమ్ ములను పరిశీలించినారు . అనంతరం మొగుళ్లపల్లి ఉప కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డ్స్ పరిశీలించినారు. వాక్సినేషన్ టిబి నోటిఫికేషన్ , సీజన్ వ్యాధుల గూర్చి అలాగే %చీజణ% తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగరాణి , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజేంద్రప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోటగుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ



**భూపాలపల్లి అక్టోబర్ 22 పల్లె వెలుగు ప్రతినిధి:** కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు గణపురం మండల కేంద్రానికి చెందిన తేలు రామచందర్ అరుణ దంపతుల కుమారుడైన మల్లికార్జున్ శ్రీలక్ష్మి దంపతుల కుమారుడు మన్విక్ తేజ్ జన్మదినం సందరరేగా బుధవారం దాన బస్తాలను అందజేశారు. ఈ సందరరేగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. గోశాల గోమాతలకు దానా బస్తాలను అందజేసిన దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపింది.

## ఛలో ఇందిరా పార్క్ విజయవంతం చేయాలి

### బీసీ జేఏసీ చేర్మెన్ పైడిపెల్లి రమేష్



**భూపాలపల్లి అక్టోబర్ 22 పల్లె వెలుగు ప్రతినిధి:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీసీ జేఏసీ ముక్యుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ జేఏసీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటి ఛైర్మెన్ పైడిపెల్లి రమేష్ మాట్లాడుతు జస్టిస్ ఈశ్వరయ్య, ఐఏఎస్ చిరంజీవులు, డా. విశారాధన్ మహారాజ్ నాయకత్వం లో జరుగుతున్న బీసీ రిజర్వేషన్ 42% బిల్లు ను 9షెడ్యూల్డ్ లో చేర్చాలని డిమాండ్ తో ఇందిరా పార్క్ జరుగుతున్న ధర్నా విజయవంతం చేయాలని జిల్లా లో ఉన్న బీసీ సంఘాల నాయకులకు,వివిధ కుల సంఘాల నాయకులు మరియు ఎస్టీ, యస్సి సంఘాల నాయకులకు విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమం లో బీసీ జేఏసీ వర్కింగ్ ఛైర్మెన్ గట్ల రాజన్న, కన్వీనర్లు జోగు బుచ్చన్న, కో కన్వీనర్లు బర్ల గట్టయ్య,క్యాతరాజు సాంబమూర్తి, అమ ృత అశోక్, కో ఆర్డినేటర్ శేఖర్ నాని కమిటి సభ్యులు తాటికంటి రవి కుమార్, కొండపర్తి ఇస్తారీ, యాదండ్ల గటయ్య, యూత్ నాయకులు పూర? యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# కార్తీక మాసం ప్రారంభం!

### తెలుగు రాష్ట్రాలలో కార్తిక దీపాలు
### మహిళలకు ప్రీతిపాత్రమైన మాసం

**నాగర్ కర్నూల్ ప్రతినిధి/ అక్టోబర్ 22 పల్లె వెలుగు:** తెలంగాణ రాష్ట్రంలో తెలుగు ప్రజలు శివ కేశవుకు మహిళలకు ఎంతో ప్రీతి పాత్రమైన మాసం కార్తీక మాసం బుధవారం నుంచి ప్రారంభం అయింది. విశిష్టమైన కార్తీక మాసంలో దీపారాధన చేయడం ద్వారా సర్వ పాపాలు హరించుకుపోతాయని ప్రజల నమ్మకం సూర్యోదయానికి ముందే గోదావరి నది స్థానం చేసి శివకేశవ పూజలు చేసిన వారికి విశిష్టమైన పుణ్యం లభిస్తుందని భక్తుల నమ్మకం.హిందూ సాంప్రదాయంలో కార్తీక మాసం అత్యంత పవిత్రమైన కాలంగా పరిగణించబడుతుంది. ఈ మాసం నేడు ప్రారంభమవు తోంది. కార్తీక నమో మాసః, న దేవం కేశవాత్పరం! న చ వేద సమం శాస్త్రం, న తీర్థం గంగాయాస్తమమ్!!అని స్కంద పురాణం లో పేర్కొనబడింది.

అంటే కార్తీక మాసానికి సమానమైన నెల లేదు, కేశవుడికి సమానమైన దేవుడు లేడు, వేదాలకు సమానమైన శాస్త్రం లేదు, గంగకు సమానమైన తీర్థం లేదు అని అర్థం. ఈ మాసం శివకేశవులిద్దరికీ ప్రీతికర మైన కాలంగా ఉండటంతో, భక్తులు శివాలయాలు, విష? ఆలయాలను దర్శించడానికి, దీపాలు వెలిగించడానికి, వ్రతాలు ఆచరించడానికి ముందుంటారు. కార్తీక మాసం ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే సమయం. ఈ కాలంలో శివుడు, కేశవుడు ఇద్దరినీ పూజించడం ద్వారా జన్మజన్మాంతర పాపాలు నశిస్తాయని పురాణాలు చెబుతున్నాయి. భక్తులు తెల్లవారుజామున నదీ స్నానం చేయడం, దీపారాధన, రుద్రాభిషేకం, తులసి పూజ, విష? సహస్రనామ పారాయణం వంటి ఆచారాలను పాటిస్తారు. ముఖ్యంగా కార్తీక దీపం వెలిగించడం అత్యంత పుణ్యప్రదమని పండితులు సూచిస్తున్నారు. ఈ నెలలో ఉపవాసం, ధ్యానం, భజనల ద్వారా ఆత్మశుద్ధి సాధించవచ్చని విశ్వాసం ఉంది.కార్తీక మాసంలో పూజలు, దానాలు, ఉపవాసాలు చేయడం ద్వారా భక్తుడికి అఖండ పుణ్యం లభిస్తుంది. ఈ నెలలో గంగా స్నానం, అన్నదానం, వస్త్రదానం, గోదానం వంటివి శివకేశవు ల క ృపను పొందడానికి మార్గంగా పరిగణించబడ తాయి. ప్రతి ఇంట్లో దీపాలు వెలిగించి, తులసి కోట వద్ద దీపారాధన చేయడం భక్తి శ్రద్ధకు సూచిక. ఈ పవిత్ర మాసంలో ప్రతి భక్తుడు తన ఆత్మను దేవుని సన్నిధిలో లయపరచుకునే అవకాశం కలుగుతుంది. అందుకే కార్తీకం భక్తి, శాంతి, పుణ్యానికి ప్రతీకగా నిలిచే ఆధ్యాత్మిక యాత్రగా భావించబడుతోంది. ఈరోజు నుండి మన సంస్కృతి ప్రకారం ఆకాశదీపం పెట్టడం ఒక ప్రత్యేకత శివ కేశవులకి ఎంతో ప్రియమైన ఈ మాసం ప్రారంభం కాగానే ఎక్కడ చూసినా దేవాలయాల్లో ధ్వజస్తంభానికి ఆకాశదీపం వేలాడదీస్తుంటారు. చిన్నచిన్న రంధ్రాలు చేయబడిన ఒక గుండ్రని ఇత్తడి పాత్రలో నూనె పోసి ఈ దీపాన్ని వెలిగిస్తారు. ఆకాశదీపం పిత ృదేవతలకు మార్గాన్ని చూపుతుంది థర్డ్ సహాయంతో ఈ పాత్రను పైకి పంపించి ధ్వజస్తంపై భాగంలో వేలాడదీస్తారు. అంతేకాక ఆకాశ మార్గాన ప్రయాణించే పిత ృదేవతల కోసమని కార్తీక పురాణం చెబుతుంది. కార్తీక శుద్ధ పార్టీ నుంచి పిత ృదేవతలంతా ఆకాశ మార్గన తమ తమ లోకాలకు ప్రయాణం చేస్తుంటారని పురాణాలు ప్రకారం తెలుస్తుంది. ఈ సమయంలో వారి తోవ సరిగ్గా కనిపించే కోసం ఆకాశ దీపాన్ని వెలిగిస్తుంటారని పురోహితులు అంటున్నారు. ఆకాశదీపం శివకేశవుల తేజస్సు జగత్ కు అందిస్తుంది. ఆకాశదీపంలో మరో ముఖ్యమైన ఉద్దేశ్యం శివకేశవుల శక్తితో ఈ దీపం



ధ్వజస్తంభం పై నుండి జగత్తుకు అంత వెలుగునిస్తుంది. ఆకాశదీపం ప్రత్యేకత ఒకసారి చూస్తే ఈ దీపాన్ని దర్శించుకుని నమస్కరించుకున్న ప్రతి ఒక్కరికి పుణ్య ప్రాప్తి కలుగుతుందని మనలో అజ్ఞాన అవివేకాలు తొలగిపోతాయని అంతేకాకుండా పిత ృదేవతలు కూడా సంత ృష్టులవుతారని దేవాలయాలలోనే కాకుండా ప్రతి ఇంట్లో కూడా ఆకాశదీపం వెలిగించుకుంటూ నియమనిష్టలతో కార్తీకమాసాన్ని జరుపుకుంటారు. కార్తీక మాసం పూర్తయ్యే వరకు ప్రతి ఇంట్లో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించుకుంటూ తెల్లవారుజామున నాలుగు గంటలకే దేవాలయాలలో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించుకోవడం ఆనవాతిగా వస్తుంది.

## 42% బిసి రిజర్వేషన్ సాధన సమితి



**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి అక్టోబర్ 22** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్ళపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 24 తారీకు జరగబోయే మహాధర్న కార్యక్రమం కరపత్రలు ఆవిష్కరించుకోవడం జరిగింది ఈ ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు మంద రమేష్ హాజరై మాట్లాడుతూ మేమెంతో మాకంత వాటా మా అధికారం మాకే ఇస్కా, ఇజ్జత్, హుకుం కొరకు పోరాడే సమయం ఆసన్నమైందని బీసీ అన్ని కులాల మరియు అన్ని రాజకీయ పార్టీలలో ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . , ఈ కార్యక్రమంలో మండల నాయకులు బండారికుమార్, దూడపాక శ్రీక ృష? తదితరులు పాల్గొన్నారు

## నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశం




**నాగర్ కర్నూల్ ప్రతినిధి అక్టోబర్ 22, ( పల్లె వెలుగు ) :** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు ఎక్సైజ్, పురావస్తుశాఖ మంత్రి జూపల్లి క ృషా?రావు గారు సమీక్ష నిర్వహించడం జరిగింది. భూభారతి రైతు సదస్సుల్లో వచ్చిన వినతుల పరిష్కారం, ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, ఇనాం భూముల పరిష్కారం మరియు రెవెన్యూ అంశాలపై అధికారులు, ప్రజాప్రతినిధులతో చర్చించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో నిర్వహించిన సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల్లో ఏవైనా తిరస్కరించాల్సి వస్తే నిశిత పరిశీలన చేసి నిర?యం తీసుకోవాలని అధికారులకు సూచించారు. వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. వచ్చిన దరఖాస్తుల్లో ప్రధాన సమస్యలపై చర్చించి నవంబర్ 30 లోగా దరఖాస్తులను పరిశీలించాలని ఆదేశించారు. భూసమస్యల పరిష్కారానికి రైతులు కోర్టుల చుట్టూ తిరగకుండా రెవెన్యూ కార్యాలయాల్లోనే పరిష్కారానికి అవకాశం కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజల వద్దకే అధికారులు వచ్చి భూ సమస్యలు పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు తహసీల్దార్లు ఉదయం 8 గంటలకే గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించురు. నవంబర్ 1 నుండి నవంబర్ 30 నాటికి ఈ ప్రక్రియ పూర్తిచేయాలని నిర్దేశించారు.. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భదవత్ సంతోష్ గారు, కల్వకుర్తి ఎమ్మెల్యే కాసిరెడ్డి నారాయణ రెడ్డి గారు, జిల్లా ఎస్పి వైభవ్ గైక్వాడ్ గారు, డి ఎఫ్ ఓ రోహిత్ గోపిడి గారు మరియు ఉన్నతాధికారులు పాల్గొన్నారు..




## ఆలయ అభివృద్ధికి నగదు అందజేత

### రామాలయంలోకార్తీక మాస ఉత్సవాలు ప్రారంభం
### ఆకాశదీపం ప్రారంభించిన ఆలయ కమిటీ భక్తులు



**భూపాలపల్లి అక్టోబర్ 22 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో కార్తీకమాసంలో భాగంగా మొదటి రోజు ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.పూజా కార్యక్రమంలో భాగంగా బుధవారం గణపురం మండల కేంద్రానికి చెందిన మచ్చిక కోమల శంకర్ గౌడ్ కుమారులు ఆలయ అభివ ృద్ధికి 10.016 రూపాయలను ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ కి అందజేయడం జరిగింది.అదేవిధంగా ఆలయంలో కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు ఆకాశదీపోత్సవం ప్రారంభించడం జరిగింది.ఈ పూజా కార్యక్రమంలో కట్కూరి సరోజన రాజయ్య దంపతులు వారి కుమారులు కట్కూరి దీప్తి అన్వేష్ దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.పూజానంతరం వారు కార్తీక మాస నెల రోజులు పాటు ఆలయంలో ఆకాశ దీపానికి గాను నూనెను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బందారు శంకర్,మూలా శ్రీనివాస్ గౌడ్,గోరంట్ల రాజయ్య,మాదాసు అర్జున్,మాదాసు మొగిలి,బూర రాజగోపాల్,మోటపోతుల రాజన్న గౌడ్,పాండవుల భద్రయ్య,దయ్యాల భద్రయ్య,ఉయ్యాల బిక్షపతి పాల్గొన్నారు.



## గిరిజన తండా టు..
## ఆసియా క్రీడల వరకు ప్రయాణం.






**వెల్దండ, అక్టోబర్ 22, పల్లె వెలుగు దినపత్రిక:** వెల్దండ మండల పరిధిలోని నగారగడ్డ తండాకు చెందిన కొర్ర లక్ష్మణ్ నాయక్ ఆసియా క్రీడలకు అంతర్జాతీయ స్థాయిలో కోచ్ స్థాయికి ఎదిగాడు. గిరిజన మారుమూల తండాలో పేద కుటుంబంలో పుట్టి బాల్యం లో కూలీగా, మరియు హోటల్లో పనిచేస్తూ .. చదువుకోవాలని బలమైన కోరికతో బాలానగర్ లోని ఒక రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుకున్నాడు. అక్కడ ఫిజికల్ ట్రైనింగ్ ఉపాధ్యాయుల నుండి శిక్షణ పొందాడు. ఆయన ప్రోత్సాహంతో అథ్లెటిక్స్ లో పాల్గొనడం ప్రారంభించాడు. జిల్లా మరియు రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో అనేక పతకాలు సాధించాడు. హైదరాబాద్ స్పోర్ట్స్ అకాడమీలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎస్ ఏ ఐ) కోచ్ రమేష్ సార్ లక్ష్మణ్ నాయక్ ప్రతిభను గుర్తించి ప్రోత్సహించారు. అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్లో ఐదు జాతీయస్థాయి పతకాలను గెలుచుకున్నారు. బహ్రెయిన్ (గోల్ఫ్ కంట్రీ) లో అక్టోబర్ 23 నుండి 26 జరిగిన మూడవ ఆసియా యూత్ గేమ్స్ లో భారత జట్టుకు కోచ్ గా విధులు నిర్వహించారు. ఇతని సారథ్యంలో క్రీడాకారుడు అనేక పతకాలు గెలుచుకున్నారు. వారిలో జీవన్ జీ దీప్తి అర్జున అవార్డు గ్రహీత %c% మరియు పారా ఒలంపిక్స్ కాంస్య పతక విజేత అగసర నందిని ఆసియన్ గేమ్స్ కాంస్య విజేత, దండి జ్యోతిక శ్రీ , బి అకిరానంద పారా వరల్డ్ గ్రాండ్ ఫిక్స్ బంగారు పతక విజేత ఇలా తన శిక్షణలో అనేకమంది క్రీడాకారులను తయారు చేస్తూ గ్రామీణ యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. తమ్ముడే కాదు అన్న కూడా ఘనుడే .. కొర్ర రాము నాయక్ 40 సార్లు జాతీయస్థాయి క్రీడలలో పాల్గొని 20 సార్లు పతకాలు సాధించారు.

## ఘనంగా స్వేరోస్ డే వేడుకలు :
## కల్వకుర్తి డివిజన్ అధ్యక్షులు వట్టేపు కిషోర్

**నాగర్ కర్నూల్ ప్రతినిధి అక్టోబర్ 22, ( పల్లె వెలుగు ) :** కల్వకుర్తి పట్టణంలో కల్వకుర్తి డివిజన్ స్వేరో అధ్యక్షులు వట్టేపు కిషోర్ అధ్యర్యంలో %=ఐ% గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో స్వేరోస్ డే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్వేరోస్ నాయకులు మాట్లాడుతూ ఆయన దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల అభివ ృద్ధి కోసం నిరంతరం పోరాడిన సేవామూర్తి,ఆయన దూరద ృష్టి, సేవా తపనతోనే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో గురుకుల విద్యా వ్యవస్థ ప్రారంభించి, విద్య ద్వారానే పేద పిల్లల జీవితాలు మారుతాయని విశ్వసించిన శంకరన్ గారి ఆలోచనల నుండి జన్మించింది ఈ మహత్తర స్వేరో వ్యవస్థ. అలాంటి మహానుభావుడు ప్రారంభించిన ఆ గురుకుల వ్యవస్థ నుంచే పుట్టిన స్ఫూర్తిదాయక సంస్థే స్వేరోస్ నెట్వర్క్ అందుకే ఈ రోజు, ఎస్.ఆర్. శంకరన్ గారి జన్మదినం అక్టోబర్ 22 రోజునే మనం స్వేరోస్ ఆవిరావే దినోత్సవంగా జరుపుకుంటున్నాం అని సమావేశం తదనంతరం ఎమర్జోఆఫీసు దగ్గర %ా=% శంకరన్ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి నివాళు లర్పించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వచ్చిన సీనియర్ నాయకులు దుబ్బ నాగేష్ , భీమయ్య , మరియు వెల్దండ మండల స్వేరోస్ నాయకులు జంగిలి నిరంజన్, వంగూరు స్వేరోస్ నాయకులు మల్లేశ్ ,స్వేరోస్ ఫౌండేషన్ మెంబర్ అశ్విన్ కుమార్ , డివిజన్ మాజీ అధ్యక్షులు ముత్యాల రమేష్, జిల్లెల మాజీ ఉప సర్పంచ్ గుమ్మకొండ రాజు, బిఆర్ఎస్వి నాయకులు దారమోని గణేష్, స్వేరోస్ నాయకులు, వార్డవత్ క ృష?,వట్టేపు గణేష్, బుదుమ పాండు,అల్లుడు క ృష? తదితరులు పాల్గొన్నారు




# కాకతీయుల కళా వైభవంకు నిలువెత్తు నిదర్శనం రామప్ప



### - ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్ ,
### - పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా
### - ప్రపంచ యునెస్కో గుర్తింపుపొందిన రామప్ప దేవాలయాన్నిసందర్శించారు

**ములుగు జిల్లా ప్రతినిధి, వెంకటాపూర్( రామప్ప) అక్టోబర్ 22** వరంగల్ కాకతీయుల కళా సంపదను వీక్షించడానికి రెండు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్ దంపతులు , పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా దంపతులు హన్మకొండ , నక్షలగుట్టలోని హరిత కాకతీయ హోటల్ కు విచ్చేసినారు . ముందుగా వారికి ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ ఆపరేషన్ టి . మధుసూదన్ పుష్ప గుచ్చముతో ఆహ్వానం పలికారు . అనంతరం ములుగు జిల్లాలోని వెంకటపురంలోని పాలంపేట గ్రామములోని రామప్ప దేవాలయాన్నిఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్ దంపతులు , పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా దంపతులు సందర్శించారు . ముందుగా రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం పూజారులు వారిచే శ్రీ రామలింగేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం గైడ్ రామప్ప చరిత్రను వివరించారు . చైర్మన్ ఇరువురు మాట్లాడుతూ చా రిత్రక, సంస్క ృతి సంప్రదాయాలు అలనాటి వైభవాన్ని కళాత్మక శిల్పాలతో కళ్లకు కట్టినట్లు నిర్మించారని అన్నారు . ఈ అదుకే కట్టడానికి యునెస్కో గౌరవం దక్కిందని ఈ సందర్భంగా తెలిపారు . రాతిపై చెక్కిన ఇక్కడి శిల్పాల్లో జీవకళ ఉట్టిపడుతోందని పేర్కొన్నారు . సంస్క ృతి, సంప్రదాయాలు, జీవన విధానం, సాంకేతిక పరిజ్ఞానం ఇతిహాసాలు చరిత్ర ఇలా ఎన్నో అంశాలు ఇమిడి ఉన్నాయని చెప్పారు. జీవకళ ఉట్టిపడే ఇక్కడి శిల్పకళాక ృతుల సౌందర్యానికి మంత్రముగ్ధులు కావాల్సిందే అని కితాబు



నిచ్చారు . రాతి స్తంభాలకు సన్నని ధారం, వెంట్రుక పట్టే రంధ్రాలు ఉండటం విశేషమని అన్నారు . ఆలయం అంతా చీకటిగా ఉన్నా గర్భగుడిలోని రామలింగేశ్వరుడి (శివలింగం) వద్ద వెలుతురు ఉంటుందని గైడ్ వివరించారని చెప్పారు . రామప్ప చెరువులో బోటులో విహరిస్తూ ప్రక ృతి అందాలను ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ డి .ఈ లు సదానందం , భాస్కర్, ఏ ఎస్ కళ్యాణ్ శేఖర్ ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు .



# నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పోటీలో బీసీ నాయకుడు



## ప్రజా డాక్టర్ కు అవకాశం ఇవ్వాలి జిల్లాలో బలమైన బీసీ నాయకుడుగా " పగిడాల" పట్టాభిషేకం కోసం" పగిడాల" ఎదురుచూపు

**నాగర్ కర్నూల్ ప్రతినిధి అక్టోబర్ 22, ( పల్లె వెలుగు )** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీని పూర్తిస్థాయిలో పటిష్టం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఆ పార్టీ జాతీయ స్థాయి నాయకుల ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ను నియమించడానికి శరవేగంగా అడుగులు ముందుకు వేస్తున్న సందరరేలో నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి డిసిసి పోటీలో బలమైన బీసీ నాయకుడు ఆశిస్తున్నాడు. రాష్ట్రవ్యాప్తంగా ఈ మధ్యకాలంలో బీసీ నినాదం రోజురోజుకు బలోపేతం అవుతున్న నేపథ్యంలో మరోపక్క రాష్ట్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీని స్థాపించిన తీన్మార్ మల్లన్న నేత ృత్వంలో బీసీలను జాగ ృతం చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు సార్వత్రిక ఎన్నికల్లో బీసీలకు రాజ్యాధికారం దక్కాలని ఇంతకాలం రెడ్లు, దొరలు, బీసీలను రాజకీయంగా అణచివేసిన విషయంపై బీసీ సంఘాల నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు బీసీ నినాదం బలంగా వినిపిస్తున్నారు. మరోపక్క 42% స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని గత అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్ లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశం తెరపైకి తేవడం ఈ మధ్యకాలంలో రిజర్వేషన్ల అంశంలో న్యాయస్థానం జోక్యం చేసుకొని స్టే విధించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్ద ఎదురు దెబ్బ తాకింది. అయినప్పటికీ ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలో జిల్లా అధ్యక్ష పదవులను పార్టీ చేస్తున్న ఆ పార్టీ బీసీలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవులను ఇవ్వాలని బలంగా డిమాండ్ వినిపిస్తుంది. కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రజా డాక్టర్ గా ప్రజలకు ఉచిత సేవలు అందిస్తూ సుదీరకాలం ఆ ప్రాంతంలో పగిడాల రూరల్ డెవలప్మెంట్ సొసైటీ పేరుతో ఆసుపత్రిని నెలకొల్పి మహిళలకు వివిధ రకాల ఆపరేషన్లను ఉచితంగా నిర్వహించి ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న ప్రజా డాక్టర్ గా బీసీ నాయకుడిగా పగిడాల శ్రీనివాసరెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్నారు. ఎంతో కాలం నుంచి వైద్య సేవలు అందిస్తూ మరోపక్క రాజకీయాలలో ఆయన కీలక నాయకుడిగా నాగర్ కర్నూల్ జిల్లాలో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో పేరు ప్రతిష్టలు పొందారు. బీసీల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే త్వరలో నియమిస్తున్న డిసిసి అధ్యక్ష పదవులను బీసీలకు ఇవ్వాలని అందులో ముఖ్యంగా నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియమించాలని అత్యధిక జనాభా కలిగిన బీసీ సామాజిక వర్గంలోని అనేక కులాలు ముఖ్యంగా ముదిరాజు వంశానికి చెందిన పగిడాల శ్రీనివాసరెడ్డి ఈ ప్రాంతంలో బీసీ జనాభాలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులు ఈ జిల్లాలో ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత మంత్రి జూపల్లి క ృషా?రావు గెలుపు కోసం ఆయన నిర్విరామంగా క ృషిచేసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కీలకపాత్ర పోషించారు. అదేవిధంగా వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో అక్కడి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే తూ డి మేఘా రెడ్డి గెలుపు కోసం ఆయన శక్తి వంచన లేకుండా క ృషిచేసి ఇద్దరు ఎమ్మెల్యేల గెలుపులో ఆయన పాత్ర వెలకట్ట లేనిది. వనపర్తి, నాగర్ కర్నూల్ కొల్లాపూర్, నియోజకవర్గాలలో పగిడాల శ్రీనివాస్ రెడ్డికి ప్రజల్లో బలమైన పట్టు క్యాడర్ ఉంది. బహుజన నాయకుడుగా బీసీ ముద్దుబిడ్డగా రాజకీయాల్లో ఎంతో కాలం నుంచి పనిచేసిన కూడా ఆయన ఎదుగుదలను ఎదగకుండా ఇంతకాలం పాటు అణచివేశారని బీసీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా నిబద్ధతతో నిజాయితీగా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవలు అందించే నాయకుడిగా పగిడాల శ్రీనివాసరెడ్డికి ఎంతో పేరు ఉంది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల, నారాయణపేట, తో పాటు మహబూబ్ నగర్ మొత్తం ఐదు జిల్లాలు ఉన్నాయి. ఈ ఐదు జిల్లాల్లో బీసీలకు కచ్చితంగా మూడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవులు ఇవ్వాలని అప్పుడే కాంగ్రెస్ చిత్తశుద్ధి నిజాయితీ బయటపడుతుందని బీసీల పైన కపట ప్రేమ చూపిస్తున్న కాంగ్రెస్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవులలో ఎంతమంది బీసీలకు అవకాశం కల్పిస్తుందో తొందరలోనే తెలిసిపోతుంది. కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఇంతకాలం అగ్రవరా?లకు చెందిన రెడ్లు , దొరలు ఎమ్మెల్యేలుగా మంత్రులుగా ప్రాతినిధ్యం వహిస్తూ వస్తున్నారు. మంత్రి జూపల్లి క ృషా?రావు గెలుపు కోసం క ృషి చేసిన బలమైన బీసీ నాయకుని నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షుడుగా ప్రజా డాక్టర్ పగిడాల శ్రీనివాస్ రెడ్డిని ఎంపిక చేసి చిత్తశుద్ధి చాటుకోవాలని ఆ జిల్లాలోని ప్రజలు కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. బలమైన డిమాండ్ ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ మోసం చేస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు సార్వత్రిక ఎన్నికల్లో నాగర్ కర్నూల్ జిల్లాతో పాటు వనపర్తి జిల్లాల్లో కూడా ఆయన ప్రభావం కాంగ్రెస్ పార్టీపై పెద్ద మొత్తంలో ఉంటుందని తెలుస్తుంది. నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా బీసీ నాయకుడు పగిడాల శ్రీనివాస్ రెడ్డిని నియమిస్తే ఈ జిల్లా ఉమ్మడి జిల్లాలోని అతిపెద్ద జిల్లాగా అవతరించింది. ఈ జిల్లాలో కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి, నాగర్ కర్నూల్ నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈ జిల్లా అతిపెద్ద జిల్లా బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకునికి డిసిసి బాధితులు ఇస్తే నాలుగు నియోజకవర్గాలలో కాంగ్రెస్ కంచుకోటగా రాబోయే స్థానిక ఎన్నికలు సార్వత్రిక ఎన్నికల్లో విజయం అనివార్యమని చెప్పవచ్చు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం జిల్లా అధ్యక్షుల పదవుల ఎంపికలో జల్లెడ పడుతూ పార్టీలో కొత్త వ్యక్తులకు అవకాశం ఇవ్వాలని నిర?యించినట్లు తెలుస్తుంది. అందులో బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకులకు ప్రాధాన్యత ఉంటుందని ఆ పార్టీ జాతీయస్థాయి రాష్ట్ర స్థాయి నాయకులు ప్రకటించారు. అనుకున్నట్లే జరిగితే నాగర్ కర్నూల్ డిసిసి అధ్యక్షుడిగా శ్రీనివాసరెడ్డి ఎన్నిక కావడం ఖా యం అని చెప్పవచ్చు ముందే రాష్ట్రంలో బీసీ నినాదం రోజురోజుకు బలపడుతుంది ఈ నేపథ్యంలో బీసీల పట్ల కాంగ్రెస్ వైఖరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఎంపికలో తేటతెల్లం కానుంది.

# నిలిచిన కెనరా బ్యాంక్ సేవలు..!




**వెల్దండ, అక్టోబర్ 22, పల్లె వెలుగు దినపత్రిక:** మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో గల కెనరా బ్యాంక్ బ్యాంకింగ్ సేవలు నిలిచిపోయాయి. కరెంట్ సరఫరా లేకపోవడంతో కంప్యూటర్లు పనిచేయక ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్యాంకు సేవలకు సరిపడ జనరేటర్ లేకపోవడంతో చివరికి డబ్బు కౌంటింగ్ చేయడానికి సైతం కౌంటింగ్ మిషన్ పనిచేయడం లేదు. కరెంటు సరఫరా నిలిచిపోవడంతో ఖాతాదారులతో పాటు బ్యాంకు సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే గోల్డ్ లోన్స్ కోసం రోజులు తరబడి బ్యాంకుల వద్ద పడికాపులు కాయాల్సివస్తుందని ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకు అధికారులు తక్షణమే స్పందించి బ్యాంకు సేవలకు కావాల్సిన సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఖాతాదారులు డిమాండ్ చేస్తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై నాయకులలో మళ్ళీ ఉత్కంఠ..!




**వెల్దండ అక్టోబర్ 22, పల్లె వెలుగు దినపత్రిక:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 23 న రాష్ట్ర కేబినెట్లో స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర మంత్రివర్గం ఏదో ఒక నిర?యం తీసుకునే అవకాశం ఉన్నందున నాయకులలో మళ్ళీ ఉత్కంఠ మొదలైంది. ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తామనేది రెండు వారాల్లో చెప్తామని హైకోర్టుకు ఈనెల 17 న ప్రభుత్వం నిర?యించిన గడువు తెలిసిందే. సర్కారు స్థానిక ఎన్నికలకు సిద్ధమవుతుంది. వచ్చే నెలలో మళ్లీ ఎన్నికల షెడ్యూల్ జారీ అయ్యే అవకాశం ఉంది. ఇందుకోసం ఈనెల 23 న జరగనున్న కేబినెట్ మీటింగ్ కీలకమైనది. ఎన్నికలలో పోటీ చేసేందుకు ఏర్పాటు చేసుకున్న నాయకులు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో మొత్తం 20 జెడ్పిటిసి, 214 ఎంపీటీసీ, 460 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. మండలంలో 11 ఎంపీటీసీ స్థానాలు, 1 జడ్పిటిసి స్థానం, 32 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అధికార పార్టీ కాంగ్రెస్ లో ఎంపీటీసీ ,జెడ్పీటీసీ అభ్యర్థులను ఖరారు చేసినట్టు గుసగుసలు కార్యకర్తలలో మొదలయ్యాయి.

# నిరుపేదల సొంతింటి కల నెరవేరుస్తున్నాం.. ఎమ్మెల్యే కసిరెడ్డి



**తలకొండపల్లి ,అక్టోబర్ 22 ,పల్లె వెలుగు దినపత్రిక:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మంజూరైన లబ్ధిదారుల తో కలిసి ఇంటి నిర్మాణ పనులకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి భూమి పూజ చేశారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు నిరుపేదలకు సొంతింటి కలలు సహకారం చేస్తున్నామని చెప్పారు. తలకొండపల్లి మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేశారు. లబ్ధిదారులు సకాలంలో ఇళ్లను పూర్తి చేసి ప్రభుత్వం అందిస్తున్న రూ. 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం పొందాలని కోరారు.

# యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప మండపం గుంతల రోడ్లతో స్వాగతం







**- ములుగు జిల్లా కేంద్రం నుండి రామప్ప దేవాలయం 15 కిలోమీటర్ల**

**- పది కిలోమీటర్లు రహదారి గుంతలతో అధ్వాన్నంగా ఉంది.**

**- రామప్ప దేవాలయాన్ని సందర్శించడానికి ఇబ్బంది పడుతున్న భక్తులు, పర్యాటకులు**

**ములుగు జిల్లా ప్రతినిధి, వెంకటాపూర్ (రామప్ప) అక్టోబర్ 22( పల్లె వెలుగు )** రాష్ట్రంలో ములుగు జిల్లా పర్యాటకపరంగా అభివ ృద్ధి పథంలో దూసుకు వెళ్తుంటే జిల్లాలో ప్రధాన జాతీయ రహదారి 163 ఆనుకొని ఉన్న ఇంచర్ల జంగాలపల్లి క్రాస్ రోడ్ నుండి ఘన్పూర్ క్రాస్ వరకు రోడ్డు గుంతలుగా మారి వచ్చిపోయే పర్యాటకులు ఇబ్బందులకు గురవుతూ ప్రయాణం చేయవలసి వస్తుందని సందర్శకులు ప్రకటనలో తెలిపారు. పర్యాటక అభివ ృద్ధిలో భాగంగా ఇంచర్ల జంగాలపల్లి క్రాస్ రోడ్ ప్రాంగణం సుందరీకరణ భాగంగా 65 లక్షల నిధులతో అభివ ృద్ధి పనులు చేసి పర్యాటకులను అబ్బుర పరిచే విధంగా తీర్చిదిద్దారు. రామప్ప కి వెళ్లి రహదారిని బాగు చేయకుండా కమిషన్ల వసూళ్లపై ఉన్న శ్రద్ధ ఇంచర్ల జంగాలపల్లి క్రాస్ రోడ్ నుండి ప్రపంచ యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప వెళ్ళు రహదారికి మరమ్మత్తుల పైన లేకపోవడం ఏంటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు? భారీ గుంటలతో రహదారి పర్యాటకులకు దర్శనమిస్తుందని, వర్షాకాలం కొట్టుకుపోయిన రోడ్లతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్న పరిష్కారం దిశగా ముందడుగు వెయ్యక ప్రశ్నార్థకంగా మారింది అని ప్రజలు అన్నారు. ఈ రహదారిలో ఉన్నటువంటి ప్రపంచ యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం, చెరువు నందు బోటు షికారు కొట్టడం పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణం చూడముచ్చటగా ఉండే ప్రాంతాన్ని సందర్శించడానికి వచ్చే విదేశీ, రాష్ట్ర పర్యాటకులకు, వర్షానికి చిత్తడి చిత్తడిగా మారిన గుంతల రోడ్లు స్వాగతంపలుకుతున్నాయి. గుంతల రోడ్ల మీద ప్రయాణం చేసే పర్యాటకులు చాలా ఇబ్బందికరంగా ఉందని వాపోయారు , అదేవిధంగా ములుగు జిల్లా కేంద్రం నుండి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి గణపురం కోట గుళ్ళు పర్యాటక ప్రాంతంగా అభివ ృద్ధి చెందుతుంది. ఈ రహదారికి ఆనుకొని ఉన్న రెండు దేవాలయా ప్రాంతాలకు సందర్శించడానికి ఇదే ప్రధాన రహదారి కావడంతో భక్తులు ఇబ్బందులు పడుతూ పర్యాటక కేంద్రాలను సందర్శించడం జరిగిందని భక్తులు తెలిపారు. పర్యాటక ప్రాంత సుందరికరణ లో భాగంగా రహదారులు జిల్లా అధికారులు మరమత్తుకు మాత్రం పైసా ఖర్చు చేయడం లేదు. ప్రపంచసుందరిమణులు వచ్చినప్పుడు చేసిన అభివ ృద్ధి పనులు తప్ప మళ్లీ అధికారులు వాటి వంక చూసి పట్టించుకునే అధికారులే లేరు అని అన్నారు. మల్లంపల్లి దగ్గర ఎస్ఆర్ఎస్ పి కెనాల్ పై బ్రిడ్జి కూలడంతోమరమ్మత్తులు కారణంగాఇంచర్ల జంగాలపల్లి క్రాస్ రోడ్ నుండి వందల ఇసుక లారీలు ఈ పర్యాటక ప్రాంతానికి వెళ్లే రోడ్ పై రవాణా చేయడంతో రోడ్డు చిత్తడి చిత్తడిగా గుంతల మాయంతో ప్రయాణికులకుఇబ్బందికరంగామారింది. రామప్ప పర్యాటక ప్రాంతానికి వెళ్లే రోడ్డుని పట్టించుకోకపోవడం వల్ల భారీ వర్షాలకు రోడ్డుపై గుంతలలో నీళ్లు నిలవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్న అధికారులు చూస్తూ పరిష్కారం దిశగా ముందడుగు వెయ్యక పోవటంపై పర్యటకులు జిల్లా వాహన చోదకులు ప్రభుత్వ అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఎవరైనా ప్రముఖులు వచ్చినప్పుడు మాత్రమే అధికారులకు రోడ్లు అభివ ృద్ధి గుర్తుకు వస్తాయని. ఈ రహదారిపై అభివ ృద్ధి పనులు ప్రారంభోత్సవాలకు జిల్లా అధికారులు మంత్రి సీతక్క ఎన్నోసార్లు ఈ గుంతల రోడ్లపై ప్రయాణించారు.పర్యాటక ప్రాంతానికివెళ్లే రోడ్డు ఇలా ఉంటే ఎలా అని వారికి కనువిప్పు కలగలేదా అని ప్రజలు పర్యాటకులు వారిని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఈ పర్యాటక కేంద్రాన్ని అభివ ృద్ధి లో భాగంగా ఇంచర్ల క్రాస్ రోడ్డు నుండి రామప్ప వరకు హైవే ప్రణాళికతో సెంట్రల్ లైటింగ్ సిస్టం తో పర్యాటకులను అబ్బురపరిచే విధంగా రహదారి నిర్మించాలని వారు కోరుతున్నారు.

**ఆర్ అండ్ బి వ్యవస్థ ఏమైనట్లు?** ఒకప్పటి ఆర్ అండ్ బి వ్యవస్థ ఏమైంది. ఆర్ అండ్ బి కూలీలు వాననక ఎండనకా కష్టపడి రోడ్డుపై గుంటలు పడ్డ రెండు మూడు రోజుల తర్వాత గుంతలు కంకర తో కలిపి సమానం చేసేవారు రోడ్డుకు ఇరువైపులు ఉన్న గుంతల్లో నిల్వ ఉన్న వాటర్ ను తీసేసి కాల్వ ద్వారా పంపించేవారు. ఆ వ్యవస్థని లేకుండా చేసిన ప్రభుత్వాలు ఈ గుంతలు పడ్డ రోడ్లను ఎవరు పట్టించుకోవాలి అని వాహన దారులు అధికారులను ప్రశ్నిస్తున్నారు.



# వైభవంగా అహోబిలంలో స్వాతి సుదర్శన హోమం

**ఆళ్లగడ్డ ప్రతినిధిఅక్టోబర్ 22,** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో బుధవారం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి జన్మ నక్షత్రమైన స్వాతినక్షత్రంను పురస్కరించుకొని దిగువ అహోబిల క్షేత్రంలో అంగరంగ వైభవంగా శ్రీ స్వాతి సుదర్శన హోమం రంగ మండపంలో నిర్వహించారు. సుదర్శన హోమాన్ని తిలకరించేందుకు ఆంధ్ర, తమిళనాడు, కరా?టక మొదలగు ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో చేరివచారు. అలాగే బుధవారం కార్తీకమాసం మొదటి రోజు సందరరేగా భక్తులు విరివిగావచ్చి నవ నరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు కిడాంబి వేణుగోపాలన్ ఆధ్వర్యంలో అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థ, ప్రసాదాలు పంచిపెట్టారు.



# వైసిపి హయాంలో తీసుకున్న అక్రమ రుణాల సంగతి తేల్చండి





## అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం

### సరైన సమాచారంతో రాకపోవడంపై ఎమ్మెల్యే సునీత ఆగ్రహం

### పిఎసిఎస్ పాలకవర్గం, సంఘ సిబ్బంది, ఏడిసిసి, డీసీఎంఎస్ అధికారులతో సమావేశం

### అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రుణాలు ఇవ్వాలి

### రైతులందరికీ యూరియా, ఎరువులు అందాలన్న సునీత

**అనంతపురం చీఫ్ బ్యూరో అక్టోబర్ 22 పల్లె వెలుగు** గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హయాంలో సొసైటీల పేరుతో తీసుకున్న రుణాల సంగతి తేల్చాలని అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురం నగరంలోని ఆర్ కన్వెన్షన్ హాల్లో రాప్తాడు నియోజకవర్గ పిఎసిఎస్ పాలకవర్గం సంఘ సిబ్బంది, ఏడిసిసి బ్యాంకు మేనేజర్లు, సూపర్వైజర్లతో విస్త ృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, సీఈఓ సురేఖ, డీజీఎం రాంప్రసాద్, డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేశులు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కేశవరెడ్డి మాట్లాడుతూ ఏడీసీసీ బ్యాంకు తరపున అన్ని వర్గాల వారికి రుణాలు ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేశులు మాట్లాడుతూ రైతులకు సకాలంలో ఎరువులు, యూరియా అందిస్తున్నామన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తమ ద ృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ కొత్తగా వచ్చిన సొసైటీ చైర్మన్లు, సభ్యులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. సొసైటీలో మీకు ఇచ్చిన పదవులను రైతులకు మెరుగైన సేవలందించే ఒక మంచి అవకాశం లాగా భావించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇష్టానుసారంగా రుణాలు తీసుకున్నారని అసలు భూమిలేని వారు, సభ్యత్వం లేని వారు కూడా రుణాలు తీసుకున్నారన్నారు. వీటిపై అధికారులు సమగ్రమైన విచారణ చేయించాలన్నారు. గత వారం రోజుల నుంచి సమావేశం ఉందని చెప్పినప్పటికీ ఎందుకు సరైన సమాచారంతో రాలేదని ప్రశ్నించారు. అర్హులకు అన్యాయం చేస్తూ పార్టీల పేరుతో రుణాలు ఇచ్చుకుంటూ పోతే సొసైటీల ఉద్దేశం ఎలా నెరవేరుతుందని అన్నారు. ఇకనుంచి ఇలాంటి తప్పులకు అవకాశం ఇవ్వొద్దని సూచించారు. అలాగే గత ప్రభుత్వంలో తీసుకున్న రుణాలు గురించి పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ఆదేశించారు. అలాగే రుణాలు తీసుకున్న వారి నుంచి రికవరీ కూడా చేయాలన్నారు. ఏడిసిసి బ్యాంకు తరపున రాప్తాడు నియోజకవర్గం పరిధిలోని మూడు మండలాల్లో బ్యాంకులు ఏర్పాటు చేయాలని చైర్మన్ కేశవరెడ్డిని కోరారు. అలాగే ఎక్కువగా రుణాలు వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఇటు రైతులకు ఎరువులు, యూరియా సకాలంలో అందేలా చూడాలని డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్ కు సూచించారు. తరచూ దీనిపై సమీక్షలు జరిపితే అవసరాలు, సమస్యలు ఏంటన్నది తెలుస్తుందన్నారు. రాప్తాడు పరిధిలో ఆత్మకూరు, రాప్తాడుకు తక్కువగా ఎరువులు వచ్చాయని.. పట్టణ ప్రాంతం ఉన్న అనంతపురం రూరల్ కు ఎక్కువగా ఎరువులు యూరియా వచ్చిందన్నారు. ఇది ఏ విధంగా జరిగిందో ఒకసారి ఆలోచించాలన్నారు ఎప్పటికప్పుడు రైతులకు అవసరమైన ఎరువులు, యూరియా గురించి ఉన్నతాధికారుల ద ృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఎక్కడ సమస్య ఉన్నా.. వెంటనే పరిష్కరించే విధంగా చొరవ చూపాలని సూచించారు. ఇకపై నిర్వహించే సమావేశాలకు ప్రతి ఒక్కరు పూర్తిస్థాయి సమాచారంతో రావాలని ఎక్కడైనా నిర్లక్ష్యం ఉంటే చర్యలు తప్పవని ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు దామాజపల్లి నరసింహులు, కనగానపల్లి నెట్టెం వెంకటేశ్వర్లు, రామగిరి ముత్యాలు, యాలేరు క ృష?మోహన్ చౌదరి, మరూరు గోపాలు, ముట్టాల లింగన్న, బుక్కచెర్ల బ్రహ్మానందరెడ్డి, రాచానపల్లి పాములాయి రఘు, చియ్యేడు లక్ష్మీనారాయణ, అన్ని సొసైటీల సీఈఓలు, సిబ్బంది, నియోజకవర్గంలోని అన్ని మండలాల పార్టీ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, తెలుగుదేశం పార్టీ నాయకులు రామ్మూర్తి నాయుడు, సుధాకర్ నాయుడు, రంగయ్య, దండు ఓబులేసు, మేకల వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# నెట్వర్క్ ఆసుపత్రులకు రూ. 250 కోట్లు విడుదల

### త్వరలో మరో రూ.250 కోట్లు చెల్లించేందుకు చర్యలు

### వెంటనే ఆందోళన విరమించాలని యాజమాన్య సంఘాల వారికి ప్రభుత్వం విజ్ఞప్తి



**అమరావతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 22 పల్లె వెలుగు** డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ అనుబంధ(నెట్వర్క్) ఆసుపత్రుల బకాయిల్లో రూ.250 కోట్లను ప్రభుత్వం బుధవారం రాత్రి విడుదల చేసింది. నిధుల చెల్లింపులపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ తో చర్చించారు. అనంతరం చర్యల్లో భాగంగా నిధుల విడుదలకు మార్గం సుగమమైంది.అలాగే త్వరలో మరో రూ.250 కోట్లను చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ తెలిపారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా వైద్య సేవల్ని కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ఆసోసియేషన్, ఇతర సంఘాల ప్రతినిధులను సౌరభ్ గౌర్ కోరారు. ఈ మేరకు బుధవారం తనని కలిసిన పలువురికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్ని వివరించారు.

## రాజంపేటలో అక్టోబర్ 31 నుండి నవంబర్ 03 వరకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయ ప్రతిష్ట, కుంభాభిషేకం

**తిరుపతి( రాజంపేట)చీఫ్ బ్యూరో అక్టోబర్ 22 పల్లె వెలుగు** అన్నమయ్య జిల్లా రాజంపేటలోని శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులవారి (108 అడుగుల) విగ్రహం వద్ద అక్టోబర్ 31 నుండి నవంబర్ 03వ తేదీ వరకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయ ప్రతిష్ట, కుంభాభిషేక సంప్రోక్షణం జరుగనుంది. ఈ సందరరేగా 31వ తేదీ సాయంకాలం యజమాన సంకల్పం, విశ్వక్సేన ఆరాధనము, యాగ సంకల్పం, రక్షా బంధనము, వాస్తు హెూమం, పంచగవ్య ప్రోక్షణం, మ ృత్యంగ్రహణం, అంకురార్పణం చేపడుతారు.నవంబర్ 01వ తేదీన ఉదయం భగవత్పుణ్యాహం, మానోన్మాన శాంతి హెూమం, మహాకుంభరాధానం, ద్వాదశాక్షర, అష్టాక్షర, షడక్షర, విష?గాయత్రీ పంచసూక్తపూర్వక మూర్తి హెూమం, వేద, ప్రబంధాధి పారాయణములు, పూరా?హుతి, శాత్తుమొర, తీర్థగోష్టి చేపడుతారు. సాయంత్రం మూర్తి హెూమం, వేద, ప్రబంధ, విష? సహస్రనామ పారాయణములు, జలాధివాసనము, పూరా?హుతి, బలి శాత్తుమొర నిర్వహిస్తారు.నవంబర్ 02వ తేదీ ఉదయం భగవత్పుణ్యాహం, విమానగోపుర, ధ్వజ ప్రసాదములకు ఛాయాధివాసం, కర్మాంగస్నపనము, నేత్రోనిమ్మలనం, మూర్తి హెూమం, వేదాది పారాయణములు, పూరా?హుతి, మహార్నివేదన, శాత్తుమొర, సాయంత్రం చతు:స్థానార్చన, శయ్యాదివాసం, జీవాధి తత్వన్యాస హెూమం, పంచసూక్త హెూమం, పూరా?హుతి, గోష్టి చేపడుతారు. నవంబర్ 03వ తేదీన ఉదయం వైదిక కార్యక్రమాల అనంతరం ఉదయం 09 గం.లకు మహా పూరా?హుతి, మహా కుంభప్రోక్షణ, ప్రాణ ప్రతిష్ట అనంతరం ధ్వజారోహణం, మహార్నివేదన, మహా మంగళహారతి తదితర వైదిక కార్యక్రమాలు చేపడుతారు. సాయంత్రం 06 గం.లకు శ్రీనివాస కల్యాణోత్సవం, ప్రాకారోత్సవం, ధ్వజావరోహణంతో ప్రతిష్ట కుంభాభిషేక సంప్రోక్షణం ముగియనుంది.

## కొమరం భీమ్ 125వ జయంతి ఉత్సవ వేడుక లు.

### ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ. ఆధ్వర్యంలో నిర్వహణ



**ములుగు జిల్లా బ్యూరో అక్టోబర్ 22 ( పల్లె వెలుగు** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో బుధవారం ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో, మండల కేంద్రంలోని కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆదివాసి మహిళా సోదరీమణులు జేజ్జరి నారాయణమ్మ,ఇర్ప లక్ష్మి లు పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. .ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు పశువుల సూర్యనారాయణ, సిద్దిబోయిన భుజంగరావు, కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందరరేగా ఆదివాసి నవ నిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కోర్స నరసింహమూర్తి , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు, తెలంగాణ భూమి పుత్ర ఆదివాసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూనెం రామచంద్రరావు,గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు పూనెం సాయి,చింత సమ్మయ్య, ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్సిక సతీష్ లు మాట్లాడుతూ ఆదివాసి పోరాట యోధుడు,గోండు బొబ్బిలి కొమురం భీం,125వ జయంతి సందరరేగా ఘనంగా నివాళు లు అర్పించారు. ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు మాట్లాడుతూ లంబడాలు, మహారాష్ట్రంలో బీసీలుగా, చతిస్గఢ్ రాష్ట్రంలో ఎస్సీలుగా, రాజస్థాన్ లో ఓసిలుగా ఉంటూ, తెలంగాణ రాష్ట్రంలో ఏ విధంగా ఎస్టీలుగా కొనసాగుతారని వారు ప్రశ్నించారు.1976 సంవత్సరం నుండి లంబడాలు అక్రమంగా ఎస్టీలుగా కొనసాగడం వల్ల ఆదివాసుల రిజర్వేషన్,విద్యా, ఉద్యోగ రాజకీయ, సంక్షేమ పథకాలలో మొత్తం లంబాడీలు జొరబడి అక్రమంగా దోచుకుంటున్నారని వారు మండిపడ్డారు.ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 3 న ఏటూరు నాగారం ఐ.టి.డి.ఏ వద్ద జరిగే కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో చట్టబద్ధతలేని లంబాడీలను తొలగించాలని కోరుతూ, ఐటీడీఏ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, ఆదివాసి ప్రజలకు, యువతి, యువకులకు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లంబాడాలను తొలగింపు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా నాయకులు కుచ్చంటి చిరంజీవి,గోండ్వానా సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్,ఆదివాసి నవనిర్మాణ సేన జిల్లా నాయకులు కుంజ మహేష్ , శంకర్, ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు క్రిష? బాబు,ఉపాధ్యక్షులు తాటి రాంబాబు,తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం మండల అధ్యక్షులు తాటి లక్ష్మణరావు ఉండం రాంప్రసాద్,శంకర్,మట్టి రమేష్,ఆదివాసి ప్రజలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముదిరాజులు రాజకీయంగా చైతన్యవంతులు కావాలి







### - రాష్టంలో జనాభా నిష్పత్తి ప్రకారము ముదిరాజులే అధిక జనాభా

### - రాష్ట్ర అసెంబ్లీలో ముదిరాజులకు రావాల్సిన వాటా 9 ఎమ్మెల్యే స్థానాలు

### - ముదిరాజ్ రాజ్యాధికారం దిశగా ప్రయాణిద్దాం మన హక్కులు మనం సాధించుకుందాం

**ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 22 ( పల్లె వెలుగు )** ములుగు మండలం ఇంచర్ల గ్రామంలోని ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కుల పెద్ద మనుషులు మోర రాజమౌళి ముదిరాజ్, నూనె జగన్ ముదిరాజ్ సమీక్షంలో ముదిరాజ్ జెండా ఆవిష్కరణ, మహా ర్యాలీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది, కార్యక్రమానికి ముందు ముదిరాజ్ మహిళాలు అధిక సంఖ్యలో పాల్గొని పెద్దమ్మ తల్లి బోనం తో ర్యాలీ చేస్తూ గ్రామపోచమ్మ తల్లికి నైవేద్యం చెల్లిస్తూ గ్రామంలో రెండు బొడ్రాయి భూలక్ష్మి తల్లులకు నైవేద్యం సమర్పించుతూ గ్రామ ముదిరాజ్ కులానికి చెందిన మహిళలు యువకులు కుల పెద్దలు అందరూ కలిసికట్టుగా ఐక్యమత్యంతో ఉండాలని మన హక్కులు మనం సాధించుకోవాలని గ్రామ దేవతలను వేడుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ విచ్చేసి ర్యాలీలో పాల్గొని, జెండా ఆవిష్కరణ, చేసి జాతినుద్దేశించి మాట్లాడుతూ,రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులమైన మనం ఐక్యతగా ఉంటూ, అన్ని రంగాల్లో అభివ ృద్ధి సాధిస్తూ, జాతి బిడ్డలకు ఎలాంటి కష్టాలు వచ్చినా ఒకరికి ఒకరు తోడుగా నిలిచి, పార్టీలకు అతీతంగా రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో ముదిరాజ్ జెండా ఎగిరే విధంగా ప్రతి జాతి బిడ్డలు, యువత కష్టపడాల్సిన అవసరం ఆసన్నమైందని, జాతికి ద్రోహం చేసే వ్యక్తులను ఓ కంట కనిపెడుతూ ముందుకు సాగాలని పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ జాతి బిడ్డలను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ములుగు జిల్లా అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్, మత్స్య శాఖ జిల్లా అధ్యక్షుడు సాధు రఘు ముదిరాజ్, లక్నవరం మత్స్య సహకార సంఘం చైర్మన్ పులిగుజ్జ వెంకన్న ముదిరాజ్, మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ లు శానవేని వెంకటమల్లయ్య ముదిరాజ్, మోర రాజయ్య ముదిరాజ్, మాజీ ఎంపిటిసి శానవేని అశోక్ ముదిరాజ్, ఎన్ హెచ్ ఆర్ సి ములుగు మండల్ ప్రెసిడెంట్ వీరమల్ల రామస్వామి ముదిరాజ్,మాజీ వార్డు మెంబర్లు శానవేని రాంబాబు ముదిరాజ్, శానవేని సురేష్ ముదిరాజ్, పిఎసిఎస్ డైరెక్టర్ మామిడి అశోక్ ముదిరాజ్, కుల పెద్దలు అచ్చునూరి శంకర్ ముదిరాజ్, చింతల మల్లేశ్ ముదిరాజ్, మోర బకయ్య ముదిరాజ్, చింతల రవి ముదిరాజ్, గుళ్ళ జగన్ ముదిరాజ్, యువ నాయకులు అచ్చునూరి విఘ్నేష్ ముదిరాజ్, శానవేని ప్రశాంత్ ముదిరాజ్, అచ్చునూరి కిరణ్ ముదిరాజ్, అచ్చునూరి వంశీ ముదిరాజ్, బోయిని నాగరాజు ముదిరాజ్, మోర రవి ముదిరాజ్, మామిడి రామక ృష? ముదిరాజ్ బొగ్గల రమేష్ ముదిరాజ్, మోర నరేష్ ముదిరాజ్, గుళ్ళ రాజు, జలేందర్ ముదిరాజ్, బల్ల రమేష్ ముదిరాజ్, బోయిన రాజక్క ముదిరాజ్, పెండల రాజక్క ముదిరాజ్, మహిళలు, యువకులు, చిన్నారులు, తదితరులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించండి

### ప్రభుత్వ మద్దతు ధర పొందండి. సన్నధాన్యానికి క్వింటాల్ కు 500 బోనస్

### పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులు చిడెం మోహన్ రావు.



**ములుగు జిల్లా బ్యూరో అక్టోబర్ 22(పల్లె వెలుగు** ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకొని,ప్రభుత్వ మద్దతు ధర పొందాలని, ప్రైమరీ అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీ కోపరేటివ్ సొసైటీ చైర్మన్ చిడెం మోహన్ రావు రైతులను కోరారు. బుధవారం పిఎసిఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన వెంకటాపురం, ఆలుబాక గ్రామాల్లో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ తక్కువ ధరలకు దళారీలకు అమ్ముకొని నష్టపోవద్దని . ఏ. గ్రేడ్ ధాన్యం క్వింటాల్ ధర 2,389 రూపాయలు, కామన్ రకాలు 2,369 రూపాయలు చొప్పున ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని, సన్న రకాల ధాన్యానికి, క్వింటాల్ కు 500 రూపాయలు చొప్పున బోనస్ ఇవ్వటంజరుగుతుందని,సొసైటీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఆర్ వి వి సత్యనారాయణ తెలిపారు. రైతులు శుభ్రపరిచిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రఇంచుకొని,ప్రభుత్వ మద్దతు ధర పొందాలని మండల వ్యవసాయ అధికారి నవీన్ కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ పల్నాటి పల్నాటి ప్రకాష్, కొనుగోలు కేంద్రాలు ఇన్చార్జీలు సుధారాణి, తోట పూర? రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వాజేడు ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి



**ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 22 ( పల్లె వెలుగు** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుదవారం జిల్లా విద్యాశాఖాధికారి ఏ.సిద్ధార్థరెడ్డి సందర్శించారు.పాఠశాలలో తరగతి గదులను,బోధనా పద్ధతులు,విద్యార్థుల విద్యా పురోగతిని అడిగి తెలుసుకున్నారు.ప్రతి తరగతిలోని విద్యార్థులను సబ్జెక్టు వారీగా కొన్ని ప్రశ్నలను అడిగి విద్యార్థులకు సలహాలు, సూచనలుఅందజేశారు.తదనంతరం ఎం.పీ.పి ఎస్ నాగారం, యం.పి.యూ.పి.ఎస్ జగన్నాధపురం, కేజీబీవి వాజేడు పాఠశాలలను సందర్శించి,పిల్లల విద్యా అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని, మరియు ఉపాధ్యాయులు విధిగా టీచర్ డైరీలను, పాఠ్య ప్రణాళికలను రాసి,అనుసరించాలని,ప్రైమరీ పాఠశాలల స్థాయిలో అభ్యసన సామాగ్రి అందించాలని,బోధనా అభ్యసన క ృత్యాలను అనుసరించి బోధన చేయాలని సూచించారు.పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించి,పరిశుభ్రమైన వాతావరణములో రుచికరమైన భోజనాన్ని అందించాలని సూచనలు ఇచ్చారు.ఈ సందరరేగా మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులందరూ,మరియు విద్యార్థులందరూ సమయపాలన,పాటిస్తూ క్రమం తప్పకుండా ఎఫ్.ఆర్. ఎస్ లో హాజరు నమోదు చేయాలని అన్నారు.అంతే కాకుండా ములుగు జిల్లాలో ఎఫ్.ఆర్.ఎస్ లో వాజేడు మండలం 100% నమోదు చేసి ముందంజలో ఉందని, మండల విద్యాశాఖాధికారిని అభినందించారు. బడికి రాని పిల్లల జాబితా తయారుచేసి,బడి ఈడు పిల్లలందరూ బడిలో నమోదు అయి పై తరగతుల చదువులో కొనసాగేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉల్లాస్ సమన్వయ కులు పీర్ల క ృష?బాబు ,మండల విద్యాధికారి టి.వెంకటేశ్వర రావు ,స్కూల్ కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయులు ఆనందరావు ,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com